# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 14

శుక్రవారం, అక్టోబర్ 20, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## జర్నలిస్టులకు బ్యాలెట్ ఓటు

**హైదరాబాద్, అక్టోబరు 19, (వాయిస్ టుడే ):** త్వరలో ఐదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్తాన, ఛత్తీస్గఢ్, మిజోరం రాష్ట్రాల శాసనసభ సాధారణ ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్టుకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే సదుపాయాన్ని కల్పించింది. అయితే ఆరోజు జర్నలిస్టు ఎన్నికల వార్తల సేకరణ విధుల్లో ఉండాలి. అంతే కాకుండా ఎన్నికల కమిషన్ నుంచి పాసులు పొందాల్సి ఉంటుంది. జర్నలిస్టుతో పాటు ఎన్నికలతో సంబంధం లేని 12 అత్యవసర సేవల రంగానికి చెందిన ఉద్యోగులు సైతం ఇకపై పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. చాలా మంది అత్యవసర సేవల రంగాల్లో ఉద్యోగాలు చేస్తూ ఉద్యోగ స్వభావం రీత్యా ఓటు హక్కు ఉన్న ప్రాంతానికి - మిగతా 2వ పేజీలో




# తెలంగాణలో ద్విముఖ పోరే

**హైదరాబాద్, అక్టోబరు 19, (వాయిస్ టుడే ):** తెలంగాణలో ఎన్నికల ఫైట్ ఎవరి మధ్య అన్నది తేలిపోయింది. అసెంబ్లీ ఎన్నికల నుంచి జాతీయ పార్టీ సైడ్ అయిపోయినట్లేనన్న అభిప్రాయం అంతకంతకూ పెరుగుతోంది. అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలైనా ఇప్పటికే బీజేపీలో ఉలుకుపలుకు లేదు. 119 నియోజకవర్గాలకు అభ్యర్థులు ఉన్నారని చెబుతూ వస్తున్న కమలం పార్టీ నేతలు, ఇప్పటి వరకు ఒక్క నియోజకవర్గానికి కూడా అభ్యర్థిని ప్రకటించలేదు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ పరిస్థితి ఏంటో సొంత పార్టీ నేతలకు అర్థం కావడం లేదు. అదిగో జాబితా, ఇదిగో జాబితా అంటున్నారే తప్పా క్లారిటీ మాత్రం రాష్ట్ర నాయకత్వం ఇవ్వడం లేదు. బీఆర్ఎస్ అందరి కంటే ముందుగానే ప్రకటిస్తే, కాంగ్రెస్ 55 నియోజకవర్గాలకు అభ్యర్థులను ఖరారు చేసింది. మేనిఫెస్టోల విషయంలోను కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటాపోటీగా ప్రకటించాయి. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్యే పోటాపోటీ ఉండే అవకాశం ఉందని సర్వే సంస్థలు అంచనా వేస్తున్నాయి. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటలతూటాలు పేలుతున్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ అంశం జనాల్లోకి వెళ్లిపోయింది. ప్రజలు కూడా కమలం పార్టీ గురించి మాట్లాడటం తగ్గించేశారు. తెలంగాణ బిజెపిలో గ్రూపు రాజకీయాలు పెరిగిపోవడం, కీలక నాయకుల మధ్య సమన్వయం లేకపోవడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య పోటీ ఉందని ఓటర్లు అంచనాకు వచ్చేశారు. తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దూకుడుగా వ్యవహరిస్తున్నారు. బీఆర్ఎస్ వ్యవహారాలను కట్టడి చేసే విధంగా ఎప్పటికప్పుడు వ్యూహాలు రచిస్తున్నారు. పార్టీని రేసులోకి తీసుకువెళ్లడంలోసక్సెస్ అయ్యారు. బిజెపిలో ఈ తరహా ఏకాభిప్రాయం కనిపించడం లేదు. అధికార పార్టీ నుంచి బీఆర్ఎస్లోకి వలసలు కొనసాగుతుండటంతో కాంగ్రెస్ పార్టీ నేతలు రెట్టించిన ఉత్సాహంలో పని చేస్తున్నారు. బోథ్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావు, ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్లు కాంగ్రెస్లోకి రావడం, బీఆర్ఎస్ పార్టీకి మైనస్గా మారింది. తెలంగాణలో హస్తం పార్టీ అధికారంలోకి వస్తుందన్న నమ్మకంతోనే నేతలు చేరుతున్నారన్న విశ్లేషణలు ఊపందుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలకు ప్రజల్లో మంచి గుర్తింపు వచ్చింది. ఎక్కడ చూసినా కాంగ్రెస్ ప్రకటించిన ఉచిత బస్సు ప్రయాణం, 5వందలకే సిలిండర్, ప్రతి మహిళకు నగదు హామీలపై చర్చించుకుంటున్నారు. ఏకాభిప్రాయం ఉన్న 55 సీట్లకు అభ్యర్థులను ప్రకటించి దూకుడు పెంచింది కాంగ్రెస్. ప్రచారంలోనూ హస్తం పార్టీ ఏ మాత్రం తగ్గడం లేదు. బీఆర్ఎస్, బీజేపీ దొందు దొందేనంటూ కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. దీన్ని తిప్పికొట్టడంలో బీఆర్ఎస్ శ్రేణులు తిప్పికొట్టడంలో విఫలం అయ్యాయన్న విమర్శలు వస్తున్నాయి. కాంగ్రెస్, బీజేపీ ఒకటేనని బీఆర్ఎస్ నేతలు అంటున్నా, ప్రజలు మాత్రం నమ్మలేకపోతున్నారు. లిక్కర్ కేసులో కవితను అరెస్ట్ చేస్తారంటూ బండి సంజయ్ కామెంట్లు చేశారు. అయితే ఇప్పటి వరకు కవితను అరెస్ట్ చేయలేకపోవడంతో బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఏదో ఉందని ఓటర్లు నమ్ముతున్నారు. తమ మేనిఫెస్టోను బీఆర్ఎస్ కాపీ కొట్టిందని బీఆర్ఎస్పై కాంగ్రెస్ నేతలు విమర్శలు ఎక్కుపెట్టారు. వాటికి కొన్ని ఉదాహరణలకు చూపుతున్నారు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని, అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేస్తామంటూ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి హామీ ఇస్తున్నారు. పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలను పిలిపించి ఎన్నికల ప్రచారంలో వేడి పెంచారు. మరోవైపు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణను చుట్టేస్తున్నారు. ప్రతి రోజు రెండు మూడు నియోజకవర్గాల్లో పర్యటిస్తూ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతున్నారు. కాంగ్రెస్ ఓటేస్తే అభివృద్ధి కుంటుపడుతుందని, బీఆర్ఎస్తోనే అభివృద్ధి సాధ్యమంటూ ప్రచారం చేస్తున్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్తో పాటు మంత్రులు హరీశ్రావు, కేటీఆర్ సైతం ఎక్కువగా కాంగ్రెస్ పార్టీపైనే విమర్శలు చేస్తున్నారు. బీజేపీ గురించి అవసరం అయితేనే మాట్లాడుతున్నారు తప్పా పెద్దగా విమర్శలు, ఆరోపణలు చేయడం లేదు.



## త్రిపుర గవర్నర్గా ఇంద్రసేన్

### రేవంత్పై ఇంద్రసేన్ ఫైర్

**హైదరాబాద్, అక్టోబరు 19, (వాయిస్ టుడే):** రెండు రాష్ట్రాలకు నూతన గవర్నర్లను నియమించారు. త్రిపుర గవర్నర్గా నల్లు ఇంద్రసేనారెడ్డి, ఒడిశా గవర్నర్గా రఘుబర్ దాస్ లను రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నియమించారు. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం బుధవారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. నల్లు ఇంద్రసేనారెడ్డి తెలంగాణకు చెందిన బీజేపీ సీనియర్ నేత, రఘుబర్ దాస్ ఝార?ండ్ మాజీ సీఎం అని తెలిసిందే. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర అధ్యక్షుడిగా నల్లు ఇంద్రసేనారెడ్డి సేవలు అందించారు. ఆయన స్వస్థలం తెలంగాణలోని సూర్యాపేట జిల్లా. మలక్పేట నుంచి గతంలో మూడు సార్లు బీజేపీ నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన సేవలు గుర్తించిన పార్టీ అధిష్టానం ఉమ్మడి ఏపీ అధ్యక్షుడిగానూ బాధ్యతలు అప్పగించింది. 2022లో బీజేపీ చేరికలు, సమన్వయ కమిటీ - మిగతా 2వ పేజీలో

## రాహుల్పై ఒవైసీ ఫైర్



**హైదరాబాద్, అక్టోబరు 19, (వాయిస్ టుడే):** తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నేతల మధ్య మాటల యుద్ధం కనిపిస్తోంది. ఏఐఎంఐఎం, బీఆర్ఎస్లను బీ టీమ్గా అంటూ రాహుల్ గాంధీ చేసిన కామెంట్స్పై ఏఐఎంఐఎం చీఫ్ అసదుద్దీన్ ఒవైసీ ఘాటుగా స్పందించారు. ఇక్కడ బి-టీమ్లు ఉంటే తెలంగాణలో బీజేపీ ఎందుకు బలహీనంగా ఉందని ప్రశ్నించారు. సురక్షితమైన సీటు కోసం రాహుల్ బాబా వాయనాడ్ ఎందుకు వెళ్లారని ప్రశ్నించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ కలిసి గెలిచే - 2వ పేజీలో



## చోర్ కాంగ్రెస్

### అగస్టా, కామన్వెల్త్ మొదలు బొగ్గు దాకా దోచేశారు
### అవినీతి, కుటుంబపాలనపై రాహుల్ మాట్లాడటమా?
### నల్లగొండ ఫ్లోరోసిస్ పాపం కాంగ్రెస్ పాలనదే
### దివ్యాంగులకు అత్యధిక పింఛను తెలంగాణలోనే
### కేసీఆర్ లాంటి నాయకుడు శతాబ్దానికి ఒక్కరు
### మరోసారి బీఆర్ఎస్ను, సీఎం కేసీఆర్ను దీవించాలి
### దివ్యాంగుల కృతజ్ఞత సభలో మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి

*దేశానికి సీ టీమ్ కాంగ్రెస్. అంటే చోర్ కాంగ్రెస్. ఏ అంటే ఆదర్శ్, బీ అంటే భోఫోర్స్, సీ కామన్వెల్త్ ఇలా చెప్పుకుంటూ పోతే ఏ టు జెడ్.. అగస్టా నుంచి పాతాళంలోని బొగ్గు దాకా దోచుకున్న పార్టీ కాంగ్రెస్సే*

*- మంత్రి కేటీఆర్*

**హైదరాబాద్, అక్టోబర్ 19:** దేశానికి సీ టీమ్ కాంగ్రెస్.. అంటే చోర్ కాంగ్రెస్ అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కే తారకరామారావు ఆరోపించారు. సోనియాగాంధీ, రాహుల్గాంధీపై నేషనల్ హెరాల్డ్ కేసులో విచారణ కొనసాగుతున్నదని, అలాంటిది అవినీతి గురించి రాహుల్ మాట్లాడటం సిగ్గు చేటు అని మండిపడ్డారు. తెలంగాణ భవన్లో దివ్యాంగుల కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ కే వాసుదేవరెడ్డి నేతృత్వంలో గురువారం నిర్వహించిన దివ్యాంగుల పెన్షన్ లబ్ధిదారుల కృతజ్ఞత సభలో కేటీఆర్ ముఖ్యఅతిథిగా పాల్గొని - మిగతా 2వ పేజీలో

## కాంగ్రెసోళ్లు బంధువులు కాదు.. రాబందులు

### రేవంత్ స్క్రిప్ట్‌ను రాహుల్ చదువుతున్నారు
### రాహుల్ విమర్శలపై మంత్రి హరీశ్ ధ్వజం



## హోరెత్తిన రాహుల్ ర్యాలీ

### భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు
### భద్రతా కారణాలంటూ పోలీసుల ఆంక్షలు
### వాహనం అదుపుతప్పి సురేఖకు స్వల్ప గాయాలు
### రాహుల్ను కలిసిన రేవూరి ప్రకాశ్‌రెడ్డి
### సోనియా తెలంగాణ ఇవ్వకుంటే
### కేసీఆర్, కేటీఆర్ బిచ్చమెత్తుకునేవాళ్లు
### నిరుద్యోగులతో కేసీఆర్ చెలగాటం
### సింగరేణిని ప్రైవేటీకరించే కుట్ర: రేవంత్

**భూపాలపల్లి, నిజామాబాద్, అక్టోబరు 19:** విజయభేరి యాత్రలో భాగంగా కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్గాంధీ రెండో రోజు గురువారం కాకతీయ థర్మల్ ప్రాజెక్టు (కేటీపీపీ) నుంచి బస్సు యాత్రను ప్రారంభించారు. బుధవారం రాత్రి 9 గంటలకు ములుగులో బయల్దేరి కేటీపీపీ గెస్ట్‌హౌజ్‌కు చేరుకున్న ఆయన రాత్రి అక్కడే బస చేశారు. గురువారం ఉదయం కీలక నాయకులు, కార్యకర్తలతో మాట్లాడారు. 10:20కు యాత్రను ప్రారంభించారు. కారులోనే కూర్చుని అభివాదం చేస్తూ ముందుకుసాగారు. భూపాలపల్లి నియోజకవర్గవ్యాప్తంగా, వివిధ ప్రాంతాల నుంచి భారీగా తరలివచ్చిన కార్యకర్తలు 5 ఇన్‌క్లైన్ జంక్షన్ నుంచి వందలాది బైక్‌లతో ర్యాలీ నిర్వహించారు. కేటీపీపీ నుంచి బాంబులగడ్డ వరకు ర్యాలీ సాగింది. కాటారం వరకు 27 కిలోమీటర్ల మేర రాహుల్ ప్రత్యేక వాహనంలో ప్రయాణించగా నాయకులు, కార్యకర్తలు అనుసరించారు. కార్నర్ మీటింగ్ అనంతరం మల్హార్ మండలం కొయ్యూరు వద్ద కాంగ్రెస్ శ్రేణులను కలిసి కరచాలనం - మిగతా 2వ పేజీలో

## ఎవరు ఎవరికి బీ టీమో తేలుద్దాం

### తేదీ, సమయం మీరే నిర్ణయించి చెప్పండి
### ఢిల్లీ, హైదరాబాద్‌లో ఎక్కడైనా చర్చకు సిద్ధం
### రాహుల్‌కి మతిమరుపు పెరిగినట్లుంది
### రాజకీయ అవగాహన లేకుండా మాటలు
### ఢిల్లీలో మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి
### ఎమ్మెల్యే రాజాసింగ్ సస్పెన్షన్
### తమ పార్టీ అంతర్గత విషయమని వ్యాఖ్య



**న్యూఢిల్లీ, అక్టోబరు 19:** "ఎవరికి ఎవరు బీ టీమో..ఎవరికి ఓటు వేస్తే ఏ పార్టీకి వేసినట్లో.. చర్చిద్దాం. టైం, డేట్ మీరు డిసైడ్ చేయండి. హైదరాబాద్ ప్రెస్ క్లబ్‌లో కానీ... ఢిల్లీ ప్రెస్‌క్లబ్‌లో కానీ.. ఎక్కడైనా సిద్ధం" అని రాహుల్ గాంధీకి బీజేపీ తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్ రెడ్డి సవాల్ విసిరారు. రాహుల్, ప్రియాంకకు కనీస రాజకీయ అవగాహన లేదని, ములుగు సభలో పచ్చి అబద్ధాలు చెప్పారని విమర్శించారు. గురువారం ఢిల్లీలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కొన్నేళ్లుగా అధికారం లేకపోవడంతో రాహుల్‌కి మతిమరుపు పెరిగినట్లుందని ఎద్దేవా చేశారు. "2004లో అప్పటి టీఆర్ఎసతో పొత్తుపెట్టుకుని, అధికారాన్ని పంచుకున్నది కాంగ్రెస్ కాదా? ఇప్పటి సీఎం కేసీఆర్‌కు అప్పట్లో కేంద్ర మంత్రి పదవి ఇచ్చింది మీరు కాదా? 2013లో అప్పటి టీఆర్ఎసను కాంగ్రెస్‌లో విలీనం చేయడం కోసం సోనియాతో కేసీఆర్ చర్చలు జరపడం వాస్తవం కాదా? అప్పట్లోనే కేసీఆర్.. సోనియా - మిగతా 2వ పేజీలో



## ద్రోహులకు... తెలంగాణకు ఎన్నికలు

**హైదరాబాద్, అక్టోబరు 19, (వాయిస్ టుడే):** తెలంగాణ విషయంలో మొదటి ద్రోహి కాంగ్రెస్ పార్టీ అని అభిప్రాయపడ్డారు బీఆర్ ఎస్ఎమ్మెల్సీ కవితమొదటి నుంచి తెలంగాణకు అన్యాయం చేసిన పార్ట ఏదైనా ఉందంటే కాంగ్రెస్ మాత్రమే అన్నారు. తెలంగాణను ఏపీలో కలప డం నుంచి అనేక మంది అమరులను బలి తీసుకుందని విమర్శించారు. అలాంటి కాంగ్రెస్ పార్టీ నేడు ఎన్నికల సమయంలో వచ్చి అన్నీ చేస్తామని చెప్పడం హాస్యాస్పదమని అభిప్రాయపడ్డారు. వరంగల్ టూర్లో రాహుల్ గాంధీ చేసిన కామెంట్స్కు కౌంటర్గా ఆర్మూర్లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు కవిత. కాంగ్రెస్ చేసిన విమర్శలపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ హయాంలో జరిగిన అవినీతి కారణంగానే చాలా ప్రాజెక్టులు ఏళ్ల తరబడి ఆగిపోయాయని గుర్తు చేశారు. అలాంటి వాటిని గుర్తించి పూర్తి చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానికి దక్కుతుందని వివరించారు. ఆర్మూర్లో తాను చెప ట్టిన ఇరిగేషన్ పనులను మీడియాకు వివరించారు. నిండు వేసవిలో కూడా తెలంగాణలోని చెరువులు కళకళలాడుతున్నాయంటే తమ పాలనే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్రం నాడు ఏపీలో కలవడంలో కాంగ్రెస్ పార్టీ పాత్ర ప్రధానంగా ఉందన్నారు కవిత. తర్వాత ఇదిగో ఇస్తాం అదిగో ఇస్తామని చెప్పి కాలయాపన చేశారని మండిపడ్డారు. దీని కారణంగా అమాయకులైన ప్రజలు ప్రాణాలు తీసుకున్నారని గుర్తు చేశారు. చివరకు - 2వ పేజీలో

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
శుక్రవారం, అక్టోబర్ 20, 2023

# రాహుల్‌పై ఒవైసీ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

సీట్ల కంటే తన రాయల్ ఎన్ఫీల్డ్లో ఎక్కువ సీట్లు ఉన్నాయని అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.మోటారు సైకిళ్ల సేకరణ, రైడింగ్ పట్ల మక్కువ ఉన్న ఒవైసీ బుధవారం ములుగు జిల్లాలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాల ప్రచారానికి ప్రతిస్పందిస్తూ (గతంలో ట్విట్టర్) కు పలు స్పందించారు. బీజేపీ ఎన్నికలలో పేలవంగా రాణిస్తుందని ఆయన విమర్శించారు.రాష్ట్రంలోని ప్రతి ఇతర పార్టీలకు కాంగ్రెస్ ఏఐఎంఐఎంను 'బి-టీమ్' అని ఎలా పిలుస్తుందో ప్రస్తావిస్తూ, ఒవైసీ ఇలా రాసుకొచ్చారు.. " తన అమేథీ స్థానాన్ని బిజెపికి ఎందుకు బహుమతిగా ఇచ్చాడు? ఇక్కడ బి-టీమ్లు ఉంటే తెలంగాణలో బిజెపి అంత బలహీనంగా ఉందా? 'సేఫ్ సీటు కోసం బాబా ఎందుకు వాయనాడ్కు వెళ్లాల్సి వచ్చింది?"మరోవైపు, ఉత్తరప్రదేశ్లోని ప్రయాగ్రాజ్కు చెందిన ఎంఐఎం నాయకుడు రాహుల్ గాంధీ తన తల్లి సోనియా గాంధీకి 'నూరీ' అనే కుక్కపిల్లని బహుమతిగా ఇవ్వడం ద్వారా ముస్లింల మనోభావాలను దెబ్బతీశారంటూ స్థానిక కోర్టులో కేసు వేసిన సంగతి తెలిసిందే..తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న వేళ అన్ని రాజకీయ పార్టీల మధ్య మాటల యుద్ధం మరింత ముదిరింది. బుధవారం కాంగ్రెస్ నేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తెలంగాణలోని ములుగు జిల్లా పర్యటనలో మాట్లాడుతూ బీజేపీ,ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీలపై విమర్శలు గుప్పించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.. అసదుద్దీన్ ఒవైసీ పార్టీ ఏఐఎంఐఎం, బీఆర్ఎస్లను బీజేపీ బీ టీమ్గా రాహుల్ గాంధీ అభివర్ణించారు. ఇప్పుడు ఈ విషయమై ఎంపీ ఒవైసీ రాహుల్ గాంధీని దుయ్యబట్టారు

# ద్రోహులకు... తెలంగాణకు ఎన్నికలు

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కూడా ప్రాణాలకు తెగించి కొట్లాడితే తప్ప తెలంగాణ ఇవ్వలేదని చెప్పుకొచ్చారు. అలా ప్రాణాలకు తెగించి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తిపై విమర్శలు ఏంటని కోప్పడ్డారు. కేసీఆర్పై చేస్తున్న విమర్శలను తెలంగాణ సమాజం హర్షించదని అభిప్రాయన్ని వ్యక్తం చేశారు కవిత. 2004లోనే తెలంగాణ ఇచ్చి ఉంటే మరింత అభివృద్ధి దిశలో దూసుకువెళ్లేవాళ్లమని చెప్పుకొచ్చారు. కానీ పదేళ్లు ఆలస్యంగా ఇచ్చారని మండిపడ్డారు. అయినా దీక్షతో రాష్ట్రాన్ని కేసీఆర్ అభివృద్ధి చేస్తున్నారని చాలా విషయాల్లో దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న తెలంగాణలో పొరపాటున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మళ్లీ గోసపడతామన్నారు. కర్ణాటకలో ఇప్పుడు చీకట్లు అలముకున్నాయని చెప్పారు. అక్కడ రైతులకు కనీసం ఐదు గంటల కరెంటు కూడా ఇవ్వడం లేదని తెలిపారు. ఇక్కడ పీసీసీ చీఫ్ కూడా రైతులకు 24 గంటల కరెంటు ఎందుకని ప్రశ్నించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ధరణి తీసేస్తామని చెబుతున్నారని... అలా తీసేస్తే రైతు బంధు లాంటి పథకాలు ఎలా వస్తాయని ప్రశ్నించారు. అన్నింటినీ ప్రజలు గమనిస్తున్నారని తమది సకలజనులు సాధించుకున్న ప్రజాతెలంగాణ అని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న ఎన్నికలు తెలంగాణ ద్రోహులకు తెలంగాణ ప్రేమికులకు మధ్యే అని అభిప్రాయపడ్డారు కవిత. తెలంగాణ వద్దని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు తెలంగాణ పీసీసీ చీఫ్గా ఉన్నారని గుర్తు చేశారు. కర్ణాటకలో రైతులకు కేవలం ఐదు గంటలే కరెంట్ ఇస్తున్నారని అక్కడి ప్రజల్ని మోసం చేశారని కవిత కాంగ్రెస్ మంత్రి మాటల్ని ట్వీట్ చేశారు


# జర్నలిస్టులకు బ్యాలెట్ ఓటు

(మొదటి పేజీ తరువాయి)

దూరంగా ఉంటున్నారు. వారు తమ ఓటు హక్కును వినియోగించుకోలేని పరిస్థితి ఉంటోంది. ఈ నేపథ్యంలో వీరికి సైతం ఓటు హక్కు కల్పిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగా కేంద్ర ఎన్నికల సంఘం ఈ నెల 10న ప్రజాప్రాతినిధ్య చట్టం, 1951లోని సెక్షన్ 60(సీ) కింద ఆదేశాలు జారీ చేసింది. రాష్ట్ర ప్రభుత్వాలు సైతం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశాయి. ఇప్పటివరకు కొంత మందికి మాత్రమే బ్యాలెట్ ఓటు వేసే అవకాశం ఉండేది. వారిలో ఎన్నికల విధుల్లో పనిచేసే సిబ్బంది, సర్వీసు ఓటర్లు(సాయుధ బలగాలు), ప్రవాస ఓటర్లు మాత్రమే పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకునేవారు. అయితే ఈ సారి ఎన్నికల కమిషన్ కీలక నిర్ణయం తీసుకుంది. 40 శాతం, ఆపై వైకల్యం కలిగిన దివ్యాంగులు, 80 ఏళ్లకు పైబడిన ఓటర్లకు ప్రస్తుత శాసనసభ ఎన్నికల్లో తొలిసారిగా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఇంటి నుంచే ఓటు వేసే సదుపాయాన్ని కల్పించనుంది. అలాగే జర్నలిస్టులు, ఎన్నికల విధులతో సంబంధం లేని అత్యవసర సేవల విభాగాల ఉద్యోగులకు సైతం పోస్టల్ సదుపాయం కల్పిస్తోంది.జర్నలిస్టులు, అత్యవసర విభాగాల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించాలని కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశించింది. నోడల్ అధికారుల వద్ద ఫారం%--%12డీ అందుబాటులో ఉంచాలని కోరింది. బ్యాలెట్ ఓటు వేయదలిచిన వారు దానిని నింపి స్థానిక ఎన్నికల అధికారికి సమర్పించాల్సి ఉంటుంది. వచ్చే నెల 3న ఎన్నికల నోటిఫికేషన్ రానుంది. అప్పటి నుంచి 5 రోజుల్లోగా పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కోరుతూ 'ఫారం%--%12డీ' దరఖాస్తులను స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికారికి సమర్పించాల్సి ఉంటుంది. నవంబర్ 7 నాటికి దరఖాస్తులు రిటర్నింగ్ అధికారికి చేరితే వారికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడానికి ఏర్పాట్లు చేస్తారు.కేంద్ర ఎన్నికల కమిషన్ పలు విభాగాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ ఓటు వేసే అవకాశం కల్పిస్తోంది. ఎయిర్పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, ఇండియన్ రైల్వే, ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో, దూరదర్శన్, ఆల్ ఇండియా రేడియో, విద్యుత్ శాఖ, వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ, రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ(ఆర్టీసీ), పౌర సరఫరాల శాఖ, బీఎస్ఎన్ఎల్, పోలింగ్ రోజు వార్తల సేకరణ కోసం ఎన్నికల సంఘం నుంచి పాస్ పొందిన జర్నలిస్టు, అగ్నిమాపక శాఖ అధికారులు బ్యాలెట్ ఓటు వేయొచ్చు.

## కాంగ్రెసోళ్లు బంధువులు కాదు.. రాబందులు

### బీజేపీకి మేం 'బీ' టీం కాదు.. తెలంగాణకు 'ఏ' టీం



**హైదరాబాద్, అక్టోబరు 19:** ఎన్నికల వేళ ఢిల్లీ నుంచి కాంగ్రెస్ నేతలు వచ్చి వాలుతున్నారని, వాళ్లు తెలంగాణకు బంధువులు కాదని, ప్రజలను పీడించే రాబందలని ఆర్థిక మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి బ్యాచ్ రాసిచ్చే అబద్దాలనే కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ చదువుతున్నారని.. ఆయన లీడర్ కాదని, రీడర్ అని విమర్శించారు. బీజేపీకి బీఆర్ఎస్ 'బీ' టీం కాదని తెలంగాణ ప్రజలకు 'ఏ' టీం అని అన్నారు. "బీజేపీ, కాంగ్రెస్ ఒకే నాణేనికి బొమ్మ బొరుసు. ఇద్దరూ దొంగలే. తెలంగాణ ద్రోహులే. హుజూరాబాద్‌లో బీజేపీకి కాంగ్రెస్ మద్దతిచ్చిందా లేదా?" అని ప్రశ్నించారు. గురువారం ఈ మేరకు ఆయన ప్రకటన విడుదల చేశారు. 'మాకు తెలంగాణ ప్రజలే హైకమాండ్. మా ఎజెండా తెలంగాణ అభివృద్ధి. మా విధానం సంక్షేమం. దేశంలో సంక్షేమ పాలనకు కేరాఫ్ కేసీఆర్ ప్రభుత్వం అని దునియా మొత్తం కీర్తిస్తున్నది" అని పేర్కొన్నారు. గెలిస్తే ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని రాహుల్ అంటున్నారని ఏ హోదాతో ఆయన అలా చెబుతున్నారని నిలదీశారు. సాగుకు 3 గంటల కరెంటు చాలని రేవంత్ అన్నారని, అధికారం అప్పగిస్తే రైతులను బతుకనిస్తారా? అని ప్రశ్నించారు. "తెలంగాణ ఇచ్చి మాట నిలబెట్టుకున్నం అని కాంగ్రెస్ వారు చెబుతున్నారు.

# చోర్ కాంగ్రెస్

(మొదటి పేజీ తరువాయి)

ప్రసంగించారు. రాష్ట్ర పర్యటనలో రాహుల్ చేసిన వ్యాఖ్యలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. జవహర్‌లాల్‌నెహ్రూ కూతురు ఇందిరాగాంధీ.. ఆమె కొడుకు రాజీవ్‌గాంధీ.. ఆయన భార్య సోనియా గాంధీ.. ఆమె కొడుకు రాహుల్‌గాంధీ, కూతురు ప్రియాంకగాంధీ కుటుంబపాలన గురించి మాట్లాడటం సిగ్గుచేటు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయమే రూ.80 వేల కోట్లు అని, అమెరికాకు చెందిన సంస్థలు సైతం ఆ ప్రాజెక్టుపై ప్రశంసలు కురిపించాయని తెలిపారు. ప్రాజెక్టు ఖర్చు కంటే అవినీతి ఎక్కువైందనటంపై మండిపడ్డారు. రాహుల్‌గాంధీ లీడర్ కాదని, రీడర్ అని.. స్థానిక కాంగ్రెస్ నేతలు రాసించ్చిందే చదువుతారని ఎద్దేవా చేశారు. పుట్టుక నుంచి చావు వరకు ప్రభుత్వం అండగా ఉంటున్నది. సాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం అన్ని రంగాలను కేసీఆర్ బాగు చేశారు. కేసీఆర్ లాంటి నాయకుడు శతాబ్దానికి ఒక్కరు వస్తారు. అలాంటి నాయకుడి సారథ్యాన్ని మళ్లీ తెచ్చుకోవాలి. -మంత్రి కేటీఆర్

### ఫ్లోరోసిస్ పాపం కాంగ్రెస్‌దే

కాంగ్రెస్, బీజేపీలు దివ్యాంగులను ఎన్నడూ మనుషులుగా కూడా చూడలేదని, కానీ నేడు ఓట్ల కోసం చాలా మాట్లాడుతున్నారని కేటీఆర్ ధ్వజమెత్తారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో కేవలం 47 వేల మందికి, అదీ అనేక కొర్రీలు పెట్టి రూ.600-రూ.1,000 మాత్రమే పింఛను ఇస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పాలిత ఛత్తీస్‌గఢ్‌లో 1.25 లక్షల మందికి రూ.200 చొప్పున, కర్ణాటకలో రూ.1,100, యూపీ, రాజస్థాన్‌లో అంతే ఉన్నదని తెలంగాణలో మాత్రం రూ.4,000 ఇస్తామని కల్లబొల్లి మాటలు చెప్తున్నారని ధ్వజమెత్తారు. ఎవరూ అడగకముందే సీఎం కేసీఆర్ దివ్యాంగుల పిం ఛన్‌ను రూ.3,016 నుంచి రూ.4,016కు పెంచారని, 5.65 లక్షల మందికి అందిస్తున్నారని, గెలిచాక రూ.6,016కు పెంచనున్నట్టు వెల్లడించారు. తొమ్మిదేండ్లలో దివ్యాంగుల పింఛను కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10,300 కోట్లు ఖర్చు చేసిందని చెప్పారు. దివ్యాంగులు సమాజాన్ని ప్రభావితం చేయగలరని, అం దుకు సిరిసిల్లకు చెందిన దివ్యాంగ కవయిత్రి రాజేశ్వరిని ఉదహరించారు. దివ్యాంగులు ఒక్కొక్కరు సైనికుల్లా పనిచేసి పదిమందితో బీఆర్ఎస్‌కు ఓట్లు వేయించాలని విజ్ఞప్తి చేశారు.

### దివ్యాంగుల సంక్షేమంలో ఆదర్శం

కల్యాణలక్ష్మి, షాదీముబారక్ కింద అందరి కీ ఇచ్చేలా కాకుండా దివ్యాంగులకు అదనంగా రూ.1.25 లక్షలు కలిపి మొత్తంగా రూ.2.25 లక్షలు నగదు ప్రోత్సాహకాన్ని అందిస్తున్నామని కేటీఆర్ తెలిపారు. దివ్యాంగుల కు 2.75



లక్షలకుపైగా బ్యాటరీ వాహనాలు, వీల్‌చైర్లు, బధిరులు, అంధులకు అత్యాధునిక ఉపకరణాలను ఉచితంగా అందజేశామని వివరించారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగుల రిజర్వేషన్లను 3 నుంచి 4శాతానికి పెంచామని, డబుల్ బెడ్రూం, గృహలక్ష్మి ఇలా అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్ అమలు చేస్తున్న ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని స్పష్టం చేశారు. అనంతరం దివ్యాంగుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై రూపకల్పన చేసిన 'దివ్యాంగుల బతుకుల్లో దినకరుడమ్మా.. దివ్యం గా వెలుగు వెదజల్లాడమ్మా' పాటను కేటీఆర్ ఆవిష్కరించారు.

## రేవంత్ గజదొంగ

'రాహుల్‌గాంధీ పక్కన ఉన్న రేవంత్‌రెడ్డిని మించిన గజదొంగ లేడు. చార్లెస్ శో భరాజ్, దావుద్ ఇబ్రహీం కూడా రేవంత్ ముందు చిన్నోళ్లు. నాడు నోటుకు ఓటు. నేడు సీటుకు రేటు. రేపు రాష్ట్రం మొత్తా న్ని, కాంగ్రెస్‌ను కూడా బీజేపీకి టోకున అమ్ముతడు. అలాంటి నేతను పక్కన పెట్టుకుని అవినీతి గురించి మాట్లాడటమా?' అని అన్నారు. రూ.50 కోట్లు ఇచ్చి పీసీసీ అధ్యక్ష పదవి తెచ్చుకోవాల్సి న దుస్థితి కాంగ్రెస్‌దని, పార్టీ నేతలతో మాట్లాడితే రేవంత్ బాగోతాలను చెప్తారని అన్నారు. కాంగ్రెస్‌లో బీజేపీ ఏజెం ట్, కోవర్ట్ రేవంతే అని ఆరోపించారు. గాడ్సేకు గాంధీభవన్‌ను అప్పగించారని చురకలు అంటించారు. తెలంగాణ ఉద్యమంలో రాజీనామా కూడా చేయని రేవంత్‌రెడ్డి, కిషన్‌రెడ్డికి దిమ్మతిరిగేలా ఓట్లతో జవాబివ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# హోరెత్తిన రాహుల్ ర్యాలీ

(మొదటి పేజీ తరువాయి)

చేశారు. కాగా, రాహుల్ పర్యటనలో.. పోలీసులు ఆంక్షలు విధించారు. భూపాలపల్లిలో స్వయంగా బైక్ నడుపుతూ ప్రజలకు అభివాదం చేస్తూ వెళ్తానని రాహుల్ కోరగా అను మతి నిరాకరించారని కాంగ్రెస్ నేతలు తెలిపారు. కారులోనే ప్రయాణించాలని సూచించారని చెప్పారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసేందుకు రాహుల్ వాహనాన్ని ఆపుతుండగా ట్రాఫిక్ సమస్యతో పాటు శాంతిభద్రతలకు విఘాతం కలుగుతుందని పోలీసులు వారించారు.

### కొండా సురేఖకు స్వల్ప గాయాలు

భూపాలపల్లిలో జరిగిన కాంగ్రెస్ బైక్ ర్యాలీలో మాజీ మంత్రి కొండా సురేఖకు స్వల్ప గాయాలయ్యాయి. రాహుల్‌తో పాటు కీలక నేతలంతా వాహనాల్లో వస్తుండగా సురేఖ స్కూటీ తోలుతూ పాల్గొన్నారు. ఆమెతో సెల్ఫీల కోసం కార్యకర్తలు బైక్‌లపై పోటీపడ్డారు. వాహనం అదుపు తప్పడంతో సురేఖ కిందపడిపోయారు.

తల, ముఖంపైన స్వల్ప గాయాలవగా హనుమకొండలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా, గణపురం మండలం చెల్పూరులోని కేటీపీపీ గెస్ట్‌హౌసలో బుధవారం రాత్రి రాహుల్ గాంధీని బీజేపీ నేత, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కలిశారు. రేవంత్‌రెడ్డి ద్వారా రాహుల్‌ను కలిసి కాంగ్రెసలో చేరేందుకు సుముఖత తెలిపారు. కాగా, రాహుల్‌గాంధీ శుక్రవారం జగిత్యాల, నిజామాబాద్ జిల్లాల్లో పర్యటిస్తారు.

ఉదయం 9 గంటలకు కొండగట్టు అంజన్న ఆలయంలో పూజలు చేస్తా రు. 11గంటలకు జగిత్యాలలో కార్నర్ మీటింగ్‌లో పాల్గొంటారు. కోరుట్ల, మెట్‌పల్లి మీదుగా నిజామాబాద్ జిల్లాకు వెళ్తారు. బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల పరిధిలో రెండుచోట్ల పర్యటించనున్నారు.

# కాంగ్రెస్‌కే దిక్కు లేదు

**హైదరాబాద్, అక్టోబరు 19, (వాయిస్ టుడే):** కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై మంత్రి జగదీష్ రెడ్డి ఫైర్ అయ్యారు. అసలు అధ్యక్షుడు ఖర్గేను మూలన పడేసిన గాంధీ కుటుంబం.. కుటుంబ పాలన గురించి మాట్లాడటం విడ్డూరం అని ఆయన కామెంట్స్ చేశారు. రాహుల్ గాంధీకి ఉన్న ఏకైక అర్హత వారసత్వ అర్హతనే అనేది గుర్తు పెట్టుకోవాలి.. కుంభకోణాలకు, అవినీతికి కేరాఫ్ అడ్రస్ కాంగ్రెస్ అంటూ మంత్రి విమర్శలు గుప్పించారు. మోడీ దయా దాక్షిణ్యల మీద బతుకుతుంది గాంధీ కుటుంబం అని జగదీష్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.బోఫోర్స్ కేసులో పీకల లోతు కూరుకు పోయిన చరిత్ర గాంధీ కుటుంబానిది అంటూ మంత్రి జగదీష్ రెడ్డి మండిపడ్డారు. గుజరాత్ ఎన్నికల్లో అటువైపు చూడకపోవడమే కాంగ్రెస్, బీజేపీల లాలూచీ రాజకీయాలకు నిదర్శనం.. తెలంగాణ ప్రజలకు చెప్పుకోవడానికి ఏమీ లేకనే నోటికి వచ్చిన అబద్ధాలు కాంగ్రెసోళ్లు చెబుతున్నారు.. ఇంతకీ, కాంగ్రెస్ నేతలకు జ్ఞానం, విజ్ఞానం, విచక్షణ లేదు.. కాళేశ్వరం ప్రాజెక్ట్ తో కాంగ్రెస్ బ్రతుకు నాశనం అయింది అని మంత్రి జగదీష్ రెడ్డి వెల్లడించారు.లక్ష కోట్ల అవినీతి జరిగితే ఎందుకు ఫిర్యాదు చేయలేదు? అని మంత్రి జగదీష్ రెడ్డి ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ గురించి మాట్లాడటం అంటే సూర్యుడి మీద ఉమ్మివేయడమే.. కేసీఆర్ వల్లే తెలంగాణ సస్యశ్యామలం.. పగటి దొంగలు రాసిచ్చిన స్క్రిప్ట్ చదివి రాహుల్ అభాసు పాలు అయ్యాడు.. ఏ యాత్రను చివరి వరకు ముం గించిన చరిత్ర రాహుల్ గాంధీకి లేదు అంటూ జగ దీష్ రెడ్డి విమర్శించారు. ఏ యాత్రలు బీఆర్ఎస్ జైత్ర యాత్రను అపలేవు.. తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ ఖాయం అంటూ జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎవరు ఎవరికి బీ టీమో తేలుద్దాం

(మొదటి పేజీ తరువాయి)

కాళ్లు మొక్కలేదా? 2018 ఎన్నికల్లో 18మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలను ప్రజలు గెలిపిస్తే.. 12మంది ఎమ్మెల్యేలు కట్టగట్టుకుని కేసీఆర్ అడుగులకు మడుతులొత్తేందుకు వెళ్లింది నిజం కాదా? కాంగ్రెసకు ఓటు వేస్తే బీఆర్ఎసకు వేసినట్టే అవుతుంది. చరిత్రలో ఎప్పుడు కూడా బీఆర్ఎసతో మేము పని చేయలేదు. ఇప్పుడు చెప్పండి ఎవరు ఎవరికి బీ టీమో..?" అని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డిపై ఉన్న ఓటుకు నోటు కేసు దర్యాప్తును అడ్డుకుంటున్నదెవరు? అని నిలదీ శారు. తెలంగాణ ప్రజల్లో గందరగోళం సృష్టిస్తూ కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కలిసి నాటకాలు ఆడుతున్నాయని, ఆ మూడు పార్టీల డీఎన్ఏ ఒక్కటేనని ధ్వజమెత్తారు. తొలి, మలి దశ ఉద్యమాల్లో వందల మంది విద్యార్థుల బలిదానాలకు కారణం కాంగ్రెస్సేనని విమర్శించారు. ఇప్పటికైనా తప్పు అయిందని ఒప్పుకొని భాగ్యలక్ష్మి అమ్మవారి ముందుకు ముక్కు



నేలకు రాసి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.

కాగా, వివాదాస్పద వ్యాఖలు చేసి పార్టీ నుంచి సస్పెన్షన్‌కు గురైన రాజాసింగ్ విషయమై విలేకరులు అడిగిన ప్రశ్నకు కిషన్‌రెడ్డి స్పందించారు. "రాజాసింగ్‌పై సస్పెన్షన్ అనేది పార్టీ అంతర్గత విషయం. తప్పకుండా ఆ సమస్య పరిష్కరిస్తాం. సస్పెన్షన్ ఎత్తి వేస్తే ఆయన పోటీలో ఉంటారు" అని పేర్కొన్నారు. తెలంగాణ కంటే ముందే నాలుగు రాష్ట్రాల్లో ఎన్నికలు ఉన్నందున తెలంగాణ అభ్యర్థుల ఎంపికపై కాస్త సమయం తీసుకున్నామని చెప్పారు. ఎన్నికలకు ఇంకా నలభై రోజులుందని, ముందుంది ముసళ్ల పండుగ అని వ్యాఖ్యానించారు.

# త్రిపుర గవర్నర్‌గా ఇంద్రసేన్

(మొదటి పేజీ తరువాయి)

ఛైర్మన్గా ఇంద్రాసేనారెడ్డి నియమితులయ్యారు. ఒడిశా గవర్నర్‌గా నియమితులైన రఘుబర్దాస్ 2014 నుంచి 2019 వరకు ఝార్ఖండ్ ముఖ్యమంత్రిగా సేవలు అందించారు. జాతీయ స్థాయిలో పార్టీకి ఉపాధ్యక్షుడిగా చేసిన అనుభవం ఆయన సొంతం.ఇంద్రసేనారెడ్డి సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం గానుగబండ గ్రామంలో నల్లు రాంరెడ్డి, హనుమాయమ్మ దంపతులకు జన్మించారు. ఆయన ఉస్మానియా యూనివర్సిటీ నుండి 1972లో ఎం.ఎస్.సి పూర్తి చేసి, వరంగల్ లోని కాకతీయ యూనివర్సిటీ నుంచి 1975లో ఎం.ఫిల్ పూర్తి చేశారు. విద్యార్థిగా ఉన్న రోజుల్లోనే రాజకీయాల పట్ల ఆసక్తి కలిగింది. దాంతో 1980లో భారతీయ జనతా పార్టీలో చేరారు ఇంద్రాసేనా రెడ్డి. ఆయన 1983, 1985, 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మలక్పేట్ నియోజకవర్గం నుండి మూడుసార్లు బీజేపీ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 1996, 2004లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో నల్గొండ లోకసభ నియోజకవర్గం నుంచి, 2009లో మల్కాజ్గిరి లోకసభ నుంచి, 2014లో భువనగిరి లోకసభ స్థానానికి బీజేపీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిచెందారు. ఈ క్రమంలో ఆయన బీజేపీలో జాతీయ కార్యవర్గ సభ్యుడిగా, రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా వివిధ హోదాల్లో పని చేశారు.

### రేవంత్ పై ఇంద్రసేన్ ఫైర్

రేవంత్రెడ్డిపై త్రిపుర రాష్ట్ర గవర్నర్గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఎవరు పనితీరు ఏంటో మోడీకి తెలుసరి ఇంద్రసేనారెడ్డి ఫైర్ అయ్యారు. రెడ్లకు తానే ప్రతినిధినని రేవంత్ రెడ్డి అనుకుంటు న్నారన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెడ్డినైన తనకు గవ ర్నర్ పదవి వచ్చిందనందుకు రేవంత్ రెడ్డి బాధ పడిపో తున్నారని మండిపడ్డారు. ఎంతసేపూ ఇతరులను ఇరకా టంలో పెట్టడమే రేవంత్ రెడ్డి పని అంటూ వ్యాఖ్యలు చేశారు. సొసైటీని డివైడ్ చేసుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రయ త్నిస్తున్నారని ఆరోపించారు. రెడ్లకు తానే ప్రతినిధినని రేవంత్ ఓపెన్గా అనేకసార్లు చెప్పారన్నారని స్పష్టం చేశారు. మోడీ స్వయంగా ఫోన్ చేసి త్రిపుర గవర్నర్గా నియమిస్తున్నట్లు చెప్పారని.. తన సిన్సియారిటీ గురించి ఏపీ, తెలంగాణ ప్రజలకు తెలుసన్నారు. ఎవరు పనితీరు ఏంటో మోడీకి తెలుసన్నారు. ఎప్పుడు ఎవరకి ఏ బాధ్యతలు ఇవ్వాలో వారికి తెలుసని చెప్పుకొచ్చారు. గతంతో పోల్చితే మోడీ హాయాంలో ఈశాన్య రాష్ట్రాలు చాలా వేగంగా అభివృద్ధి చెందాయని నల్లు ఇంద్రసేనారెడ్డి అన్నారు.త్రిపుర గవర్నర్గా తెలంగాణకు చెందిన బీజేపీ సీనియర్ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి నియమి తులైన సంగతి తెలిసిందే. తెలంగాణ ఎన్నికల సందర్భంగా ఆయనను గవర్నర్గా నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు రాష్ట్రపతి కార్యాలయం రాత్రి ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్గా నియమితులైన తర్వాత ఇంద్రసేనారెడ్డి తొలిసారి స్పందించారు. బీజేపీలో ప్రజల్లో గుర్తింపు వస్తుందన్నారు. గవర్నర్గా నియమితు లైనందుకు సంతోషం వ్యక్తం చేశారు. మలక్ పేట నియోజ కవర్గ ప్రజలకు ఈ గుర్తింపు వస్తుందన్నారు. ఇక్కడి ప్రజలకు రుణపడి ఉంటానన్నారు. ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధికి కృషి చేస్తానని హైదరాబాద్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వెల్లడించారు.

# లారీ నిండా చీరలే

**హైదరాబాద్, అక్టోబరు 19, (వాయిస్ టుడే):** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. దీంతో ఎన్నికల సందర్భంగా ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు వివిధ మార్గాల్లో రాజకీయ పార్టీలు ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నాయి. ఎక్కడికి ఎక్కడ పోలీసులు తనిఖీలు ఉంటుండడంతో డబ్బు మద్యం పంపిణీ కష్టమవుతుంది.. రూటు మార్చిన రాజకీయ పార్టీలు ఈసారి మహిళలను టార్గెట్ గా చేసుకున్నాయి. బతుకమ్మ పండుగ సందర్భంగా మహిళలకు చీరలను పంపిణీ చేసేందుకు పార్టీ నేతలు ప్రయత్నిస్తున్నారు.. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న కారణంగా ఈసారి బతుకమ్మ చీరలు పంపిణీకి సైతం బ్రేక్ పడింది. దీంతో ఎలాగైనా సరే మహిళలకు చీరలను చేర్చాలనుకున్న నేతలు దొంగ చాటుగా పంపిణీ చేసేందుకు సిద్ధమయ్యారు. వరంగల్ నుంచి హైదరాబాద్ కు ఒక లారీని మాట్లాడిన నేతలు.. చీరల స్టాక్ అంతా లారీలో సెట్ చేశారు. ఆ తర్వాత హైదరాబాద్ కు గుట్టుచప్పుడు కాకుండా తరలించారు. ఈ క్రమంలో సరిగ్గా హైదరాబాద్ లోకి లారీ ఎంటర్ కాగానే బాచుపల్లి వద్ద పోలీసులు అడ్డగించారు.వివరాలు అడగగా.. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న ప్రగతి నగర్ కు లారీ వెళు తోందని డ్రైవర్ సమాచారం ఇచ్చాడు. లారీ ఫుల్ లోడుతో వెళ్తుండడంతో అనుమానం వచ్చిన పోలీసులు.. వెంటనే లారీని చెక్ పోస్ట్ వద్ద ఆపేసి తనిఖీలు చేశారు. ఈ క్రమంలో లారీ నిండా చీరలే కనిపించాయి. అయితే, ఆ చీరల లోడ్ ప్రగతి నగర్లో ఉన్న పంచవటి అపార్ట్మెంట్ కు వెళుతున్నట్టు పోలీసులు నిర్ధారించారు.వెంటనే లారీని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రైవర్ను అదుపులోకి తీసుకుని వివరాలు సేకరించారు.



చెప్పింది చేసిండు ..

చెప్పనిది కూడా చేసిండు..

## చెప్పిన దానికంటే ఎక్కువ చేస్తడు కేసీఆర్...

**ఆర్యవైశ్యులు ఏకగ్రీవ తీర్మాన సభలో ఎమ్మెల్యే వివేకానంద..**

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : ఈ రోజు 130 – డివిజన్లో జరిగిన బి.ఆర్.ఎస్ ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా డివిజన్ కు చెందిన ఆర్యవైశ్య సంఘం దుర్గారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వివేకానందని కలిసి రానున్న అసెంబ్లీ ఎన్నికలలో తమ మద్దతు వివేకానంద కే అని ఏకగ్రీవ తీర్మానం చేశారు. 30.11.23 నాడు జరిగే ఎన్నికలలో వివేకానందకే ఓటు వేసి ముచ్చటగా మూడవ హ్యాట్రిక్ ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని ఈ సందర్భంగా తెలిపారు,

ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, మన్నే రాజు, బోబ్బా రంగ రావు, గర్దాస్ రాజశేఖర్, అడపా శేషు, సిరిపల్లి పద్మజ, తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేస్తాం

- మార్నింగ్ వాక్ లో పాల్గొన్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి
- మరొకసారి ఆశీర్వదించండి మరింత అభివృద్ధి చేసి చూపిస్తా
- వాకర్స్ తో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



ఎల్బీనగర్, వాయిస్ టుడే: తమను మరొకసారి ఆశీర్వదించాలని, మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. గురువారం ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని హరిణ వనస్థలి పార్క్ లో పలువురు వాకర్స్ సభ్యులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వాకర్స్ మాట్లాడుతూ తమ మద్దతు ఎప్పుడు ఉంటుందని హామీ ఇచ్చారు. రాబోవు ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న యోగా షెడ్డు వెడల్పు చేయాలని, ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేయాలని కోరారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇట్టి వాకింగ్ ట్రాక్ నందు యోగ కోసం షెడ్డు తామే ఏర్పాటు చేయించడం జరిగిందని గుర్తు చేశారు. దీనితోపాటు అదనపు షెడ్డు నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఓపెన్ జిమ్స్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ పార్క్ కి సంబంధించిన కొంత స్థలాన్ని తప్పుడు పత్రాలు సృష్టించి కొందరు దళారులు అమ్ముకోవడం జరిగిందని, జాగ్రత్తగా ఉండాలని, కొనుగోలు చేసి మోసపోవద్దని తెలిపారు. ఇది మనందరి పార్క్ అని, దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు. నియోజకవర్గ పరిధిలోని ప్రధాన సమస్యలు పరిష్కారం చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఇంకా కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటిని కూడా పరిష్కారం చేస్తామని తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని కొన్ని చెరువుల పునరుద్ధరణ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎస్.టీ.పీ. ప్లాంట్స్ నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. మరొక్కసారి ఆశీర్వదించి భారీ మెజారిటీతో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి తోడ్పడాలని సుధీర్ రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి, మాజీ అధ్యక్షులు జగదీష్ యాదవ్, విజయ్ భాస్కర్ రెడ్డి, అశోక్ యాదవ్, భాస్కర్ యాదవ్, రాకేశ్, వాకర్స్ సభ్యులు విక్రమ్ రెడ్డి, విద్యాసాగర్ రావు, ఉపేందర్ రావు, కృష్ణ గౌడ్, భిక్షపతి యాదవ్, మహేందర్ రెడ్డి,నరేందర్ గుప్తా, మల్లేష్, గోపి నాయక్, జగన్ రెడ్డి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అన్నొచ్చిండు వివేకానొచ్చిండు అనే పాటని ఆవిష్కరించిన ఎమ్మెల్యే వివేకానంద్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ పుట్టినరోజు సందర్భంగా కె.పి. యువసేన సభ్యులు విజయ్, గౌతమ్ ఆధ్వర్యంలో ప్రముఖ సినీ గాయకులు గీతా మాధురి, పర్ణిక నేపద్య గాయంతో రూపొందించిన అన్నొచ్చిండు వివేకానొచ్చిండు అని పాటని ఈరోజు పెట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో కెపి యువసేన నాయకులు, సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో బారి మెజారిటీతో గెలిపించుకుంటాం



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : ఈ రోజు 129 – గాజులరామారం డివిజన్ శ్రీ కృష్ణ నగర్ మరియు భవాని అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యే కె పి వివేకానంద్ ని డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్ నివాస కార్యాలయం వద్ద మర్యాదపూర్వకంగా కలిసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే కే పి వివేకానంద్ మాకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ అడిగిన వెంటనే తమ కాలనీ లో మౌలిక వసతులు కల్పించి అభివృద్ధికి సహకరిస్తూ సంక్షేమ పథకాలను బస్తి వాసులుకు అందరికి అందించడానికి కృషి చేస్తునందుకు గాను రానున్న ఎన్నికలలో బస్తి వాసులు అందరు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ కలిసికట్టుగా పనిచేసి ముచ్చటగా మూడవసారి అత్యధిక బారి మెజారిటీ తో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా గెలిపించుకుంటామని మా బస్తి అభివృద్ధిని ఇలాగె కొనసాగించుకుంటామని ఏకగ్రీవ తీర్మానం చేసారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, ఎచ్ ఏ ఎల్ బషీరుద్దీన్, సింహాద్రి, శ్రీనివాస్, మాణిక్యం, శీలాదేవి, లతా దేవి, సంధ్య సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా వ్యవస్థను నాశనం చేసిన బీఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలి: ఏబీవీపీ

### ఓయూలో ఏబీవిపి స్టూడెంట్ మ్యానిఫెస్టో విడుదల



సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): విద్యార్థి నిరుద్యోగులను విస్మరించి, ప్రభుత్వ విద్యా వ్యవస్థను నాశనం చేసిన బీఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని ఏబీవీపీ పిలుపునిచ్చింది. ఏబీవీపీ ఆధ్వర్యంలో గురువారం ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల న్యూ సెమినార్ హాల్లో స్టూడెంట్ మ్యానిఫెస్టో విడుదల చేశారు. తమ మ్యానిఫెస్టోలోని అంశాలను అన్ని రాజకీయ పార్టీలు తమ తమ ఎన్నికల మ్యానిఫెస్టోలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థి నాయకులు మాట్లాడుతూ పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం విద్యారంగాన్ని పూర్తిగా నాశనం చేసిందని మండిపడ్డారు. విద్యా వ్యవస్థలో అనేక సమస్యలు ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థి నిరుద్యోగులను విస్మరించిన బీఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని సూచించారు. మూసివేసిన పాఠశాలలను పునః ప్రారంభించి, విద్యా సంస్థల్లో ఖాళీగా ఉన్న బోధన, బోధనేతర పోస్టులను భర్తీ చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని యూనివర్సిటీలలో సెల్ఫ్ ఫైనాన్స్ కోర్సులను రెగ్యులర్ చేసి, బ్లాక్ గ్రాడ్ నిధులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. విద్యా హక్కు, ఫీజు నియంత్రణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలన్నారు. టిఎస్పిఎస్సి ప్రక్షాళన చేసి ఖాళీగా ఉన్న ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలన్నారు. తమ డిమాండ్ అన్ని రాజకీయ పార్టీలు పాటించాలని చెప్పారు. లేనిపక్షంలో విద్యార్థు లందరూ కలిసి ప్రజల్లో చైతన్యం తగిన గుణపాఠం చెప్పాల్సి వస్తుందని హెచ్చరించారు.

కార్యక్రమంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యదర్శి ఝాన్సీ, సంయుక్త కార్యదర్శి పృథ్వీతేజ, కమల్, సురేష్, శ్రీనాథ్, జీవన్, శ్రీరామ్, రాజు , మహేష్, హరిప్రసాద్ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారం ఆక్సిజన్ పార్క్ లో వాకర్స్ ను కలిసిన కూన శ్రీశైలం గౌడ్...

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : గాజులరామారం డివిజన్ పరిధి లోని ఆక్సిజన్ పార్క్ లో వాకర్స్ ని ఈరోజు మాజీ ఎమ్మెల్యే, బిజెపి రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ కలిసి, ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతిచ్చి తనను గెలిపించాలని వాకర్స్ ను కోరారు. ప్రచారం చేస్తున్న సమయంలో పలువురు వాకర్స్, సీనియర్ సిటిజెన్స్, మహిళలు శ్రీశైలం గౌడ్ తో గతంలో మీరు ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోనే బాగుండే.. ఈ బీఆర్ఎస్ పార్టీ పాలనలో మాకు ఒరిగేందేమి లేదని... ఈసారి మీరు గెలిస్తేనే మా సమస్యలు పరిష్కారం అవుతాయని, కుత్బుల్లాపూర్ అభివృద్ధి అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, పలువురు మహిళలు, సీనియర్ సిటిజన్స్, యువకులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్, టీడీపీల నుండి భారీగా చేరికలు



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : ఈ రోజు 130 – సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని సుభాష్ నగర్ లాస్ట్ బస్సు స్టాపు వద్ద జరిగిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సుభాష్ నగర్ కు చెందిన టీడీపీ మాజీ మున్సిపల్ అధ్యక్షుడు, గత కార్పొరేటర్ ఎన్నికలలో కాంగ్రెస్ తరుపున పోటీ చేసిన సీనియర్ నాయకుడు బలరాం రెడ్డి మరియు డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సతీష్ గౌడ్ అలాగే టీడీపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి దుర్గ రావు అనుచరులతో పాటు ఎమ్మెల్యే వివేకానంద సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు,కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానంద ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ లో చేరుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు పోలె శ్రీకాంత్, మన్నే రాజు, బోబ్బా రంగ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ టి.లక్ష్మ రెడ్డి, అడపా శేషు, సారిపల్లి పద్మజ, మాధవ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ రెడ్డి, జైపాల్ రెడ్డి, సత్యమూర్తి, లాల్ రాజ్, కృష్ణ శ్రీనివా రాజు తదితరులు పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం: ఎమ్మెల్యే

- 132-డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గులాబీ గూటికి..
- కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధికార పార్టీలోకి ఆగని వలసలు

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ విడుదల చేసిన పార్టీ మేనిఫెస్టోను ప్రజల మేనిఫెస్టో అని, తొమ్మిదిన్నరేండ్లుగా ఇచ్చిన హామీలు అమలు చేసి, ఇవ్వని హామీలను కూడా ఆచరణలోకి తెచ్చిన సీఎం కేసీఆర్ ఈ మేనిఫెస్టోలోని హామీలను వందశాతం అమలు చేస్తారని ప్రజలు సంపూర్ణంగా విశ్వసిస్తున్నారని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 – జీడిమెట్ల డివిజన్ కాగ్రెస్ సీనియర్ నాయకుడు సంపత్ గౌడ్ ఈ రోజు ఎమ్మెల్యే వివేకానంద సమక్షంలో బి.ఆర్.ఎస్ పార్టీ కండువా కప్పుకున్న నేపథ్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు, అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ సబ్బండ వర్గాల సంక్షేమాన్ని సరికొత్త శిఖరాలకు చేర్చిన మేనిఫెస్టో ఇది అని, ముచ్చటగా మూడోసారి గులాబీ జెండాకు విజయం చేకూర్చే మేనిఫెస్టో ఇది అని, అలాగే గులాబీ జెండా కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉంటుందని, రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం అని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు బిక్షపతి గౌడ్, జాయింట్ సెక్రటరీ విజయ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ బాపి రెడ్డి, సీనియర్ నాయకులు పరమేశ్వర్ గౌడ్, రమేష్, సత్యా రామ్, రామాంజనేయులు, నరేంద్ర మోహన్, శ్రీధర్, కరుణాకర్ రెడ్డి, మరియు బి.ఆర్.ఎస్. పార్టీ సీనియర్ నాయకులు మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

## యూనివర్సిటీ ఔట్ సోర్సింగ్ కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలి: టి.మహేందర్

సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీలో పనిచేస్తున్న ఔట్ సోర్సింగ్ కార్మికుల వేతనాలు సకాలంలో చెల్లించాలని ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్ట్,ఔట్ సోర్సంగ్ వర్కర్ యూనియన్ అధ్యక్షులు టి. మహేందర్ డిమాండ్ చేశారు. ఉస్మానియా యూనివర్సిటీ కాంటాక్ట్, అవుట్సోర్సింగ్ ,ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గురువారం యూనివర్సిటీ సైన్స్ కళాశాల ముందు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహేందర్ హాజరై మాట్లాడారు. ఉస్మానియా యూనివర్సిటీ లో మెస్, హాస్టల్లలో సాయి సెక్యూరిటీ కాంట్రాక్టర్ పరిధిలో దాదాపు 60 మంది పని చేస్తున్నారని చెప్పారు. దాదాపుగా మూడు నెలల నుండి సమయానికి జీతాలు రాక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నెల 19వ తేది దాటిన నేటికీ జీతాలు పడలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే జీతాలు వెయ్యాలని డిమాండ్ చేశారు. జీతాలు సమయానికి రాకపోవటం వలన కార్మికులు ఆర్థిక ఇబ్బందులతో కుటుంబాలను పోషించడం ఇబ్బందికరంగా మారిందన్నారు.



ప్రతి నెల 10వ తేదీ లోగా జీతాలు రావాలని, టెండర్ లో ఉన్న కాంట్రాక్టర్ లు 20 తారీకు దాటిన కూడా జీతాలు సకాలంలో వెయ్యడం లేదన్నారు. కాంట్రాక్టర్ లు విరి పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, అంజమ్మ, జయమ్మ, ఉమ, అనురాధ, ప్రవీణ్, ప్రవీణ్, శ్రీనివాస్, ప్రవీణ్, అనిల్, అజీమ్, తదితరులు పాల్గొన్నారు.

## దేవి నవరాత్రుల సందర్బంగ...



కుత్బుల్లాపూర్ (అక్టోబర్ 19)వాయిస్ టుడే : జగద్గిరిగుట్ట (రాజీవ్ గృహకల్ప) చింతల్ (గణేష్ నగర్), రాఘవేంద్ర కాలనీ, ప్రగటూల్స్ కాలనీ సంక్షేమ సంఘ నాయకులు మరియు యూత్ అసోసియేషన్ నాయకులు ఏర్పాటు చేసిన అమ్మవారి మండపాల వద్ద అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి, ఈ కార్యక్రమంలో 126 జగద్గిరిగుట్ట డివిజన్ అధ్యక్షులు పున్నారెడ్డి, యుఎన్ఆర్ సురేష్ గౌడ్, సంతోష్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, ఉమాపతి, ప్రసాద్ రావు, సాయి, మానస్, వర్మ, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కలిసిన ప్రజలు...



కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : ప్రభుత్వ విప్, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు కాలనీలకు చెందిన ప్రజలు, పార్టీ కుటుంబ సభ్యులు, అభిమానులు ఈరోజు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. సమస్యలను పరిష్కరించాలని కోరగా సానుకూలంగా స్పందించారు. అదే విధంగా శ్రీదుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని పలువురు ఆహ్వాన పత్రికలను అందజేశారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 20 అక్టోబరు, 2023

# ఘనంగా బతుకమ్మ సంబురాలు



## ఉత్సాహంగా పాల్గొన్న పోలీస్ సిబ్బంది..

సైబరాబాద్ కమిషనరేట్, అక్టోబర్ 19, వాయిస్ టుడే ప్రతినిధి: సైబరాబాద్ కమీషనరేట్ లోని పరేడ్ గ్రౌండ్‌లో గురువారం క్రమశిక్షణలో ఉన్నోళ్లు నిర్వహించిన బతుకమ్మ సంబురాలలో సైబరాబాద్ డబ్ల్యూ. సి ఎస్ డబ్ల్యూ డీసీపీ నితికా పంత్, పోలీస్ సిబ్బంది బతుకమ్మ ఆటలలో నిమగ్నమయ్యారు.

సైబరాబాద్ కమీషనరేట్లలో నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో సైబరాబాద్ పరిధిలో ఉన్న పోలీస్ అధికారులు, వివిధ సెక్షన్ల సిబ్బంది కుటుంబ సభ్యులతో పాల్గొని బతుకమ్మ ఆడి సిబ్బందిలో ఉత్సాహాన్ని నింపారు. బతుకమ్మలను అందంగా అలంకరించి చుట్టూ పెద్ద వలయాకారంలో ఆడుతూ, బతుకమ్మ పాటలు పాడుతూ ఐక్యత, సోదరభావంతో మానవహారంగా ఏర్పడి పాటలు పాడారు. ఈ సందర్భంగా సైబరాబాద్ డీసీపీ మాట్లాడుతూ... బతుకమ్మ సంబురాల్లో పోలీసు కుటుంబ సభ్యులందరినీ కలిసినందుకు, కుటుంబసభ్యులతో బతుకమ్మ ఆడటం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ అన్నారు. సిబ్బంది అందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విమెన్. చైల్డ్ సేఫ్టీ వింగ్ డీసీపీ నితికా పంత్, సీఏఓ అకౌంట్స్ చంద్రకళ, సీఏఓ అడ్మిన్ గీత, షీ టీమ్స్ ఇన్ స్పెక్టర్ సునీత, ఇన్ స్పెక్టర్లు, ఆర్ఐలు,సెక్షన్ల సిబ్బంది,మహిళా పోలీసు సిబ్బంది, మినిస్టీరియల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

### ఓయూలో..



సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సంస్కృతిలో భగమైన బతుకమ్మ ఉత్సవాలు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఘనంగా జరుగుతున్నాయి. యూనివర్శిటీలోని ఆయా విభాగాల్లో మహిళలు బతుకమ్మ సంబరాలు జరుపుకుంటున్నారు. గురువారం రోజు ఓయూ ప్రధాన పరిపాలనా భవన సముదాయం ఆవరణలో మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున బతుకమ్మ ఆడారు. ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ వేడుకలకు మహిళా ఉద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమాని ముఖ్య అతిథిగా హాజరైన ఉపకుళపతి మాట్లాడుతూ.... తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల్లో బతుకమ్మ ప్రపంచ స్థాయి గుర్తింపు దక్కించుకుందని అన్నారు. బతుకమ్మ పండుగ వచ్చిందంటో తెలంగాణలోని అక్కాచెల్లెల్ల ఆనందానికి హద్దే ఉండదని చెప్పారు.

బతుకమ్మ, దసరా పండుగ వచ్చిందంటే ఊళ్లల్లో ఉండే ఉత్సాహమే వేరన్న విసి, బాల్యంలో ఊళ్లో జరిగే బతుకమ్మ పండుగకు మిత్రులతో కలిసి చేసే హడావుడిని గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా యూనివర్శిటీ ఉద్యోగులకు బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఇంజినీరింగ్ కళాశాలలో ప్రన్సిపల్ నేతృత్వంలో జరిగిన బతుకమ్మ ఉత్సవాలను ఉపకులపతి సందర్శించారు.

ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య పి. లక్ష్మీనారాయణ, ఓఎస్డీ ఆచార్య బి. రెడ్యానాయక్, ఎస్బీఐ మేనేజర్ శివంగి కుమార్, ఓయూ మహిళా కమిటీ నుంచి ప్రణీత, హైమావతి, ప్రీతి తివారి, వరలక్ష్మి, స్వాతి రెడ్డి, సుధ పాల్గొన్నారు. ఎన్జీఓస్, టెక్నికల్ స్టాఫ్ అసోసియేషన్, ఎంప్లాయీస్ యూనియన్ల నాయకులు బియ్యాని జ్ఞానేశ్వర్, శివకుమార్, నాగరాజరావు, రవి, విజయ్ కుమార్ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## 9ఏళ్ల లో కొత్త రూపాన్ని సంతరించుకుంది

### అడ్డగుట్టలో డిప్యూటీ స్పీకర్ తిగుళ్ల పద్మారావు గౌడ్



సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): సికింద్రాబాద్ లోని అన్ని బస్తీలు, కాలనీల్లో అభివృద్ధిలో సమతుల్యత సాధించామని, అందుకే అతి పెద్ద మురికి వాడగా ప్రాచుర్యం పొందిన అడ్డగుట్ట ప్రాంతం గత తొమ్మిదేళ్ళలో కొత్త రూపాన్ని ఏర్పరుచుకుందని డిప్యూటీ స్పీకర్, సికింద్రాబాద్ బీ ఆర్ ఎస్ అభ్యర్ధి తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. తన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా గురువారం అడ్డగుట్టలో విస్తృతంగా పర్యటించారు. కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్, నేతల అధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు అడ్డగుట్ట ప్రాంతంలో ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు. వివిధ బస్తీల్లో స్థానికులు బ్రహ్మరధం పట్టి పద్మారావు ను తిరిగి గెలిపించు కుంటామ ని హామీ ఇచ్చారు. అడ్డగుట్ట లోని ఆజాద్ చంద్రశేఖర్ నగర్, బీ సెక్షన్, లోహియా నగర్, నందనగర్ నగర్, అడ్డగుట్ట తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ పాదయాత్ర సాగింది. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలు, కళా సంస్కృతిక బృందాలు ముందు సాగుతోండగా, పద్మారావు గౌడ్ ఎన్నిక ప్రచార పాద యాత్ర కొనసాగింది. కార్పొరేటర్లు రాసురి సునీత రమేష్, సామల హేమ, బీ ఆర్ ఎస్ యువ నాయకులు కిషోర్ కుమార్, రామేశ్వర్ గౌడ్, కిరణ్ కుమార్, త్రినేత్ర గౌడ్, నేతలు లింగాని శ్రీనివాస్, కంది నారాయణ, కరాటే రాజు తదితరులతో పాటు అడ్డగుట్ట డివిజన్ కు చెందిన నేతలందరూ పాల్గొన్నారు. వివిధ బస్తీల స్థానిక నేతలు పద్మారావు గౌడ్ ను సత్కరించి, తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా కెసిఆర్, సికింద్రాబాద్ ఎం ఎల్ ఏ గా తాము హట్రిక్ సాధించడం ఖాయమని అన్నారు. తొమ్మిదేళ్ళ కాలంలో చేపట్టిన పనులను వివరించి, అవి కొనసాగేందుకు తమకే ఓటు వేయాలని పద్మారావు గౌడ్ కోరారు.

## మున్నూరు కాపు పటేల్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నిజామాబాద్ జిల్లా: వాయిస్ టూడే న్యూస్. యెనిమిది వార్షికోత్సవ వేడుకలు సందర్భంగ దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా లక్కోర గ్రామంలో గల మున్నూరు కాపు పటేల్ యూత్ ఆధ్వర్యంలో గురువారం నాడు బారి యెత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నదాతలు, భక్తులు, మున్నూరు కాపు సంఘాల వరు బారి విరాళాలు సమకూర్చరు.మరియు భక్తులు, బజాన సంఘంలు ఈ పూజా కార్యక్రమాలు పాల్గొని బజాన నిర్వహించారు. అదేవిధంగ రేపు ఉదయం జరగబోయే కుంకుమ పూజకు కూడ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని యూత్ సభ్యులు పిలుపునిచ్చారు.





## ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి : శంభీపూర్ క్రిష్ణ..

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : బీఅర్ఎస్ నేత, కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ని నియోజకవర్గ పరిధిలోని ప్రజలు ఈరోజు శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. వారు వెంటనే సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎటువంటి సమస్యలు ఉన్నతన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారంలో ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## మరాఠాలకు గోషామహల్ బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలి



కాచిగడ, అక్టోబర్ 19 (వాయిస్ టూడే) అసెంబ్లీ ఎన్నకల్లో మరాఠాలకు గోషామహల్ బీఆర్ఎస్ టికెట్ కేటాయించాలని భవసార్ క్షత్రియ రంగ్రేజ్ సమాజ్ అధ్యక్షుడు ఉమేష్ జైతనే బీఆర్ఎస్ పార్టీ అధినేత, సీఎం కేసీఆర్ కు విజ్ఞప్తి చేశారు. గురువారం కాచిగూడ లోని భవసార్ భవన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గోషామహల్ నుంచి దిలీప్ గనాటే కు టికెట్ కేటాయించాలన్నారు. అశ్విన్ కుమార్, రాజేష్, వసంత్ కుమార్ పాల్గొన్నారు.

## జర్నలిస్టులకూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం

హైదరాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే బ్యూరో వైవి) తెలంగాణ సహా నాలుగు రాష్ట్రాల్లో త్వరలో జరిగే ఎన్నికల్లో తొలిసారిగా జర్నలిస్టులు, 12 ఇతర విభాగాల ఉద్యోగులకు ఈసీ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. ఎఫ్ సీఐ, ఎఎఐ, పీఐబీ, హెయిర్, విద్యుత్ శాఖ, రైల్వే, వైద్యరోగ్య శాఖ, హెయిర్ ఆర్టీసీ, పౌరసరాఫరాల శాఖ, బీఎస్ యన్ఎల్, వార్తల సేకరణ కోసం ఈసీ నుంచి పాస్ పొందిన జర్నలిస్టులు, ఫైర్ సిబ్బందికి కొత్తగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించారు. వీరంతా నవంబర్ 7వ తేదీలోగా ఫారం–12డి కి దరఖాస్తు చేయాలి. కాగా, కొత్తఓటర్లకు నెలాఖరు నుంచి ఓటరు గుర్తింపు కార్డుల పంపిణీ జరగనుంది. ఈఏడాది రెండు విడతలుగా ఓటర్ల జాబితా ప్రకటించారు. 2023 జనవరి నుంచి కొత్తగా 40 లక్షల దరఖాస్తులను అధికారులు పరిష్కరించారు. జనవరి1 నుంచి 27 లక్షలా 50 వేలకు పైగా ఓటరు గుర్తింపు కార్డులను ముద్రించి తపాలా శాఖ ద్వారా ఓటర్ల చిరునామాలకే పంపిచారు. ఆ తర్వాత కొత్తగా ఓటు హక్కు వచ్చిన వసంబంధించిన గుర్తింపు కార్డుల ముద్రణ కోసం ఇప్పటికే ఆర్డర్ ఇచ్చారు. మిగిలిన కార్డుల ముద్రణ పూర్తిచేసి పంపిణీ చేయనున్నారు.

## ఘనంగా తోటకూర జన్మదిన వేడుకలు

### హాజరైన మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్క ప్రభాకర్ గౌడ్



బోడుప్పల్, అక్టోబర్ 18 (వాయిస్ టుడే) : మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ జన్మదిన వేడుకలు బోడుప్పల్ లోని బొమ్మక్ గంగయ్య ఫంక్షన్ హాల్ లో గురువారం ఘనంగా జరగగా ఈ పుట్టినరోజు వేడుకలకు మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నక్కా ప్రభాకర్ గౌడ్ లు హాజరై తోటకూర వజ్రేష్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు తోటకూర అజయ్, బోడుప్పల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని తోటకూర వజ్రేష్ యాదవ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## దసరా పండుగ సందర్భంగా స్వంత ఊర్లకు వెళ్లే ప్రజలకు మేడిపల్లి పోలీసు వారి మనవి



మేడిపల్లి, అక్టోబర్ 19 (వాయిస్ టుడే) : దసరా పండుగ సందర్భంగా ప్రజలు ఇంటికి తాళాలు వేసి వారి యొక్క స్వంత గ్రామాలకు వెళ్తుంటారు.. స్కూళ్లకు సెలవులు ఉన్నందువల్ల తల్లిదండ్రులు, పిల్లలు, కుటుంబ సభ్యులు కలసి విహారయాత్రలకు వెళ్లడానికి అవకాశం ఉన్నది.. కనుక మీరు ఊరికి వెళ్లేటప్పుడు మీ ఇంట్లోని విలువైన వస్తువులను, బంగారము, డబ్బులను మీ వెంట తీసుకుని వెళ్ళగలరు, లేదా బ్యాంకు లాకర్లో దాచి వెళ్ళగలరు.. ఇంట్లో ఎవరినైనా ఉంచి వెళ్ళగలరు..

మీ ఇంటి పరిసరాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుని, మీ ఫోన్లో మీ ఇంటిని ఒక కంట కనిపెట్టండి...ఆర్టీసీ లేదా ఇతర పబ్లిక్ రవాణా మార్గాల్లో ప్రయాణించే వారు తప్పని సరిగా తమ విలువైన వస్తులను జాగ్రత్త చేసుకోగలరు. ఇట్టి సూచనలను పాటించి మీ వస్తువులను జాగ్రత్త చేసుకోండి అని మేడిపల్లి సీఐ పి. సైదులు వివరించారు.



## ఇంద్రసేనుడికి శుభాకాంక్షలు వెల్లువ

ఎల్బీనగర్, వాయిస్ టుడే: త్రిపుర రాష్ట్ర గవర్నర్ గా నియమితులైన నల్లు ఇంద్రసేనారెడ్డిని బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కోశాధికారి గాజుల స్వయం ప్రకాష్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షులు నల్లు ఇంద్రసేనారెడ్డి త్రిపుర రాష్ట్ర గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా గాజుల స్వయం ప్రకాష్ ఆధ్వర్యంలో ఇంద్రసేనారెడ్డికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గాజుల స్వయం ప్రకాష్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ అభివృద్ధి కోసం పని చేసిన కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందనడానికి నల్లు ఇంద్రసేనారెడ్డియే ఉదాహరణ అని అన్నారు. అంతకుముందు బాణాసంచా కాల్చి, మిఠాయిలను పంపిణీ చేసి సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఐకేపీ కేంద్రాన్ని పరిశీలించిన కుంభం అనిల్



(వాయిస్ టుడే, అక్టోబర్:19) కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి భూదాన్ పోచంపల్లి మండలంలోని ధర్మారెడ్డి పల్లి గ్రామంలో గల ఐకేపీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడున్న రైతులని కలిసి మాట్లాడగా గత నెల రోజులనుండి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేయకుండా ఇబ్బందులకి గురి చేస్తున్నానరని తెలియజేశారు.త్వరగా కొనుగోలు చేసే విధంగా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేస్తామని రైతులకి అనిల్ కుమార్ హామీ ఇచ్చారు.

## బతుకమ్మ సంబరాలు వేడుకల్లో పాల్గొన్న బిఎల్ఆర్





సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలకు అద్దం పట్టే విధంగా బతుకమ్మ ఉత్సవాలు హబ్సిగూడ లో అత్యంత ఘనంగా నిర్వహించారు. మహిళలు, పిల్లలు, కుటుంబ సభ్యుల తో సహా అత్యంత ఉత్సాహంతో పాల్గొన్నారు.

తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలతో మహిళలు, వారి పిల్లలు, చిన్నారులతో ఆటపాటలతో సంబరాలు చేసారు. దాండియా, బతుకమ్మ ఆటపాటల మధ్య జరిగిన ఈ బతుకమ్మ ఉత్సవ వేడుకల్లో ముఖ్య అతిధి గా హాజరైన బండారు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. ఈ బతుకమ్మ పండుగ చాలా ముఖ్యమని, ఇది కుటుంబ పండుగ అని తెలుపుతూ కెసిఆర్, బిఆర్ఎస్ పార్టీ తనకు టికెట్ కేటాయించి 45 రోజులు కావస్తుందని ఈ నెలన్నరలో తాను కెసిఆర్ సహకారంతో చాలా ఫండ్స్ తెచ్చానని, హబ్సిగూడ వాసులు ఆరోగ్యంగా ఉండాలని వంద పడకల ఆసుపత్రిని తెచ్చానని, లైబ్రరీలు తెప్పిచ్చానని, పక్కన ఇండస్ట్రీస్ స్థలాలు ఉంటే వాటిని రెసిడెన్షియల్‌గా కన్వర్ట్ చేయించానని, అలాగే పక్కనే ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలోని మూడవ, నాలుగవ ఐదవ నంబర్ క్యాంపులో నివసిస్తున్న ప్రజలకి నీరు,కరెంటు, రోడ్డు వసతులు ఇబ్బంది ఏర్పడిందంటే వాటన్నింటిని కూడా తన చేయించానని ఇప్పుడు అక్కడ నివాసం ఉంటున్న ప్రజలు సంతోషంగా ఉన్నారని అలాగే రామంతపూర్ చెరువు కు సంబంధించిన స్థలాల విషయమై కలెక్టర్ తో మున్సిపల్ కమిషనర్ తో మాట్లాడానని ప్రాబ్లం లేకుండా చూస్తానని అన్నారు.

ఈ బతుకమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు.



## రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ దే హ్యాట్రిక్ విజయం

- కోదాడ లో భారీ మెజారిటీతో గెలిచి గులాబీ జెండా ఎగురవేస్తాం
- ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు కోదాడ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ దిశనిర్దేశం

కోదాడ /నడిగూడెం: అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) నడిగూడెం మండల కేంద్రంలోని కొల్లుకోటయ్య ఫంక్షన్ హాల్‌లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన కోదాడ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బొల్లం మల్లయ్య యాదవ్ బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా అవలంభించాల్సిన విధి విధానాలపై, వ్యూహాలపై దిశ నిర్దేశం చేశారు.

# అక్రమాల కేరాఫ్‌గా మల్లాపూర్ డివిజన్

## కార్పొరేటర్ అండ ఉంటే చర్యలు ఉండవా?

సికింద్రాబాద్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. కూల్చివేసిన భవనాలకు కూడా లంచాలు ఇస్తే అనుమతులు ఇస్తున్నారు మన అవినీతి అధికారులు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని వార్డు కార్యాలయం వెనకాని అక్రమ నిర్మాణం జరుగుతున్న కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనక లంచాలే కారణమని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులకు లంచాలు ఇస్తే ఎంతటి అవినీతికైనా దిగజారతారని ఈ భవనం నిదర్శనంగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమ నిర్మాణం పై పత్రికల్లో కథనాలు వచ్చిన కాప్రా సర్కిల్ పరిధిలో వర్క్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహించే ఓ ఉద్యోగి ఈ అక్రమ నిర్మాణానికి అండగా నిలిచారు. ముందుగానే ఈ అక్రమ నిర్మాణదారులతో వర్క్ ఇన్స్పెక్టర్ సెటిల్మెంట్ చేసుకొని మా బంధువులంటూ బుకాయింపులకు దిగాడు. దానికి స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి హస్తము ఉండడంతో ఇంకేముంది అక్రమ నిర్మాణం పై చర్యలకు కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు వెనుకడుగు వేస్తున్నారని



స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్లో పనిచేసే ఉద్యోగి అండగా ఉండడంతో ముందుగానే టౌన్ ప్లానింగ్ అధికారులకు కావలసిన లంచాలు ఇచ్చి మచ్చిక చేసుకున్నారని ఈ భవనంకు గతంలో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించారు అయితే నిర్మాణం తర్వాత సెక్షన్ ఆఫీసర్ రామచందర్ భారీగా లంచాలు తీసుకొని అనుమతులు ఇచ్చారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

### కూల్చి వేసిన భవనానికి అనుమతులు ఇచ్చిన సెక్షన్ ఆఫీసర్

కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు సెక్షన్ ఆఫీసర్ అండదండలు పుష్కలంగా ఉన్నాయని విశేషమేమిటంటే ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన ఈ అక్రమ నిర్మాణమును గతంలో మున్సిపల్ అధికారులు కూల్చివేశారు. కూల్చివేసిన ఈ అక్రమ నిర్మాణానికి సెక్షన్ ఆఫీసర్ రామచందర్ అక్రమ మార్గంలో అనుమతులు ఇప్పించారని ప్రతిపక్ష నాయకులు ఆరోపిస్తున్నారు. దీనిపై విజిలెన్స్ అధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపిస్తే వాస్తవానికి వెలుగులోకి వస్తాయని ఇప్పుడు రెండంతస్తులకు అనుమతి తీసుకుని మూడు అంతస్తులు నిర్మిస్తున్నారని స్థానిక కార్పొరేటర్ సైతం సై అనడంతో ఇక అడ్డు అదుపు లేదన్నట్లుగా నడుస్తుంది అధికారుల తీరు. స్థానికులు ఫిర్యాదు చేసిన ప్రస్తుత ఏసీపీ గిరిరాజ్ స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇప్పటికైన చర్యలు తీసుకుంటారో లేక లంచాలు తీసుకున్నాము కదా అని మౌనం వహిస్తారో లేచి చూడాలి.



## ఎన్నికల అనంతరం బిజెపి అధికారంలోకి రావడం ఖాయం: వడ్డేపల్లి రాజేశ్వర్ రావు

కూకట్పల్లి : అక్టోబర్ 19(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఫతేనగర్ డివిజన్ పరిధిలోని లాల్ బహదూర్ శాస్త్రి నగర్ నుండి ప్రారంభమైన ఇంటింటికీ బీజేపీ భరోసా యాత్ర 66వ రోజు ఉదయం పాదయాత్రలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు పాల్గొన్నారు. గడప గడపకు తిరుగుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. మరోసారి మోడీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా ప్రతి ఒక్కరూ కష్టపడాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 65 రోజుల నుండి నియోజకవర్గవ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్నామని, ఈ పాదయాత్రలో అనేక సమస్యలు గుర్తించామని, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన కృష్ణారావు నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేసారని అన్నారు. ఫతేనగర్ డివిజన్ లో ఒక్క ప్రభుత్వ పాఠశాలలు లేకపోవడం హాస్యాస్పదమని అన్నారు. ఈసారి బీజేపీ పార్టీకి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బి అర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్



కూకట్పల్లి, అక్టోబర్ 19 (వాయిస్ టుడే) : శేరిలింగంపల్లి నియోజకవర్గం లో ఇటీవల బి అర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన మాదాపూర్ డివిజన్ కార్పొరేటర్ జగదీష్ గౌడ్ , శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ లో ఉండే నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అకొడే కిషన్ రావు ను ఆయన నివాసం లో కలిశారు,ఈ సందర్భంగా కిషన్ రావు ఆయనను శాలువా కప్పి సత్కరించారు.

## ఇఫ్లూ యూనివర్సిటీలో ఎంఏ కోర్స్ చేస్తున్న విద్యార్థినిపై లైంగిక వేధింపులు

సికింద్రాబాద్ అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంగ్లీష్ అండ్ ఫారిన్ లాంగ్వేజ్ యూనివర్సిటీలో ఎంఏ కోర్స్ చేస్తున్న విద్యార్థినిపై లైంగిక వేధింపులు జరిగాయని విద్యార్థిని ఫిర్యాదు చేసినట్లు, విద్యార్థినిపై చీకటిలో లైంగిక వేధింపులు గురికావడంతో సిసి ఫుటేజ్ చెక్ చేస్తున్నట్లు,మెడికల్ టెస్టుల కోసం హాస్పిటల్ కి తీసుకెళ్లినట్లు ఓయూ పోలీసులు తెలిపారు.

లైంగిక వేధింపులకు గురైన విద్యార్థినికి న్యాయం చేయాలని లైంగిక వేధింపులకు పాల్పడ్డ వ్యక్తిని శిక్షించాలని ఇఫ్లూ లో విద్యార్థులు ఆందోళన చేపట్టారు, ఈ విషయమై వివరాల సేకరణ గూర్చి మీడియా ప్రతినిధులు ఇఫ్లూ లోకి వెళ్లడానికి ప్రయత్నించగా మీడియాని లోపలికి అనుమతించని ఇఫ్లూ అధికారులు.

## రానున్న ఎన్నికల్లో

# గులాబీ జెండా ఎగరవేయటం ఖాయం

## బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి

బాలానగర్ : అక్టోబర్ 19(వాయిస్ టుడే) రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గెలుపు కోసం అనుసరించవలసిన విధి విధానాలను బాలానగర్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి బూత్ కమిటీ కార్యకర్తలకు క్షుణంగా వివరించారు. ఇందులో భాగంగా గురువారం బాలానగర్ డివిజన్ పరధిలోని చరబండ రాజు నగర్, రాజు కాలనీ, హరిజన బస్తీ, అంబికా కాలనీ, దాసరి బస్తీ, గౌడ బస్తీ, మందుల బస్తీ, కుమ్మరి బస్తీ మరియు బాలానగర్ ఓల్డ్ విలేజ్ కు సంబందించిన 14 బూత్ కమిటీ సభ్యులతో జరిగిన బూత్ కమిటీల సమావేశంలో స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పాల్గొని పార్టీ శ్రేణులకు దిశా నిర్దేశం నిర్దేశం చేశారు. ఈ సంమదర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ పథకాలు అమలు చేస్తున్నారని, సీఎం కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కార్పొరేటర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాలలో అభివృద్ధి సాధించిందన్నారు. బూత్ కమిటీ సభ్యులు స్థానిక నాయకుల సహకారంతో ప్రతి ఒక్కరికి క్షుణ్ణంగా బీఆర్ఎస్ ప్రభుత్వం



చేసిన అభివృద్ధి, సంక్షమా పాలలను ప్రజలకు తెలియజేయాలని తద్వారా ప్రతి బూత్ కమిటీ సభ్యుడు తనకు కేటాయించిన మెజారిటీ ఓట్లు సాధించడానికి కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో మరోసారి సీఎం కేసీఆర్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణరావు హ్యాట్రిక్ సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో అన్ని సర్వేలు బీఆర్ఎస్ అధికారంలోని వస్తుందని చెబుతున్నాయన్నారు. కూకట్పల్లి నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగురవేయడానికి కార్యకర్తలు సైనికుల వలే పనిచేయాలన్నారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చినా పార్టీ ఆదుకుంటుందన్నారు. కూకట్పల్లిలో ఎప్పుడూ లేని విధంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీర్, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బూత్ కమిటీ సభ్యులు డివిజన్ అధ్యక్షులు దర్శనం శాఖయ్య ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ ఖాజా, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందడి సుధాకర్ రెడ్డి మరియు టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ గెలిచే మొదటి నియోజకవర్గ కంటోన్మెంట్ అంటున్నరామకృష్ణ

వాయిస్ టుడే న్యూస్, సికింద్రాబాద్ కంటోన్మెంట్ ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలిచే మొదటి నియోజకవర్గం సికింద్రాబాద్ కంటోన్మెంట్ అని కంటోన్మెంట్ బోర్డు నామినేటెడ్ సభ్యుడు జే రామకృష్ణ ధీమా వ్యక్తం చేసారు.

గురువారం స్థానిక వార్డ్ – 5 నందు నల్ల పోచమ్మ దేవస్థానం, దుర్గయ్య గార్డెన్స్, మహాత్మా గాంధీ నగర్ పరిధిలో రామకృష్ణపాదయాత్ర చేసారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర ప్రభుత్వం గత 4½ ఏళ్ళుగా కంటోన్మెంట్ పట్ల వ్యవహరించిన తీరు, నిర్లక్ష్యం తోపాటు ఇదే సమయంలో కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో కంటోన్మెంట్ లో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల వివరాలు గురించి కరపత్రాలు ప్రజలకు అందించారు.

ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ... ఏం పని చేసినందుకు బిఆర్ఎస్ కి ఓటు వెయ్యాలో ఇక్కడి ప్రజలకు అధికార పార్టీ నాయకులకు సవాల్ విసిరారు. నీళ్ళు ఇవ్వలేని, రోడ్లు వెయ్యలేని, కనీస బకాయిలు సాధించలేని వాళ్ళు ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడగడానికి వస్తారని విమర్శించారు.



# ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ఎమ్మెల్యే

## బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే నిజాంపేట్ అభివృధి ఎమ్మెల్యే కే పి వివేకానంద్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ రాజీవ్ గృహకల్ప లో ఈరోజు ఎమ్మెల్యే కే పీ వివేకానంద, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, %చీవీజ% బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, ప్రజాప్రతినిధులతో కలిసి స్థానిక కార్పొరేటర్ ఆవుల ప్రసన్న జగదీష్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులు మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో మన కుత్బుల్లాపూర్ నియోజికవర్గం బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కే పీ వివేకానంద గెలుపునకు కృషి చేయగలరని కోరడం జరిగింది.



భాగంగా ఎమ్మెల్యే వివేకానంద నాయకత్వంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, మరియు మన నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ వేగంగా అభివృద్ధి చెందుతోందని, కుత్బుల్లాపూర్, మరియు నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి ఎమ్మెల్యే వివేకానంద తోనే సాధ్యం అని తెలుపుతూ ఏకగ్రీవంగా మద్దతు తెలియజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో గ్రామ పంచాయతీగా ఉన్న ఈ నిజాంపేటని మున్సిపల్ కార్పొరేషన్ గా మార్చుకొని అభివృద్ధి పథంలో రాష్ట్రంలోని ఒక ఆదర్శ మున్సిపల్ కార్పొరేషన్ గా తీర్చిదిద్దుకొని స్వచ్ఛ సర్వేక్షణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం నుంచి అవార్డు కూడా అందుకున్నం అని . ఏ ప్రభుత్వం ఏ నాయకుడు చేయని విధంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకున్నామని ముఖ్యంగా నీటి ఎద్దడిని నివారించుకున్నామని పెరుగుతున్న జనాభాని దృష్టిలో ఉంచుకొని బాచుపల్లి ఫ్లైఓవర్ నిర్మాణం పనులను చేపట్టుకున్నామని రానున్న ఎన్నికల్లో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో హ్యాట్రిక్ విజయాన్ని నమోదు చేసుకుంటామని ఇటు నియోజకవర్గంలో పాటు రాష్ట్రంలో గులాబీ జెండా ఎగురవేయడం ఖాయమని హ్యాట్రిక్ ముఖ్యమంత్రిగా కేసీఆర్ గారిని చూడ బోతున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, మహిళా అధ్యక్షురాలు సరస్వతి, ఎస్ టీ అధ్యక్షులు రవీందర్ నాయక్, యూత్ అధ్యక్షులు చందు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ మంజుల, బి సి అధ్యక్షులు సత్య ప్రసాద్, డివిజన్ కార్యదర్శి శివ, మైనారిటీ అధ్యక్షులు సాబీర్, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ ఆయా డివిజన్ అధ్యక్షులు, మరియు అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు,మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు,పార్టీ కుటుంబ సభ్యులు ,పార్టీ శ్రేణులు, ఆయా కాలనీ మరియు బస్తీ వాసులు,ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇతర పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలోకి భారీగా వలసలు

- రాబోయే ఎన్నికలలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగిరేసి హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయం
- గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే కె.పి. వివేకానంద్

కుత్బుల్లాపూర్ వాయిస్ టుడే (అక్టోబర్ 19) : నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ 26వ డివిజన్ పరిధి మధురానగర్ లో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశ కార్యక్రమంలో ఈరోజు ఎమ్మెల్యే కే.పి. వివేకానంద్, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డి ,ముఖ్య అతిధులుగా డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, బిఆర్ఎస్ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, స్థానిక డివిజన్ కార్పొరేటర్ రాఘవేంద్రరావు, ప్రజాప్రతినిధుల సమక్షంలో శ్రీ వెంకటేశ్వర సమేత అష్టలక్ష్మీ ఆలయ చైర్మెన్ బీజేపీ మున్సిపల్ వైస్ ప్రెసిడెంట్ విష్ణు వర్ధన్ మరియు వారి ఆధ్వర్యంలో టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, మరియు వారి సభ్యులు, అదే విధంగా ప్రగతి నగర్ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ప్రెసిడెంట్ రమేష్ మరియు వారి సభ్యులు, మరియు బిఆర్ఎస్ మైనారిటీ వైస్ ప్రెసిడెంట్ యం.డి సలీం ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ నగర్ ముస్లిం మైనారిటీ సోదరులు,పలువురు కాంగ్రెస్, బీజేపీ పార్టీల నుండి నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో బీఆర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేయర్, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ముఖ్య మంత్రి కెసిఆర్ సారధ్యంలో రాష్ట్ర అభివృద్ధి, అదే విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు, రాబోయే కాలంలో అమలు పరిచే సంక్షేమ అభివృద్ధి పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ లో చేరిన నాయకులకు, కార్యకర్తలకు, సంక్షేమ సంఘం సభ్యులకు అభినందనలు, మరియు శుభాకాంక్షలు తెలియజేశారు ఈ మేరకు ఎమ్మెల్యే వారికీ కండువా కప్పి పార్టీలోకి సగౌరవంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, బిఆర్ఎస్ అధ్యక్షులు ఆయా డివిజన్ అధ్యక్షులు మరియు అనుబంధ కమిటీల సభ్యులు సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు, బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, ఇతర ముఖ్యులు తదితరులు పాల్గొన్నారు.





## దొంతి సమక్షంలో టిఆర్ఎస్, బీజేపీ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిక

నర్సంపేట(వాయిస్ టుడే): ఖానాపూర్ మండలం బుధరావు పేట గ్రామం నుండి 150 కుటుంబాలు టిఆర్ఎస్ ,బీజేపీ పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి దొంతి మాధవ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు దొంతి మాధవ రెడ్డి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన జుట్టు యాకుబెల్లి, కాసాని కుమార్, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, గొల్ల లక్ష్మీనారాయణ, షేక్ ఖాసిం, కోడి శ్రీశైలం ,యుగేందర్ షేక్ యాకుబ్ , గోరేబి, షరీఫ్, ఖాసీం ,అలీమా, ముజాఫర్, సయ్యద్ ,రసూల్ సాబ్, పాషా రజియా ,సిద్ధిక్, సైదాబీ ,కబీర్దాస్, రంజాన్ బి, హైమద్ బాషా, నఫీజ్, యాకోబ్బి ,ప్రదీప్, హుస్సేన్, యాకూబ్ ,సఫియా, వజీర్, మహమ్మద్, చిన్నయాకుబ్ తదితరులు ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహా చండి యాగంలో పాల్గొన్న జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న

నర్సంపేట(వాయిస్ టుడే): ఈ రోజు పదవ వార్డు కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ స్థానిక పోచమ్మ గుడి వద్ద నిర్వహించిన మహా చండీ యాగంలో పాల్గొని ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహా అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న ఇట్టి కార్యక్రమం వార్డు లోని మహిళా బృందంచే నిర్వహించడం జరిగినది ఈ కార్యక్రమానికి నర్సంపేట పట్టణ ముఖ్య నాయకులు ప్రముఖులు ప్రతి ఒక్కరూ కూడా హాజరై అమ్మవారి ఆశీస్సులు తీసుకొని మహా అన్నదాన కార్యక్రమంలో పాలల్గొన్నరు వేద పండితులు నిశాంత్ శర్మ గారిచే నిర్వహించడం జరిగినది.



## నర్సంపేట నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసినా మళ్లీ అభివృద్ధిని ఆశీర్వదించండి

### దేశం మెచ్చే అద్భుతమైన మేనిఫెస్టో మన బిఆర్ఎస్ ది: పెద్ది



నర్సంపేట(వాయిస్ టుడే): ఈ రోజు నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలోని ముఖ్య నాయకులతో నర్సంపేట నియోజక వర్గ అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి సమావేశం ఏర్పాటుచేసి మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి పనులకు, నిధులు తీసుకువచ్చాను అభివృద్ధిపై చర్చకు రమ్మంటే ప్రతిపక్ష నాయకులు పక్క నియోజకవర్గాలకు పారిపోయారు. నియోజవర్గ అభివృద్ధిని పది సంవత్సరాలు అడ్డుకున్న నాయకులు మళ్లీ నాపై పోటీచేస్తున్నారు. ఇద్దరు కాంట్రాక్టు నాయకులు ఎన్నికలు రాగానే ఒక్కటై కుట్రలు చేస్తున్నారు. పట్టణ ప్రజలకు విద్య, వైద్య, జిల్లా హాస్పిటల్, మెడికల్ కళాశాల, కుల సంఘాల భవనాలు, అధునాతన మార్కెట్, ఆడిటోరియం, డియాగ్నోస్టిక్ హబ్, హెల్త్ సబ్ సెంటర్, పన్నెండు కిలోమీటర్ల డివైడర్, సెంటర్ లైటింగ్, జంక్షన్ల అభివృద్ధి లాంటి అనేక మౌలిక సదుపాయాలు కల్పించాము. పాత నాయకుల, రోత మాటలు, అబద్ధపు ప్రచారాలను ప్రజలు ఎన్నటికీ నమ్మరు విజన్, విలువలు లేని, స్థిరత్వం లేని నాయకులతో అభివృద్ధి జరగదు ప్రజలే వాళ్లకు బుద్ధి చెపుతారు నియోజక వర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి జరగాలంటే మళ్లీ నన్ను ఆశీర్వదించాలని మిమ్మల్ని వేడుకుంటున్నాను అని అన్నారు.

## కార్యకర్తలు ప్రజలు ఆందోళన చెందొద్దు



వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో: జయశంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలో రాహుల్ గాంధీ చేపట్టిన నిరుద్యోగ బైక్ ర్యాలీలో బైక్ స్కిడ్ ఐ కింద పడిపోవడంతో స్వల్ప గాయాలయ్యాయి వెంటనే హాస్పిటల్ లో చేర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కొండా సురేఖ మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజలు ఎవరు కూడా అధైర్య పడవద్దని ఈరోజు నాకు జరిగిన ఇన్సిడెంట్ చాలా చిన్నది నేను బాగానే ఉన్నాను. చిన్న చిన్న దెబ్బలు తగలడం వలన ఈరోజు విశ్రాంతి తీసుకుని రేపటి నుంచి ఎప్పటిలాగానే ప్రజలలో తిరగడం జరుగుతుంది నాకేదో అయ్యిందని ప్రచారం జరిగిన ఎవరు కూడా నమ్మవద్దని బాగానే ఉన్నాను స్కానింగ్ లో కూడా ఇలాంటి ప్రాబ్లం లేదు అని తేలింది ఈరోజు సాయంత్రం ఇంటికి వెళ్లడం జరుగుతుంది. ఒకటి రెండు రోజులు విశ్రాంతి తీసుకొని మళ్లీ ప్రచార కార్యక్రమాలలో పాల్గొనడం జరుగుతుంది మీరందరూ కూడా మీ యొక్క డివిజన్లో కాంగ్రెస్ పార్టీ గ్యారెంటీ స్కీమ్ ల గురించి మరియు కాంగ్రెస్ పార్టీ చేసే కార్యక్రమాల గురించి ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు ప్రతి ఒక్కరు పనిచేయలని కొండా సురేఖ కోరడం జరిగింది.

# ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత మెగా వైద్య శిబిరం

## చింతమల్ల రంగయ్య సిపిఎం జిల్లా కార్యదర్శి వరంగల్




వాయిస్ టుడే వరంగల్: లక్ష్మీపురం సిపిఎం కాలనీ నందు మాధవ హాస్పిటల్ లయన్స్ క్లబ్ ఇరువురి ఆధ్వర్యంలో ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు మాధవ హాస్పిటల్ డాక్టర్ రాజగోపాల్ బృందం మరియు లయన్స్ క్లబ్ బృందం నిరుపేద కుటుంబాలకు మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో హెల్త్ క్యాంపులు నిర్వహించడం మెగా హెల్త్ క్యాంప్ కి ముఖ్యఅతిథిగా సిపిఎం జిల్లా కార్యదర్శి చింతమల రంగయ్య హాజరై మాట్లాడుతూ డాక్టర్ రాజగోపాల్ సాధారణ మధ్యతరగతి కుటుంబంలో జన్మించి విద్యార్థి దశలోనే విద్యార్థి ఉద్యమాలు చేసి యూత్ ఐకాన్ అయినటువంటి చేగువేరాను ఆదర్శంగా తీసుకొని వారి ఆశయాలను ముందుకు తీసుకుపోయే విధంగా వైద్య విద్యను అభ్యసించి శ్రామిక వర్గానికి ఉచితంగా వైద్యం అందించాలని లక్ష్యంతో వారి సేవలు ఉన్నాయని నిజంగా ఈరోజులలో విద్యా వైద్యం అనేది కార్పొరేట్ స్థాయిలో ముందుకు పోతుందని వైద్యాన్ని చేయించుకోలేక నిరుపేదలో అనేకమంది తమ ప్రాణాలను కోల్పోతున్నటువంటి సమయంలో వారికి చేయూతను అందించే విధంగా శంభునిపేట ప్రాంతంలో హాస్పిటల్ నిర్మించి నిరుపేద కుటుంబాలకు వైద్యాన్ని అందిస్తూ దానితోపాటు ఉచితంగా మెగా క్యాంపులు నిర్వహిస్తున్నారని కొనియాడారు లయన్స్ క్లబ్ రీజియన్ చైర్ పర్సన్ కే సుభాష్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ మరియు డాక్టర్ రాజ్ గోపాల్ గారి సారథ్యంలో అనేక నిరుపేద కాలనీలో ఉచిత మెగా హెల్త్ క్యాంపెయిన్ నిర్వహిస్తూ పేద మధ్యతరగతి కుటుంబాలకు మందుల పంపిణీ చేయడం జరిగింది. దానికి పూర్తిస్థాయిలో డాక్టర్ గారి యొక్క బృందం సహకరించడం జరిగింది.

వారి సహకారంతో రాబోవు రోజులలో అనేక చోట్ల ఇలాంటి కార్యక్రమాలు ఎన్నో నిర్వహించాలని డాక్టర్ రాజగోపాల్ ఆకారపు చేసే సేవలను ప్రజలు గుర్తించాలని కొనియాడారు. అదేవిధంగా సిపిఎం రంగశాయిపేట ఏరియా కార్యదర్శి ఎం సాగర్ మాట్లాడుతూ అమాయకపు ప్రజల ఆరోగ్యాలను ఆసరా చేసుకుని సంపాదనే లక్ష్యంగా కాకుండా కష్టజీవుల యొక్క ఆరోగ్యాల పట్ల ఇటువంటి శ్రద్ధతో ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పేద ప్రజలకు వైద్యాన్ని అందిస్తున్న డాక్టర్ గారి యొక్క సేవలు అద్భుతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సాయి లక్ష్మి , డాక్టర్ సంజీవ, లయన్స్ క్లబ్ కార్యదర్శి ఎండి యాకూబ్ పాషా, లయన్స్ క్లబ్ కోశాధికారి కందికొండ కుమారస్వామి, లయన్స్ క్లబ్ మెంబర్స్ సత్యనారాయణ, జగన్నాథం, కృష్ణ వల్పదాసు ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మసిస్టులు అదేవిధంగా సిపిఎం రంగశాయిపేట ఏరియా కమిటీ సభ్యులు డివైఎఫ్ఐ వరంగల్ జిల్లా కార్యదర్శి ధర్మారపు సాంబమూర్తి, ఐద్వా ఏరియా కార్యదర్శి సిపిఎం ఏరియా కమిటీ సభ్యులు మాలోతు ప్రత్యూష మరియు శాఖ కార్యదర్శులు, శాఖ సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.



## అర్బన్ ఫామిలీ వెల్ఫేర్ సెంటర్‌ను విసిట్ చేసిన వర్ధనపేట్ డిప్యూటీ డీ.ఎం.అండ్ హెచ్.ఓ.డాక్టర్.ఎన్.గోపాల్ రావు

### గర్భిణీ స్త్రీలకు పరీక్షలు చేసిన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ యశస్వినీ

వాయిస్ టుడే వరంగల్ ఎంజీఎం: వర్ధనపేట్ డిప్యూటీ డీ.ఎం.అండ్ హెచ్.ఓ.డాక్టర్.ఎన్.గోపాల్ రావు గర్భిణీ స్త్రీలకు పరీక్షలు మరియు తగు సలహాలు సూచనలు , రక్తపరీక్షలు , ఆరోగ్య సలహాలు మందుల పంపిణీ చేయడం జరిగిందని సంపూర్ణ పోషకాహారం ప్రాధాన్యత కాన్పుల కాన్పుల మధ్య వ్యవధి కోసం తాత్కాలిక పద్ధతులైన నిరోధ్ పిల్స్ ఇంజెక్షన్ గాని ఉపయోగించుకోవాలని తద్వారా తల్లి పిల్లల ఆరోగ్యం మెరుగుపడి ఆరోగ్యంగా మానసికంగా ఆర్థిక పరంగా ఎదుగుదలకు తోడ్పడుతుందని కుటుంబ సంక్షేమ కార్యక్రమంలో ఈ విధంగా మాతా శిశు సంరక్షణ చేయడం జరిగుతుందని ఎం.జీ.ఎం.హాస్పిటల్ అర్బన్ ఫామిలీ వెల్ఫేర్ సెంటర్ సిబ్బందితో సకాల పరీక్షలు వారు తెలిపిన ఆరోగ్య అవగాహనను పాటించాలని అనుబంధ పోషకాహారంను సంబంధిత అంగన్వాడీ కార్యకర్తల నుండి తీసుకోవాలని కిట్స్ , గర్భిణీ స్త్రీలకు అందించడం జరిగిందని లక్షణాలు ఉన్న వారిని తదుపరి పరీక్షల కోసం సి.కే.ఎం. హాస్పిటల్ వరంగల్ కు పంపడం జరిగిందని కాన్పు కోసం సేవలను ఉపయోగించుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్.వీ.రమాదేవి , స్టాఫ్ నర్స్ భాగ్యలక్ష్మి , ఆశాకార్యకర్తలు సంధ్యా పాల్గొన్నారు..

## ఎర్రబెల్లి ప్రదీప్ రావు బహిరంగంగా క్షమాపణ చెప్పాలి

### అరగంటి నాగరాజు గౌడ్ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఉపాధ్యక్షులు తెలంగాణ ఆల్ యూనివర్సిటీల ఇంఛార్జి



వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో: కేయూ నాగరాజు మాట్లాడుతూ... నిన్నటి రోజున ఒక టీవీ చానల్ ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పైన ప్రదీప్ రావు అగ్రవర్ణ అహంకార బుద్ధితోనే పరుష పదజాలాన్ని వాడి ఇష్టం వచ్చినట్టుగా తిట్టడాన్ని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం పూర్తిగా ఖండిస్తూ ఉంది బీసీల ఎదుగుదలను ఓర్చుకోలేక బీసీ అభ్యర్థిగా ఉన్నటువంటి నన్నప్పునేని నరేందర్ కి బీసీల అండదండలు ఉన్నాయని చెప్పి ప్రదీప్ రావు ఓడిపోతానని భయం పట్టుకొని తన యొక్క సహనాన్ని కోల్పోయి ఇష్టం వచ్చినట్టుగా మాట్లాడడం జరిగింది అన్నారు దాన్ని పూర్తిగా ఖండిస్తూ ప్రదీప్ రావు వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తా ఉంది లేనిపక్షంలో బీసీల సత్తా ఏందో బీసీల దమ్మెందో బీసీల పౌరుషమేంటో జరగబోయేటటువంటి ఎన్నికల్లో చూపిస్తామని హెచ్చరించడం జరిగింది తూర్పు నియోజకవర్గంలో మీరు చేసేటటువంటి అభివృద్ధి కార్యక్రమాలు ఏమిటో మీరు చెప్పుకొని ప్రచారం చేసుకోవాలి గాని మీరు ఒక బీసీ బిడ్డ నన్నపునేని నరేంద్ర అన్న తాను చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలను ఎన్టీవీ సమక్షంలో మాట్లాడుతుంటే మధ్యలో దూరి దురుసు ప్రవర్తన తోని నోటి దురుసుతోని తన ఇష్టానుసారంగా మాట్లాడడానికి రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం ఖండిస్తుంది క్షమాపణ చెప్పకపోతే బీసీల మంత రాబోయే ఎన్నికల్లో రాజకీయంగా సమాధి కడతామని చెప్పి హెచ్చరించడం జరిగింది ఈ తూర్పు నియోజకవర్గం బీసీల అడ్డని దాన్ని ఎవరు కూడా మార్చలేరని బీసీల సత్తా బీసీలు నిరూపిస్తారని బీసీ లో ఉన్నటువంటి సబండ వర్గాలు నన్నపనేని నరేందర్ అన్నకు అండగా నిలుస్తారని బీసీలతో పెట్టుకుంటే ఎవరినైనా రాజకీయంగా భూస్థాపితం చేస్తామని మండిపడడం జరిగింది ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటీ బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుధాగాని మధు గౌడ్, శ్రీకాంత్, సతీష్ ,ప్రణీత్ ,సురేష్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో : వరంగల్ అబ్బనీకుంట ప్రాంతానికి చెందిన ఉద్యకారుడు,ఉద్యమకాలం నుండి కేసీఆర్ వీరాభిమాని అయిన ఇప్పకాయల రాజుకుమార్ ఇటీవల గుండెపోటుతో మరణించంగా నేడు నివాసానికి వెళ్లి రాజుకుమార్ కి నివాళు లర్పించి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపి ఆర్థికసాయం అందచేసిన ఎమ్మెల్యే నన్నపునేనీ నరేందర్ ఎమ్మెల్యే వెంట కార్పొరేటర్ చింతాకుల అనిల్,మాజీ కార్పొరేటర్ కుందారపు రాజేందర్,డివిజన్ అధ్యక్షులు గడ్డమీది రాజేష్,రాంకి యాదవ్,ఆవుల రమేష్,మార్గం కిషోర్,గడ్డమీది సుధాకర్,గుల్లపెల్లి సుధాకర్ నరిశెట్టి రాజు,రాహుల్ ఆంటోనీ,యకంబారం,పల్లెపు శ్రీకాంత్,బిలాల్,అంకిష్ తదితరులు వున్నారు



## దసరా ఉత్సవ ఏర్పాట్లను సమీక్షించిన పోలీస్ అధికారులు

వరంగల్ ( వాయిస్ టుడే) ఉర్సు దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఉర్సు రంగలీలా మైదానం లో ఈ నెల 22,23 తేదిలలో జరిగే సద్దుల బతుకమ్మ దసరా ఉత్సవాల ఏర్పాట్లు బందో బస్తు పర్యవేక్షణ గురించి గురువారం నాడు సెంట్రల్ జోన్ డిసిపి యం.ఏ. బారి వరంగల్ ఏసీపీ బోనాల కిషన్, మిల్స్ కాలనీ సీఐ.టీ సురేష్, ట్రాఫిక్ సీఐ పి వెంకన్న,ఎస్ ఐ లు రంగా లీలా మైదానన్ని సందర్శించారు. ఉత్సవాల సందర్భంగా ప్రజలు ఇబ్బందులకు గురికాకుండా ట్రాఫిక్ పాయింట్లు డైవ వర్షన్, వి ఐ ల సిటింగ్, బతుకమ్మ నిమజ్జనంలో అవంతరాలు జరగకుండా మొదలగు ఏర్పాట్లు చేయుటకు డీసీపీ సమీక్ష చేయడం జరిగింది. ఉత్సవాలు ప్రశాంతంగా జరిగేందుకు తాగిన బందోబస్త్ ఏర్పాట్లు వారు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో దసరా ఉత్సహ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు సభ్యులు అందరూ పాల్గొన్నారు.

## శివశక్తి గోశాల ఆధ్వర్యంలో గో పంపిణీ కార్యక్రమం



రాయపర్తి( వాయిస్ టుడే) మండలం లోని పోతి రెడ్డి పల్లె గ్రామపంచాయతీ పరిధిలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ గౌరవ అధ్యక్షులు మహేష్ అగర్వాల్ ఆధ్వర్యంలో గురువారం నాడు 10మంది రైతులకు 20 లేగదూడలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రైతులు గోవులను పెంచడం వలన వాటి నుంచి వచ్చే మూత్రం ద్వారా సేంద్రీయ పద్ధతిలో పంటలు పండించి అధిక దిగుబడి పొందవచ్చు అదేవిధంగా భూసారం పెరుగుతుంది మరియు గోవులను పూజిస్తే సర్వ దేవతలను పూజించినట్లు అని పిలుపునిచ్చారు. రైతులు గోవులను పెంచే విధానం లో చూపిస్తున్న ఆదరణ బట్టి గోవులను తీసుకోవడానికి ముందుకు వస్తున్నా ఈ విధానాన్ని బట్టి తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ రైతులకు కృతజ్ఞతలు తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కిరణ్ మరియు గ్రామ సర్పంచ్ భాస్కర్ మరియు గోశాల ప్రతినిధులు మాంజా భాస్కర్ మరియు గ్రామ రైతులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## బతుకమ్మ, దసరా ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



వాయిస్ టుడే వరంగల్ జిల్లా బ్యూరో : ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ... కాశిబుగ్గ దసరా ఉత్సవ కమిటీ ఉత్సవాల కోసం పడ్డ శ్రమ అనిర్వచనీయమైనదని గతంలో ఓసిటీలో బతుకమ్మ వేడుకలు జరిగేవని ఓసిటీలో బతుకమ్మ వేడుకలు జరగాలి అంటే అక్కడ వారి అనుమతులు తీసుకోవాల్సి వచ్చేదని ప్రతి ఏటా వచ్చే ఏడాది ఇక్కడ ఉత్సవాలు జరపము అని రాసి ఇవ్వాల్సి వచ్చేదని 2021 సంవత్సరంలో అక్కడి వాళ్ళని స్వయంగా తానే ఉత్తరం రాసి ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమస్యకి శాశ్వత పరిష్కారం చూపి పండుగను స్వేచ్ఛగా ఆడపడుచులు అందరూ సంతోషంగా జరుపుకోవాలని తన వ్యక్తిగతంగా 40లక్షల రూపాయలు వెచ్చించి 15రోజుల్లో మొరంతో ఈ ప్రాంతమంతా నింపి బతుకమ్మ దసరా పండుగను జరుపుకునే విదంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ ప్రాంత అక్క చెల్లెళ్లకు,ప్రజలకు ఈ స్థలం పెద్ద ఆస్తి అని 27కోట్లతో చిన్న వడ్డేపల్లి బండ్ అభివృద్ధి జరుగుతుందని బండ్ సుందరికరించి,పిల్లలకు ఆటస్థలంగా ఈ స్థలం ఉపయోగపడుతుందన్నారు. 36 ఏండ్ల నుండి దసర ఉత్సవ కమిటీ పోరాటం ఎనలేనిది వారు అహర్నిశలు శ్రమించారని తాను వారి వెంట ఉండి సహకారం అందించానన్నారు. భవిష్యత్ లో ఈ బతుకమ్మ ప్రాంగణాన్ని పెద్ద ఆస్తి గా ఈ ప్రాంత ప్రజలకు నిలబెడతానన్నారు. నియోజకవర్గ ఆడపడుచులంతా బతుకమ్మ, దసరా పండుగ సంతోషంగా జరుపుకోవాలని పండుగకు పెద్ద ఎత్తున ఏర్పాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ముందస్తు బతుకమ్మ దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు,దసరా ఉత్సవ కమిటీ,ముఖ్య నాయకులు హాజరయ్యారు.

# పాలకుర్తి ప్రజలు మంత్రి దయాకర్‌రావుకు రిటైర్మెంట్ ఇవ్వాలి

## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఝాన్సీరెడ్డి



తొర్రూర్( వాయిస్ టుడే): పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఎర్రబెల్లి దయాకర్ రావుకు ఓట్ల ద్వారా రిటైర్మెంట్ ఇవ్వాలని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ హనుమాన్ల ఝాన్సీ రెడ్డి అన్నారు గురువారం మండలంలోని మాటేడు, చర్లపాలెం గ్రామలలో గడపగడపకు కాంగ్రెస్ పల్లె పల్లెకు ఝాన్సీ అమ్మ కార్యక్రమంలో భాగంగా మాటేడు గ్రామంలో బతుకమ్మలు బోనాలతో ఆమెకు ఘనంగా స్వాగతం పలికారు. గ్రామంలో ప్రతిష్టించిన దుర్గామాత కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేటీఆర్ కెసిఆర్ ఖజానా నింపుకుంటే పాలకుర్తిలో ఆలయంలో ప్రత్యేక పూజలు మరియు వేణుగపాలస్వామి ఆలయంలో శివాలయంలో పూజలు నిర్వహించి అనంతరం గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మాట్లాడుతూ గత ఎన్నికల్లో దయాకర్ రావు ఇది ఒక్కసారి గెలిపించండి మళ్ళీ ఇంకోసారి ఓట్లు అడగనని ఓట్లు వేయించుకొని పబ్బం గడిపాడని 9 సంవత్సరాల టిఆర్ఎస్ పాలనలో చేసింది ఏమీ లేదని కాళేశ్వరం ప్రాజెక్టు పేరు మీద లక్ష కోట్ల అవినీతి కేసీఆర్ కుటుంబం పాల్పడ్డారని, పాలకుర్తిలో దగా దయాకర్ రావు మిషన్ భగీరథ పేరుతో నాణ్యతలేని పనులు చేసి వేల కోట్ల రూపాయలు తన ఖజానాలో వేసుకున్నాడని వారి కుటుంబాలు దోచుకొని దాచుకోవడమే సరిపోయిందని ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు రాష్ట్రంలో కేడీని, పాలకుర్తిలో ఈ దొంగని తరిమికొట్టేందుకు పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు సిద్ధంగా ఉండాలన్నారు.రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బూత్ స్థాయి నుండి ఒక సైనికుని వలే పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హామ్య నాయక్,మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, పీసీసీ మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వెంగల్ రావు , మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ప్రశాంతి, అమ్మపురం గ్రామ ఎంపీటీసీ సభ్యులు, రాష్ట్ర ఎంపీటీసీల పోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ముద్దం విక్రమ్ రెడ్డి,తొర్రూరు పట్టణ అధ్యక్షులు సోమ రాజశేఖర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, ఉపాధ్యక్షులు రమేష్, యాకయ్య, రాజేందర్, ఇస్తారి, నరసింహారెడ్డి, బొల్లం రాములు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్, మధు,రాంబాబు, లింగస్వామి, కొమరయ్య ,తదితరులు పాల్గొన్నారు.



## అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

వాయిస్ టుడే వరంగల్ క్రైమ్: వరంగల్ మిల్స్ కాలనీ పరిధిలో అక్రమంగా తరలిస్తున్న సుమారు రెండు లక్షల ముప్పై రెండు వేల రూపాయల విలువైన 84 మద్యం బాటిళ్లతో పాటు మద్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని కూడా పోలీసులు స్వాధీనం చేసుకొని ఒక వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సంఘటన సంబంధించి సెంట్రల్ జోన్ డీసీపీ అబ్దుల్ బారి వివరాలను వెల్లడిస్తూ, గత అర్ధ రాత్రి ఉర్సు గుట్ట ప్రాంతంలో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద మీల్స్ కాలనీ వాహన తనిఖీలు నిర్వహిస్తున్న వేళ టీఎస్.04 ఎఫ్ జీ 6309 నెంబర్ గల కారులో పోలీసులు తనిఖీ చేశారు. కారులో భారీగా మద్యం సీసాలను గుర్తించిన పోలీసులు కారును నడుపుతున్న ఖమ్మం జిల్లాకు చెందిన మొలగుండ్ల పార్థసారథి అనే వ్యక్తిని పోలీసులు విచారించిగా మద్యం సీసాలకు సంబంధించి సరైన కారణాలు నిందితుడు తెలపకపోవడంతో మీల్స్ కాలనీ పోలీసులు కారులో అక్రమంగా మద్యం సీసాలను తరలిస్తున్న వ్యక్తితో పాటు, భారీ స్థాయిలో మద్యం సీసాలను విక్రయించినందుకు మద్యం వ్యాపారిపై కూడా పోలీసులు కేసు నమోదు చేశారు. తనిఖీల్లో మద్యం సీసాలను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన మీల్స్ కాలనీ ఇన్స్ స్పెక్టర్ సురేష్, ఎస్. ఐ డి. రాజు, వెంకన్న, ఇంతేజార్ గంజ్ ఎస్. ఐ నవీన్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బందిని డీసీపీ అభినందించారు.



## ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశ్వనాథన్ మహారాజా ఆధ్వర్యంలో

ముస్తాబాద్ అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలో ఈ సందర్భంగా మాట్లాడుతూ 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో ధర్మ సమాజ్ పార్టీ 93% బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ప్రజల తరపున రాజన్న సిరిసిల్ల జిల్లా అసెంబ్లీ నియోజక వర్గం నుండి పోటీలో నిలుస్తున్నదని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విశారదన్ మహారాజ్ మీడియాతో తెలిపారు! నిరుపేద సామాన్య కుటుంబాల్లో నుంచి వచ్చిన వ్యక్తులను ఈ ఎన్నికల యుద్ధబరిలో ధర్మ సమాజ్ పార్టీ తరపున అగ్రకుల రాజకీయాలను ఢీకొట్టడానికి అణగారిన కులాల అభ్యర్థిని సిరిసిల్ల నియోజకవర్గం నుండి కేసు గాని పరమేశ్వరి ని బరిలో నిలుపుతున్నామని ప్రకటించారు! నియోజకవర్గం లోని ప్రజలంతా ఆలోచించి ఓటుని అమ్ముకోకుండా ఆత్మగౌరవంతో ఆలోచించి గెలిపించాలని కోరారు! ఈ కార్యక్రమంలో పోటీలో నిలుస్తున్న అభ్యర్థి కేసు గాని పరమేశ్వరి , DSP% జిల్లా కమిటీ నాయకులు ఉల్లేందుల అరుణ్ మహారాజ్, ముస్తాబాద్ మండల బాధ్యులు జిల్లెల్ల మహేష్ మహారాజ్, ఆంజనేయులు మహారాజ్ , భాస్కర్ మహారాజ్, కరుణాకర్ మహారాజ్ పాల్గొన్నారు.

## బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా విరాళాలు అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి



ఇల్లంతకుంట అక్టోబర్ 19(వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల ఆరెపల్లి, సోమారంపేట, సిరికొండ, పెద్దలింగపూర్ గ్రామాలలో శ్రీ కనక దుర్గా దేవి అమ్మవార్ల పూజ సామాగ్రికి ఇరవై వేల ఐదు వందల యాభై ఐదు (20555/-) రూ.ఎ విరాళాలు బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా గురువారం రోజున బెంద్రం తిరుపతి రెడ్డి (బిజెపి) అందజేశారు.ఇల్లంతకుంట మండలంలోనీ పెద్దలింగపూర్ గ్రామంలోని శ్రీ దుర్గా దేవి శర్నానవరాత్రోత్సవాల మండపాల నిర్వాహకులకు పూజ సామాగ్రికి ఐదు వేల ఐదు వందల యాభై ఐదు (5555/-) రూపాయల విరాళం అందించి, సిరికొండ గ్రామంలో శ్రీ దుర్గా దేవి అమ్మవారి మండపాల నిర్వాహలకు పూజ ఐదు వేల యాభై ఐదు (5055/-) రూపాయల విరాళాలం అందించి,అరేపెల్లి గ్రామంలోని అమ్మవారి మండపాల నిర్వాహలకు పూజ సామాగ్రికై ఐదువేల యాభై ఐదు (5055/-) రూపాయల విరాళం అందించి, సోమారంపేట గ్రామంలో అమ్మవారి మండపాల నిర్వహులకు పూజ సామాగ్రి కొరకై బి.టి.ఆర్ ఫౌండేషన్ ద్వారా విరాళాలు అందజేసిన బెంద్రం తిరుపతి రెడ్డి,ఈ సేవా విరాళాలలో దండవేణి.రజినీకాంత్, కదర.నిఖిల్ రెడ్డి, కేతిరెడ్డి.రమేష్.రెడ్డి, మతిరెడ్డి.కి రణ్ రెడ్డి,కదర రాజు, సంతోష్ రెడ్డి,భవాని భక్తులు పాలుగోన్నారు.



## గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించినా ఎమ్మెల్యే చల్లా...

పరకాల (వాయిస్ టుడే)తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు చూసి పార్టీలో చేరుతున్నారని పరకాల శాసన సభ్యులు చల్లా ధర్మారెడ్డి అన్నారు. గురువారం గీసుగొండ మండలం నందనాయక్ తండా గ్రామినికి చెందిన యువకులు గులాబీ కండువా కప్పుకున్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ బిజెపి నాయకుల మాటలు నమ్మి యువకులు ఇన్నిరోజులు మోసపోయారాణి మండిపడ్డారు.కేసీఆర్ నాయకత్వంలో పనిచేయడానికి ముందంజలో ఉంటారన్నారు. పార్టీకోసం పని చేసే ప్రతి యువకుడికి పార్టీ అండగా నిలుస్తుందన్నారు.పేద ప్రజల సంక్షేమం కోసమే ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న పథకాలు మరి ఏ ఇతర రాష్ట్రాలలో అమలు కావడం లేదన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ నాయకత్వం కోరుకుంటున్నారని అన్నారు. ప్రతి యువకుడు పార్టీకోసం సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు పార్టీలో చేరిన బాధవాత్ వెంకన్న( జిల్లా గిరిజన విద్యార్థి ప్రెసిడెంట్)భ్యుక్యా శ్రీనివాస్( కాంగ్రెస్ పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు)భూక్యా సుమన్(కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్) అజ్మీరా వీరన్న, అజ్మీరా శ్రీనివాస్,బానోత్ సుమన్, బాధవాత్ బాలరాజు,బనోత్ రాహుల్,తిరుపతి, శ్రీను,విజయ్. ఈ కార్యక్రమంలో జూలూరి లెనిన్ గౌడ్, భూక్యా రాజు, వీరన్న, రవీందర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఎల్‌పిలో చేరిన వివిధ పార్టీల యువకులు

### మా నినాదం బహుజనవాదం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (వాయిస్ టుడే): కామారెడ్డి జిల్లా బిబిపేట మండలంలోని తుజాల్పూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు బిఎల్పి పార్టీ సిద్ధాంతాలు నచ్చి, బి ఎల్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బి ఎల్ టి యు కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సిరిగద సిద్ధరాములు ఆధ్వర్యంలో గురువారం పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సిద్ధరాములు మాట్లాడుతూ బహుజనుల కోసమే బహుజన నినాదంతో ముందుకు వస్తున్న పార్టీ బిజెపి పార్టీ అని, బి ఎల్ టి యు ఇప్పటివరకు ప్రకటించిన 18 స్థానాల్లో తొమ్మిది స్థానాలు ఎస్సీలు, తొమ్మిది స్థానాల్లో బీసీలకు మాత్రమే స్థానాలు కల్పించారన్నారు. బహుజన్ల రాజ్య స్థాపన కోసం బి ఎల్ పి, బిఎల్టియు ల లక్షమన్నారు. బి ఎల్ పి పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ మాకు సంక్షేమ పథకాలు వద్దని, విద్యా, వైద్యం మాత్రమే కావాలని అదే లక్ష్యంతో బహుజన్ల అందరం ముందుకు వచ్చి బహుజన రాజ్య స్థాపనకై పోరాడుతామన్నారు. మేము ఆర్థికంగా స్థిరపడినప్పుడు సంక్షేమ పథకాలు మాకు ఏం అవసరమని మేము ఆర్థికంగా స్థిరపడేందుకు బి ఎల్ పి పార్టీ మాత్రమే కృషి చేస్తుందన్నారు. బి ఎల్ పి పార్టీలో చేరిన వారిలో,స్వామి, పూలి,ఉదమ్ కిరణ్, రాకేష్, అందే బాబు, పూల్లురి, రాజు, బోడ సునీల్, బాలయ్య తదితరులు చేరినారు, వీరికి బిఎల్ ఎఫ్, కామారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, సిరిగాద సిద్దిరాములు కండువా వేసి బిఎల్ పి పార్టీ లో ఆహ్వానించారు, ఈ కార్యక్రమం లో బిఎల్ ఎఫ్, రాష్ట్ర నాయకులు, వడ్ల సాయి కృష్ణ, నాయకులు, జి,రాజాశేఖర్, నాంపల్లి, చంద్ర కాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో కురువ అవుల నరేందర్



మక్తల్ అక్టోబర్ 19 (వాయిస్ టుడే): మక్తల్ నియోజకవర్గం ప్రజా శ్రేయస్సు కొరకు బీసీ ఎస్సీ ఎస్టీ బహుజన వర్గాల కోసం నేను అనగా కురువ ఆవుల నరేందర్ ఉందే కోడు నర్వ మండలం మక్తల్ నియోజకవర్గ ఇండిపెండెంట్ అభ్యర్థి బరిలో ఉన్నాడు నాకు దేవుడు దయవలన వ్యాపార పరంగా బాగున్నాను నేను ప్రజా శ్రేయస్సు కొరకు నా వంతు సేవ చేయాలని నిస్వార్థంగా పనిచేయడానికి నాకు అవకాశం కనిపించాలని కోరుచున్నాను ముఖ్యంగా నా కమ్యూనిటీ వాళ్లను హీనంగా చూస్తున్నారు ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని నా ఓటు మేమే వేసుకోవాలని నా సత్తా చాటాలని నేను బరిలో ఉండాలని గట్టిగా ఉన్నాను మక్తల్ నియోజకవర్గంలో స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలు గడిచిన కులాల వాలే నియోజకవర్గాన్ని ఏలుతున్నారు ఇక్కడ బహుజనులు 80 శాతం ఉన్న మాపై 10 శాతం ఉన్న అగ్ర కులాలు పరిపాలిస్తున్న నియోజకవర్గంలో బహుజనులు ఓటు వేసుకొని రావాల్సిన రాజకీయ లబ్ధిలు రాకుండా అగ్రకులాల వరకు మక్తల్ నియోజకవర్గ ప్రజలారా ఇప్పుడైనా మేల్కొని సామాజిక వర్గ మేల్కొని నన్ను ఆశీర్వదించాలని ప్రజలను కోరుచున్నాను మా బహుజనుల ఓట్లు వేసి గేటు దగ్గర కాపల కాశి పని అడగవలసిన పరిస్థితి ఉంది అగ్రకులాల వారు నేరుగా వెళ్లి పని చేసుకుంటున్నారు బహుజనులు మాత్రం కాపలకాయ పరిస్థితి ఏర్పడుతుంది ఇటువంటి రాజ్యం కావాలా మనం రాజ్యాధికారం కావాలా ఆలోచించాలని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కురువ ఆవుల నరేంద్ర ఆశీర్వదించవలసిందిగా కోరుచున్నాను సభాధ్యక్షులు వెంకటయ్య జిల్లా గొర్రెల సంఘ అధ్యక్షులు నాగరాజు ముసలయ్య పల్లి రాజు డాక్టర్ సాయి బాబా ఎంపిటిసి మక్తల్ మండల అధ్యక్షులు లింగం ముట్కూరు మండల అధ్యక్షులు లింగప్ప మాగనూరు మండల అధ్యక్షులు యుగేందర్ ఆశప్ప గజలప్ప ముంబై రాములు డాక్టర్ ఆంజనేయులు రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలరాజు మొదలగురు పాల్గొన్నారు.



## సద్దుల బతుకమ్మకు ఏర్పాట్లు చేయండి

### బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

వరంగల్ (వాయిస్ టుడే): గురువారం హన్మకొండ లోని కమిషనర్ క్యాంపు కార్యాలయంలో ఇంజనీరింగ్ అధికారులతో బతుకమ్మ పండుగ నిర్వహణ నేపథ్యం లో బల్దియా తరపున చేయాల్సిన ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో కమీషనర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిసారి ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ నుండి అనుమతి తీసుకోవడం జరుగితుందని, ఈసారి అసెంబ్లీ ఎన్నికలలో ఎన్నికల నియమావళి (ఎం.సి.సి) అమలులో ఉన్నందున పండుగల ఏర్పాట్ల కోసం అనుమతి నిమిత్తం హన్మకొండ, వరంగల్ జిల్లాల కలెక్టర్ల ద్వారా రెండు పర్యాయాలు 10 రోజుల క్రింద లేఖ లు రాయడం జరిగిందని, ఇప్పటి వరకు ఎలాంటి సమాచారం అందలేదని, కానీ ప్రజల సౌకర్యార్థం (అవసరాల నిమిత్తం) బల్దియా ఆధ్వర్యం లో సద్దుల బతుకమ్మ పండుగ, నిర్వహణ సందర్భం గా కనీసం మౌలిక వసతులైన పారిశుధ్యం,మంచి నీటి సౌకర్యం,లైటింగ్, చెరువుల్లో గుర్రపు డెక్క తొలగింపు, సిసి కెమెరాల ఏర్పాట్లు ఉండాలని భావించి బల్దియా వ్యాప్తం గా ప్రధాన ప్రదేశాలైన రంగ సముద్రం చెరువు, చిన్న వడ్డేపల్లి చెరువు, బెస్తం చెరువు, కాశీబుగ్గ (పద్మ నగర్), ఉర్సు దర్వాజ, శాంతి నగర్, శివ నగర్ బతుకమ్మ కుంట, బంధం చెరువు, పద్మాక్షి గుండం తదితర 14 చెరువుల్లో వసతులు ఏర్పాట్లు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఈ సందర్భంగా అయన ఆదేశించారు. ఈ సమావేశంలో సి.ఎం.హెచ్. ఓ. డా.రాజేష్, ఈ.ఈ.లు శ్రీనివాస్, సంజయ్ కుమార్, డి.ఈ.లు రవి కుమార్,రవి కిరణ్ లతో పాటు ఏ.ఈ.హాబీబుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

# డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (వాయిస్ టుడే): ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో సజావుగా నిర్వహించేలా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా రిటర్నింగ్ అధికారులు ప్రతి పోలింగ్ కేంద్రాన్ని సందర్శించి అన్ని ముందస్తు ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు. అదేవిధంగా డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలని సూచించారు. గురువారం ఎస్పీ సింధు శర్మ తో కలిసి యెల్లారెడ్డి, జుక్కల్ నియోజక వర్గాలలో డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలను పరిశీలించారు. ముందుగా ఎల్లారెడ్డి లోని జీవదాన్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలను పరిశిలించి ఇందుకోసం ఎంపిక చేసిన ఐదు గదులలో ఉన్న కిటికీలను పూర్తిగా క్లోజ్ చేయాలని అన్నారు. పోలింగ్ ముందు రోజు ఈవీఎం లు , వివి ఫ్యాట్ లు, ఎన్నికల సామాగ్రిని పోలింగ్ అధికారులకు సక్రమంగా అందించి నిర్దేశించిన వాహనాలలో నిర్దేశిత రూట్ ద్వారాపోలింగ్ కేంద్రాలకు తరలివెళ్లేలా ముందస్తు అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పోలింగ్ అయిన పిదప రిసిప్షన్ కేంద్రాలలో చెక్ లిస్ట్ ప్రకారం పోలింగ్ అధికారులతో నిర్దేశిత ఫారాలు, ఈవీఎంలు, వివి ఫ్యాట్ లు, మెటీరియల్ ను జాగ్రత్తగా తీసుకొని సరిచూసుకోవాలని, ఎటువంటి తొందరపాటు పనికిరాదని హితవు చెప్పారు. అనంతరం మద్నూర్ లో ఈవీఎం లు భద్రపరచిన గదిని, డిస్ట్రిబ్యూషన్, రిసిప్షన్ కేంద్రాలను పరిశీలించారు. మద్నూర్ తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించి ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నామినేషన్ల స్వీకరణకు పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలన్నారు. మహారాష్ట్ర -తెలంగాణ రాష్ట్ర సరిహద్దులో సలాబత్ పూర్ వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్ పోస్టు ను సందర్శించి మహారాష్ట్ర, కర్ణాటక ప్రాంతాల నుండి డబ్బు, మద్యం కట్టడికి ముమ్మర తనిఖీలు చేయాలనీ ఆదేశించారు. ఎన్నికల విధుల్లో ఉన్న అన్ని శాఖల అధికారులు యజ్ఞంలా భావించి పరస్పర సహకారంతో విధులు సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు. మాడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘన జరగకుండా ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ మను చౌదరి, ఎల్లారెడ్డి రిటర్నింగ్ అధికారి మన్నె ప్రభాకర్, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టాలి

## కొత్తగూడెం నియోజకవర్గంలో సిపిఐ గెలుపు ఖాయం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎసకె.సాబీర్ పాషా



భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే : సంక్షేమ పథకాలు అమలులో, నీళ్ళు, నిధులు, నియామకాల విషయంలో చతికలపడిన కేసీఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టి ప్రజలను చైతన్యవంతం చేయడం ద్వారా బీఆర్ స్ కు విడ్కోలు పలకాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. విద్యానగర్ కాలనీలో గురువారం జరిగిన చుంచుపల్లి మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల సంక్షేమంకోసం కాకుండా అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు, చోటామోటా నాయకులకు డబ్బులు సమకూర్చే పథకాలుగా మారాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలు అర్హులైన ఏ పేద దరిచేరలేదన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల నినాదంతో అధికారం చేపట్టిన కేసీఆర్ ప్రభుత్వం ఆ నినాదాన్ని అటకెక్కించి కుటుంబ పాలనకు తెరతీశారని విమర్శించారు. ఉద్యమ పార్టీ అని చెప్పుకుంటూనే బూర్జువా పార్టీ ముసుగుతో ప్రజా, ఉద్యోగ, కార్మిక ఉద్యమాలపై ఉక్కుపాదం మోపి అనిచివేసే కుట్రలు చేసిన విషయం ప్రజలకు తెలియంది కాదన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంలో ప్రజలు సిపిఐ పక్షాన ఉన్నారని, ఏ శక్తి సిపిఐ గెలుపును అడ్డుకోలేదని స్పష్టం చేశారు. నలబై రోజులపాటు పార్టీ శ్రేణులు అహర్నిషలు శ్రమించి సిపిఐ గెలుపుకోసం శక్తివంచన లేకుండా కృషి చేయాలని పిలుపునిచ్చారు. జి.వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నర్సయ్య, సలిగంటి శ్రీనివాస్, మండల కార్యదర్శి వాసిరెడ్డి, మురళి, జిల్లా సమితి సభ్యులు వట్టికొండ మల్లికార్జున్ రావు, వంగా వెంకట్, బానోతు గోవిందు, పోలమూరి శ్రీనివాస్, నాయకులు రాంచందర్, నాయకులు ఎస్.వి. రమణమూర్తి, గుమ్మడి సాగర్, బాగం మహేశ్వర్రావు, రాంచందర్, ఎస్. సుధాకర్, రాంజి, ఈశ్వర్, జులేఖ తదితరులు పాల్గొన్నారు.



## మాట తప్పిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

### రసమయి ఎమ్మెల్యే కాక ముందు ఆస్తులు ఎంత...? ఇప్పుడు ఎంత...? : సిపిఎం జిల్లా కార్యదర్శి ముషం రమేష్

ఇల్లంతకుంట అక్టోబర్ 19(వాయిస్ టుడే) : రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో హామీలు ఇచ్చి మరిచిపోయిన ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ను వచ్చే ఎన్నికల్లో ఓడించి తగిన బుద్ధి చెప్పాలని సీపీఎం రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మూషం రమేష్ అన్నారు.ఈ సందర్భంగా ముషం రమేష్ మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వస్తే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తామని,దళితులకు 3 ఎకరాల భూమి ఇస్తాం, దళిత బందు ఇస్తామని దళిత నియోజకవర్గంలోని ప్రజలను మోసం చేసిండు అంటు రసమయి బాలకిషన్ ను విమర్శించారు.అలాగే మండల కేంద్రంలో దళితులలో రెండు వర్గలుగా విభజిస్తు పాలిస్తున్న రసమయి బాలకిషన్ కు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.మండలంలో అర్హులైన వారికి రెండు పడకల గదుల ఇండ్లను ఇస్తాం అని మాయ మాటలతో రెండవ సారి అసెంబ్లీకి వెళ్లిన ఏమి ప్రయోజనం లేదన్నారు.మండల కేంద్రంలో ఉద్యోగ అవకాశాలు లేక చాలా మంది యువత ఇసుక పనులకు వెళ్తున్నారు, కూలి పని చేస్తూ బ్రతుకుతున్నారు అన్నారు. పార్టీలో చేరితే గృహలక్ష్మి , పార్టీ లో కొనసాగితే ప్రభుత్వ స్కీమ్ లు వర్తిస్తాయి అన్నట్లు వ్యవహరిస్తున్నారని యద్దేవా చేశారు.ఎమ్మెల్యే కాక ముందు రసమయి ఆస్తులు ఎంత ఎప్పుడు ఎంత అని ప్రశ్నించారు.ఆస్తులు సంపాదించుకోవడంలో ఉన్న శ్రద్ధ నియోజకవర్గ ప్రజల మీద లేదు అన్నారు.గతంలో హామీ ఇచ్చిన బ్రిడ్జ్, కల్వర్టు పన్నులు పూర్తి చెయ్యటంలో విఫలమయ్యారు అన్నారు.కార్మికులకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న బీజేపీ,బిఆర్ఎస్ (బి1, బి2) పార్టీలకు ఓటు వేసి ప్రజలు,కార్మికులు మోస పోవద్దని అన్నారు. గతంలో రైతు చట్టాలకు బీజేపీ కి మద్దతు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ రెండు ఒక్కటే అని తెలియజేశారు.ఇప్పుడు మద్యం మత్తులో దింపటానికి డబ్బుతో ఓట్లు కొనుకోవటానికి ప్రయత్నిస్తున్న పార్టీలపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గన్నేరం నర్సయ్య , ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మంద అనిల్ కుమార్, సిఐటియు మండల కార్యదర్శి సావనపెల్లి రాములు, రైతు సంఘం మండల కార్యదర్శి నర్సిహ్మారెడ్డి, నరేష్ లు పాల్గొన్నారు.



## తొర్రూర్ కాంగ్రెస్ పార్టీలోనికి భారీగా చేరికలు

తొర్రూర్ ( వాయిస్ టుడే) తొర్రూరు పట్టణ కేంద్రంలో4 వార్డ్ కు చెందిన బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు బోల్లు సందీప్ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి అనుమాండ్ల ఝన్సీ రెడ్డి నాయకత్వన్ని బలపరస్తూ సుమారు 50 మంది బృందం తో తోరూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సోమ రాజశేఖర్ మరియు తాళ్లపల్లి బిక్షం గౌడ్ జలకం నవీన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ %చీూఖ×% అధ్యక్షులు బసనబోయిన రాజేష్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేయాలి: పారేపల్లి



హుజూర్నగర్ ,అక్టోబర్19( వాయిస్ టుడే ప్రతినిధి): నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీటిని వెంటనే విడుదల చేసి, ఎండిపోతున్న వరి పైరును కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు ప్రభుత్వాన్ని కోరారు. గురువారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఈనెల 8వ తారీకు నుండి 16వ తారీకు వరకు సాగర్ నీటిని పూర్తిస్థాయిలో విడుదల చేయకపోవడం ద్వారా ,కాల్వల చివరి భూములకు నీరు అందక వరి పైరు ఎండిపోతుందని, పొట్ట దశలో ఉన్న వరి కి నీటిని విడుదల చేసి పంటను కాపాడాలని ఆయన కోరారు. రైతులు ఈ వానాకాలంలో బోర్లు, బావులు వేసుకున్నారని తీవ్ర వర్షాభావ పరిస్థితుల వల్ల భూగర్భ జలాలు, అడుగంటి బోర్లు ,బావులు నీళ్లు లేక పైరు ఎండిపోతుందని, ప్రభుత్వం చెబుతున్న విధంగా 10 గంటలు కరెంటు వరుసగా రాకపోవడం ద్వారా పారిన పొలం ,వరి మళ్ళీ పారి కిందికి నీరు దిగక వరి ఎండిపోతుందని అన్నారు. పూర్తిస్థాయిలో పెట్టుబడి పెట్టిన రైతుకు వరి పొలం ఎండిపోయి దిగుబడి రాకపోతే ,రైతు అప్పుల పాలై ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తుందని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పంట చేతికి వచ్చే వరకు సాగర్ నీటిని పూర్తిస్థాయిలో వదిలి పంటను కాపాడి రైతాంగాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్, సిపిఎం నాయకులు పాతూరి శ్రీనివాసరావు, కుంకు తిరుపతయ్య, మర్రి నాగేశ్వరరావు, గుర్రం యేసు నాగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కోదాడ /కోదాడ/నడిగూడెం :అక్టోబర్ 19(వాయిస్ టుడే ప్రతినిధి) సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండలంలోని సిరిపురం, నారాయణపురం గ్రామాలలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఐకెపి ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....





## కేసీఆర్ "ప్రజా ఆశీర్వాద సభ"ను మనమందరం కలిసి దిగ్విజయం చేద్దాం: ఎంపీ రవిచంద్ర

ఇల్లందులో వచ్చే నెల ఒకటవ తేదీన జరిగే బీఆర్ఎస్ "ప్రజా ఆశీర్వాద సభ"కు మనమందరం స్వచ్ఛంధంగా తరలివెళ్లి విజయవంతం చేద్దామని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని అన్ని రంగాలలో గొప్పగా అభివృద్ధి చేసిన, చేస్తున్న బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ప్రసంగాన్ని శ్రద్ధ విని కారు గుర్తుకు ఓటేసి బీఆర్ఎస్ అభ్యర్థి హరిప్రియకు ఘన విజయం చేకూర్చాల్సిన గురుతర బాధ్యత మనందరిపై ఉందన్నారు. బీఆర్ఎస్ అధ్యక్షులు, ముఖ్యమంత్రి కేసీఆర్ హాజరయ్యే "ప్రజా ఆశీర్వాద సభ"ను దిగ్విజయం చేయాల్సిందిగా కోరుతూ ఇల్లందు నియోజకవర్గం కామేపల్లి మండలం ముచ్చర్లలో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన కార్యకర్తల సమావేశానికి ఎంపీ రవిచంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు.స్థానిక ఎమ్మెల్యే బానోతు హరిప్రియ హరిసింగ్ నాయక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీ వద్దిరాజు మాట్లాడుతూ,డబ్బు సంచులతో వచ్చి మోసపు మాటలు చెప్పే దొంగల్ని నమ్మొద్దని,తమ మాదిరిగా వాళ్లు అందుబాటులో ఉండరన్నారు.వారిని పొరపాటున నమ్మితే ఐదేళ్లు బాధపడాల్సి వస్తుందని,గోస పడ్తారని హితవు పలికారు.ఇల్లందు నియోజకవర్గంలోని స్థానిక ప్రజాప్రతినిధులలో 90శాతానికి పైగా బీఆర్ఎస్ లోనే ఉన్నారని,కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేయాలనే తపన ప్రజలలో కనిపిస్తున్నదన్నారు.పోడు భూముల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడమే కాక రైతుబంధుతో పాటు ఉచితంగా కరెంట్,సాగునీళ్లిస్తున్న విషయాన్ని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు.తీవ్ర నష్టాలలో కూరుకుపోయిన సింగరేణి సంస్థను లాభాల బాట పట్టించారని.తెలంగాణను గొప్పగా అభివృద్ధి చేసిన, చేస్తున్న కేసీఆర్ నాయకత్వంలో బీఆర్ఎస్ అపూర్వ విజయం సాధించడం, హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఎంపీ రవిచంద్ర ధీమా వ్యక్తంచేశారు.అటుతర్వాత కేసీఆర్ దేశ రాజకీయాల్లో ప్రధాన భూమిక పోషించడం ఖాయమని ఎంపీ వద్దిరాజు వివరించారు.ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ,""వర్ధిల్లాలి వర్ధిల్లాలి బీఆర్ఎస్ వర్ధిల్లాలి","జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్"అనే నినాదాలు మిన్నంటాయి.

## రైతురాజ్యం కేసీఆర్‌తోనే సాధ్యం

### మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు చెరుకుపల్లి రాజిరెడ్డి



ఇల్లంతకుంట అక్టోబర్ 19(వాయిస్ టుడే): మానకొండూర్ ఎమ్మెల్యే గా రసమయి బాలకిషన్ ను భారీ మెజారిటీ తో గెలిపించాలని, కాంగ్రెస్ పాలనలో కరెంటు కోతలతో రైతులు ఆరుగాలం శ్రమించి సాగు చేసిన పంటలు కళ్ళ ముందే ఎండిపోతుంటే రైతులు పంట చేలల్లోనే ఆత్మహత్యలు చేసుకున్నారని, రాత్రి కరెంటు కు రైతులు ప్రమాదాలకు గురయ్యారని, సాగు నీళ్లు లేక రైతులు భూములు పడావుబెట్టి గల్ఫ్, హైదరాబాద్,బీవండి,ముంబాయి వెళ్లి కిటుంబాలను పోషించుకున్న దుర్భరమైన దుస్థితి ఉండేదని ఇల్లంతకుంట మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు చెరుకుపెల్లి రాజిరెడ్డి అన్నారు.ఇల్లంతకుంట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతులు ఆత్మహత్యలు చేసుకోవద్దు,ఊర్లను వదిలి వలసలు పోవద్దనే సంకల్పంతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి నెర్రెలు భారిన భీడుభూములకు సాగు నీళ్లు అందించి సీఎం కేసీఆర్ తెలంగాణ లో రైతురాజ్యం తీసుకువచ్చారని పేర్కొన్నారు.రైతులు పంటల సాగు కోసం వడ్డీ వ్యాపారుల వద్దకు వెళ్లి అప్పులు చేయొద్దనే లక్ష్యంతో రైతుబంధు పథకం ద్వారా ఎకరాకు పది వేల పెట్టుబడి సాయం అందిస్తున్నారని.రైతులకు మరింత అండగా ఉండాలనే లక్ష్యంతో ఎన్నికల మేనిఫెస్టోలో రైతుబంధు సాయాన్ని పదహారు వేలకు పెంచి రైతుల సంక్షేమానికి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.రైతులు ఏ కారణంతో మరణించిన కూడా రైతు కుటుంబాలు రోడ్డున పడొద్దనే లక్ష్యంతో రైతుభీమా పథకం ద్వారా ఐదు లక్షల సాయం కూడా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.తెలంగాణ ప్రభుత్వం గత ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం రైతు రుణమాఫీ కూడా చేయడం జరిగిందని, ఇంకా రైతు రుణమాఫీ కానీ రైతుల ఖాతాల్లో నవంబర్ 25 వరకు పూర్తిస్థాయిలో రుణమాఫీ సొమ్ము జమచేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్యే గా మూడవ సారి కూడా రసమయి బాలకిషన్ ను రైతులు, ప్రజలందరూ అఖండ మెజారిటీ తో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక వ్యతిరేక పార్టీ లను రానున్న ఎన్నికల్లో ఓడించాలి

### సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె. వెంకటేష్



సూర్యాపేట : అక్టోబర్ 19(వాయిస్ టుడే బ్యూరో.) కార్మిక వ్యతిరేక పార్టీలను ఎన్నికల్లో ఓడించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ పిలుపునిచ్చారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కిరాణా ఫ్యాన్సీ మర్చంట్ అసోసియేషన్ భవన్ లో జరిగిన సిఐటియు సూర్యాపేట జిల్లా నిర్మాణంవర్క్ షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ 2014 అధికారంలోకి వచ్చిన బిజెపి కార్మిక చట్టాలను కాలరాస్తూ నాలుగు లేబర్ కోల్ తెచ్చి కార్పొరేట్ అనుకూలమైన విధానాలు అనుసరిస్తుందని విమర్శించారు.మోడీ ప్రభుత్వం స్వదేశీ నినాదంతోనీ అధికారం లోకి వచ్చి ప్రభుత్వ రంగ సంస్థల ను కార్పొరేట్ దిగ్గజాలకు కారు చౌకగా అమ్మివేసి దేశాన్ని దివాలా తీయించిందన్నారు. రాష్ట్రం లో ఉద్యమ పార్టీగా అధికారం లోకి వచ్చిన కెసిఆర్ ప్రభుత్వం రాష్ట్రం లో 73 పరిశ్రమల వేతన సవరణ బిల్లు అమలు కొరకు జీవో విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ కార్మికుల పొట్టలు కొడుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్రం లో అశా, అంగని వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు, గ్రామ పంచాయితీ కార్మికులు, ఆవుట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ కార్మికులతో వెట్టీ చేయించుకుంటూ వేతనాలు పెంచాలని సోయి లేక పోవడం అన్యాయం అని ఆయన వాపోయారు. దళిత బందు, గృహ లక్ష్మీ, పథకాలు ఎన్నికల ముందు హడావుడి చేసి చివరికి ఎన్నికల కమీషన్ మీద నెట్టి చేతులు దులుపుకుంటున్నారన్నారు. రానున్న తెలంగాణ రాష్ట్ర అసంబ్లీ ఎన్నికల సందర్భంగా ప్రతీ పార్టీ కార్మిక మేనిఫెస్టో విడుదల చేయాలని ఆయన కోరారు.తెలంగాణ లోని కార్మిక వ్యతరేక రాజకీయ పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు... ఈ వర్క్ షాప్ కు సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సిఐటియు ప్రధాన కార్యదర్శి నెమ్మది వెంకటేశ్వర్లు, కోశాధికారి వెంకట్ నారాయణ, ఉపాధ్యక్షులు శ్రీలం శ్రీను, సోమపంగు రాధాకృష్ణ,సహాయ కార్యదర్శులు చెరుకు ఏకలక్ష్మి, యల్క సోమయ్య గౌడ్,జిల్లా కమిటీ సభ్యులు ఎం. ముత్యాలు,సాయికుమార్, రణ్మియ,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## 22తేదీ విశ్వరూప బహిరంగ సన్నాహక సభ

### ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ హాజరు

బోధన్,నవీపేట, తడాగం,గ్రామంలో గురువారం సమావేశం నిర్వహించడం, అలాగే నవంబర్ 7 నాడు జరిగే మాదిగల విశ్వరూప బహిరంగ సభ కరపత్రం విడుదల చెయ్యడం, ఈ నెల 22 నాడు జరిగే నిజామాబాద్ జిల్లా సన్నాహక మహాసభక,ఎం,ఆర్, పి. ఎస్.వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందకృష్ణ మాదిగ, హాజరవుతారు.. ఈ సభను విజయవంతం చేయాలని పిలుపునివ్వడం, ఈ సమావేశంలో ఎం. ఆర్. పి. ఎస్. జిల్లా ఉపాధ్యక్షులు ఆకారం రమేష్ మాదిగ,ఎం. ఆర్. పి. ఎస్.మండల నాయకులు గుర్రాల మోహన్ మాదిగ,ఉల్లెందుల సంజీవ్ మాదిగ, చిట్యాల లింగం మాదిగ, బ్యాండ్ కృష్ణ, ,సురేష్ మాదిగ, నవీన్ మాదిగ, శివ మాదిగ ,నర్సయ్య పాల్గొన్నారు.





## ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ

కోదాడ/నడిగూడెం, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి) నడిగూడెం మండలం శ్రీరంగాపురం లో గురువారం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కార్డులు పంపిణీ చేయడం జరిగింది. ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం ప్రజల యొక్క ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రవేశపెట్టిందని రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని ,ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ కేటాయించిన హాస్పిటల్లో ఉచితంగా ఐదు లక్షల వరకు వైద్యం చేసుకోవచ్చని, ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని నడిగూడెం మండల బిజెపి ప్రధాన కార్యదర్శి మేకల నాగరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు సిఎస్సి సెంటర్ వి ఎల్ ఈ లక్ష్మి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## వేదమంత్రాలతో 5వ రోజు చండీయాగం

వాయిస్ టుడే : ఇబ్రహీంపట్నం ప్రతినిధి (శ్రీనివాస్ గౌడ్) అక్టోబర్: 19 ఇబ్రహీంపట్నం మండలంలోని బర్దిపూర్ గ్రామంలో దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా 5వ రోజు చండి యాగం వేద పండితులు గోపీ కృష్ణ గారి రొట్టె కిషన్ శర్మ గార్ల ఆధ్వర్యంలో జరించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సంగం సాగర్,నవదుర్గ. గ్రామ కమిటీ సభ్యులు భక్తులు పాల్గొనడం జరిగింది.

# తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ తెలుగు ప్రజల సంక్షేమం కోసం ఆరు గ్యారెంటీల పథకం తెచ్చింది

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే 19: కొత్తగూడెం నియోజకవర్గం లక్ష్మీదేవిపల్లి మండలం శేషగిరినగర్ నందు టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆదేశానుసారం బి.బ్లాక్ అధ్యక్షులు రాయల శాంతయ్యా అధ్వర్యంలో గడప గడపకు కాంగ్రెస్ మరియు అరు గ్యారంటీ కార్డుల అందులో అంశాలను ప్రజలకు తెలుపుకుంటు ముందుకు కదిలారు,కార్యక్రమములో రాయల శాంతయ్యా అరు గ్యారంటీ కార్డులను వివరిస్తూ.. మహాలక్ష్మి రైతు భరోసా గృహ జ్యోతిఇందిరమ్మ ఇల్లు యువ వికాసం చేయూత ఆరు గ్యారంటీలు తెచ్చిన సోనియాగాంధీ పేద ప్రజల గుండెల్లో నిలిచిపోయింది అన్నారు. నెలకు రూ. 4,000 చొప్పున పింఛను. రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా.. కల్పిస్తామని, అదేవిధంగా రైతు డిక్లరేషన్, యూత్ డిక్లరేషన్, SC-ST డిక్లరేషన్లలో ప్రవేశపెట్టినటువంటి పథకాలను క్లుప్తంగా వివరించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఒక అవకాశం ఇవ్వండి అని ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు న్యాయం జరిగే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. సొంత ఇల్లు లేని ప్రతి పేదవారికి న్యాయం జరగాలంటే అది ఒక కాంగ్రెస్ పార్టీ



తోనే సాధ్యమని శాంతయ్యా అన్నారు.. ఈ కార్యక్రమంలోలిలక్ష్మిదేవి పల్లి మండల అధ్యక్షులు సకినాల వెంకటేశ్వరావు,కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, కొత్తగూడెం బి.సి సెల్ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, లక్ష్మీదేవిపల్లి మండల జనరల్ సెక్రెటరీ జక్కుల శ్రీనివాస్, బీసీ నాయకులు పాంచాల నాగభూషణం, గడ్డిగుట్ట నరేష్, పట్టణ మైనార్టీ సెక్రెటరీ ఫైజుద్దిన్, పట్టణ మైనార్టీ అర్గనైజింగ్ సెక్రెటరీ ఖాదర్, కలిపాక సత్యనారాయణ,తెలికపల్లి రమణ మూర్తి, గంటి రంచేందర్, మొద్దు శీను, కార్యకర్తలు,మహిళ నాయకురాల్లు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కాలిన విద్యుత్ ట్రాన్స్ఫార్మర్...ఎండుతున్న పంటలు

### ఆందోళనకు గురవుతున్న రైతులు



వాయిస్ టుడే. అక్టోబర్ 19: ఆరుగాలం కష్టపడి పండిస్తున్న వరి పంట చేతికి వచ్చే సమయంలోనే ఎండి పోతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కష్టపడి వేసిన వరి పంటకు నీళ్లు లేక ఎండి పోవడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మండల కేంద్రమైన ముధోళ్లోని ఎల్వత్ రోడ్డు సమీపంలోని 64కేవీ విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ గత 15 రోజుల క్రితం కాలిపోయింది. సంబంధిత అధికారుల దృష్టికి సైతం రైతులు సమస్యను తీసుకెళ్లారు. సిబ్బంది విద్యుత్ ట్రాన్స్ఫార్మర్‌కు సంబంధించిన కనెక్షన్లను తొలగించి తీసుకెళ్లడం లేదని రైతులు పేర్కొంటున్నారు. ప్రస్తుతం వరి పంట కంకులు నిండే సమయం కావడంతో నీళ్లు ఎంతో అవసరమని రైతులు తెలిపారు. ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిందని, సకాలంలో ట్రాన్స్ఫార్మర్ను బిగించడం వల్ల రైతుల సమస్య తీరుతుందని పేర్కొన్నారు. అయితే అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే దాదాపు 150 ఎకరాల వరకు వరి పంటకు నష్టం వాటిల్లే ప్రమాదం ఏర్పడిందని రైతుల ఆందోళన చెందుతున్నారు. రాత్రనకా పగలనకా కష్టపడి పంటను సాగు చేసామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. లక్షల్లో పెట్టుబడి పెట్టి వేసిన పంట ఎండిపోతే తమ పరిస్థితి దయనీయంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు సకాలంలో స్పందించి ట్రాన్స్ఫార్మర్ కు మరమ్మతు చేసి వరి పంట ఎండిపోకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## ప్రకృతిని ఆరాధించే సంప్రదాయమే బతుకమ్మ

### పురపాలక సంఘం వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి



రాయికల్(వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలోని గోసంగి యువజన సంఘం అధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ బద్దంగా మహిళలకు చప్పట్లతో తాళం వేస్తూ ఉయ్యాల పాటలు పాడుతూ బతుకమ్మ అడినారు. ఇట్టి సందర్భంగా పురపాలక సంఘం వైస్ చైర్మన్ గంద్ర రమాదేవి మాట్లాడుతు మహిళ అమ్మవారి ప్రతీకగా కాలకాలం బతుకమ్మ అంటూ ప్రతి సంవత్సరం మహిళ మణులు గొప్పగా చేసుకునే పండుగా అని ప్రకృతిని ఆరాధిస్తు మహిళ శక్తిని సూచిస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షురాలు సురతాని భాగ్యలక్ష్మి కాంగ్రెస్ పార్టీ నాయకురాలు తాటిపాముల మమత,గోసంగి మహిళలు పాల్గొన్నారు.



## చాయి పే చర్చలో మేడపాటి ప్రకాష్ రెడ్డి

నవీపేట్ మండలంలోని మోకెన్ పల్లి, మహంతం, కమలాపూర్ , నారాయణ పూర్ గ్రామాల్లో అమ్మ వారి మండపం వద్ద దుర్గ మాతా ఆశీస్సులు తీసుకొని అక్కడ ఉన్న సమస్యల గురించి తెలుసుకొన్న కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి మాట్లాడిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (ఎం ఆర్ పి) వెంట నవీపేట్ మండల అధ్యక్షులు సరిన్, ప్రధాన కార్యదర్శి రాజేందర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## 30 మంది యువకులు బిఆర్ఎస్లో సర్పంచ్ సమక్షంలో చేరిక

వాయిస్ టుడే,బోధన్: రెంజల్ మండలం సాటాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ మరియు బీజేపీ పార్టీలను కార్యకర్తలు జిల్లా సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షులు ఏకార్ పాషా, దాదాపు 30 మూపై మంది యువతను కండువా కప్పి భారత రాష్ట్ర సమితిలోకి ఆహ్వానించారు. చేరినవారు రాజు, వెంకటేష్, అరుణ్, సోమయ్య, నరేష్, శేఖర్, నాని, గణేష్, శివ, హనుమంత, వెంకటేష్, శివకుమార్, నాగరాజు, ఎం హనుమంతు, ఏం.నరేష్.. కార్యక్రమంలో ఎంపీటీసీ అహ్మద్, ఉప సర్పంచ్ లత ్సాయిలు, గ్రామ అధ్యక్షులు పిట్ల భూమేష్, శ్రీకాంత్, ఇమ్రాన్, నరేష్, సురేష్ తదితులున్నారు.

## శ్రీరామ యూత్ యువకులకు, 25000 నగదు అన్నదానంకి బోధన్ ఎమ్మెల్యే

వాయిస్ టుడే,, బోధన్: నవపేట్, మండల్ నాళేశ్వర్, గ్రామంలో దుర్గామాత దగ్గర శు క్రవారం రోజు జరిగే అన్నదానం కొరకు మన బోధన్ ఎమ్మెల్యే షకీల్ అమీర్ 25000/వేల రూపాయలు పంపించడం జరిగింది, బోధన్, ఎమ్మెల్యే షకీల్ అమీర్, శ్రీరామ్ యూత్ తరుపున బి,ఆర్,ఎస్, పార్టీ నాయకులు నగదు రూపంలో ఇచ్చారు





## వడ్డీ మోహన్ రెడ్డి సమక్షంలో బిజెపిలో 20 మంది మోకాన్ పల్లి గ్రామస్తులు, యువకులు, చేరిక

వాయిస్ టుడే,, బోధన్: నవీపేట్ మండల్ మోకాన్ పల్లి గ్రామానికి చెందిన గ్రామపెద్దలు యువకులు (20) మంది భారతీయ జనతా పార్టీ చేసే అభివృద్ధి పనులకు ఆకర్షితులై బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీలో చేరడం జరిగింది. కండువకప్పి బిజెపి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు, కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.



## 90 మందితో కూలీ లైన్‌లో బూతు కమిటీలు ఏర్పాటు చేసిన సిపిఐ

భద్రాద్రి కొత్తగూడెం/వాయిస్ టుడే: కొత్తగూడెం నియోజకవర్గంలో మిత్రపక్షాల సహకారంతో సిపిఐని గెలిపించాలని సిపిఐ కొత్తగూడెం పట్టణ కార్యదర్శి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ప్రజలకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కూలి లైన్ 23 వార్డులో కూలీ లైన్ ఏరియా సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో కూలీ లైన్ ఏరియా 23, 33, 34, 35, 36 వార్డుల పరిధిలో ఉన్న10 బూతులకు ఒక్కో బూతుకు పది మంది చొప్పున 90 మందితో బూత్ కమిటీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మిత్రపక్షాల మద్దతుతో పోటీ చేయబోతున్న సిపిఐ పార్టీ గెలుపు కోసం బూత్ కమిటీల సభ్యులు పార్టీ కార్యకర్తలు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మామిడిపల్లి బుచ్చిరాములు, కందుల జ్ఞానయ్య, కత్తెర రవీందర్, గడ్డం రాజయ్య, అనంతగిరి అంజయ్య ,మోత్కూరు శంకర్, ప్రకాష్, కిషోర్, మోహన్ రావు సత్యనారాయణ , ఐలయ్య,జ్యోతి, నాగమణి, లక్ష్మి, జడల గౌతమ్, కృష్ణ, వెంకట్, బిక్షపతి పాల్గొన్నారు.



## బహుజన “రాజ్యాధికార గర్జన” సభను విజయవంతం చేయాలి

వాయిస్ టుడే: ఇబ్రహీంపట్నం, అక్టోబర్: 19: కోరుట్ల నియోజకవర్గం లోని మెట్పల్లిలో జరిగే బహుజన రాజ్యాధికారం గర్జన బహిరంగ సభను విజయవంతం చేయాలి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి ఈ సందర్భంగా కోరుట్ల పట్టణంలో పత్రిక సమావేశం ఏర్పాటు చేసి ఈ నెల 21వ శనివారం రోజున బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సాయంత్రం ఐదు గంటలకు కోరుట్ల పట్టణము నుండి ర్యాలీగా మెట్పల్లి లోని మినీ స్టేడియంలో బహిరంగ సభ జరుగుతుందని జిల్లా అధ్యక్షుడు పుప్పాల లింబాద్రి తెలిపారు ఇట్టి బహిరంగ సభకు బీసీ ఎస్సీ, ఎస్టీ మత మైనార్టీ మరియు అగ్రవర్ణ పేదలు యువకులు, విద్యార్థులు నిరుద్యోగులు మేధావులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయగలరని కోరుచున్నాము ఈ పత్రిక సమావేశంలో జిల్లా మహిళా కన్వీనర్ న్యాయవాది జాగర్ల రోజా రాణి. కార్మిక విభాగం అధ్యక్షులు తెడ్డు శేఖర్. కోరుట్ల పట్టణ అధ్యక్షుడు ముహమ్మద్ ముజాహిద్. కోరుట్ల మండల అధ్యక్షుడు మారంపల్లి శ్రీధర్. బుడుత నవీన్ కిరణ్ చిరంజీవి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు. శనివారం జరిగే బహుజన రాజ్యాధికార బహిరంగ సభకు కోరుట్ల నియోజకవర్గ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని సభను విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు పుప్పాల లింబాద్రి కోరారు.





## దుబాయిలో మరణించిన ఎర్ధండి వాసి సురేష్ గురువారం స్వగ్రామంలో అత్యక్రియలు

### పలువురి రాజకీయ నాయకుల సంతాపం...

వాయిస్ టుడే : ఇబ్రహీంపట్నం ప్రతినిధి, అక్టోబర్ 19: కోరుట్ల నియోజకవర్గం ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్ధండి గ్రామానికి చెందిన కల్లేడ సురేష్ దసరా పండగా తన భార్య పిల్లలతో ఎంతో సంబురంగా జరుపుకోవాల్సిన సమయంలో ఆతని అంతలోనే గుండె ఆగిపోయి మృత్యువు తనకు తెలియకుండానే కబలించింది. పొట్టకూటి కోసం గల్ఫ్ వలస బాట పట్టిన యువకుడు కల్లెడ సురేష్ (37) గత ముదున్నర సంవత్సరాల క్రితం ఉపాధి నిమిత్తం దుబాయ్ దేశానికి వెళ్లి ఓ ప్రైవేట్ కంపని లో పని చేస్తున్నాడు. ఈ నెల 11బుధవారం ఎప్పటిలాగే పని చేసి, తన గదిలో నిద్రపోగా, తెల్లవారు జామున ఎంత సేపటికి నిద్ర లేవక పోగా, గదిలో వారు గమనించి హాస్పిటల్ తరలించగా గుండె పోటు తో మరణించినట్లు అక్కడి డాక్టరు లు పేర్కొన్నారు. కాగా దసరా పండుగకి ఇంటికి వస్తానని తమ పిల్లలకు,కుటుంబ సభ్యులకు నూతన దుస్తులు, ఆట వస్తువులు కొన్నానని చెప్పాడని,ఎంతో సంతోషం గా పండుగ జరుపుకోవాలని ఉహించుకున్నామని ఇలా హఠాత్తుగా మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.మృతినికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. సురేష్ మృతి పట్ల గ్రామంలో విషాద చాయలు అలుముకోగా మృతినికి ప్రభుత్వం ఆదుకోవాలని తేజస నాయకులు కంతి మోహనరెడ్డి పలువురు రాజకీయ నాయకులు పేర్కొన్నారు. గ్రామంలో గ్రామ ప్రజలు మృతుని చూడడానికి వస్తున్న రాజకీయ నాయకులకు ఓట్ల కొరకు పబ్బం గడపడానికి మృతుల కుటుంబాలని పరామర్శిస్తున్నారు తప్ప వారి కుటుంబాలకు ఎలాంటి ఆర్థిక సహాయం అందించడం లేదు రైతులు ఎవరైనా చనిపోతే రైతు బీమా అంటూ ఐదు లక్షలు చెల్లిస్తున్నారు మరి గల్ఫ్ లో మరణించిన వారి కుటుంబాలకు ఎలాంటి బీమా సౌకర్యం కల్పించకపోవడం ఏంటని గ్రామ ప్రజలు ?

# యాదవుల ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టిన భాస్కర్ యాదవ్ బేషరతుగా యాదవులకు క్షమాపణ చెప్పాలి

### రాజన్న సిరిసిల్ల జిల్లా యాదవ సంఘం నాయకుల డిమాండ్

సిరిసిల్లు (వాయిస్ టుడే): రాజన్న సిరిసిల్ల జిల్లాలో జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ సభలో జిల్లా యాదవుల ఆత్మస్థైర్యం దెబ్బతీసేలా ఏకగ్రీవంగా మద్దతు ఇస్తున్నామని యాదవ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు మీరాల భాస్కర్ యాదవ్ ప్రకటించడం అవివేకమనీ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొక్కు దేవేందర్ యాదవ్ అన్నారు. గురువారం సిరిసిల్ల పట్టణం లోని ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవ సంక్షేమ సంఘం పేరిట మీకే మద్దతు ఇస్తున్నామని భాస్కర్ యాదవ్ నీకు అవసరం ఉంటే మంత్రి కెటిఆర్ బూట్లు నాకుమని అంతే తప్ప యాదవుల ఆత్మగౌరవంను తాకట్టు పెట్టకూడదని దేవేందర్ యాదవ్ అన్నారు.కేవలం రాష్ట్రంలో అఖిల భారత యాదవ మహా సభ, యాదవ హక్కుల పోరాట సమితి లు మాత్రమే రిజిష్టర్ సంస్థలు అని మిరాల భాస్కర్ యాదవ్ పెట్టుకున్న సొంత జేబు సంస్థ గా పెట్టుకున్నదని ఆది బి ఆర్ ఎస్ సంస్థ అని,మిరలా భాస్కర్ యాదవ్ ను ఉరికించి కొట్టే రోజులు దగ్గర పడ్డాయని యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు అసరీ బాల్ రాజ్ యాదవ్ అన్నారు. గంభీరావుపేట మండలం ముస్తాఫానగర్ గ్రామ సర్పంచ్ కొక్కు సంధ్యా రాణి యాదవ్ కు ,జగిత్యాల టౌన్ ఎస్.ఐ అనిల్ యాదవ్ ను విధుల నుండి సస్పెండ్ చేసినప్పుడు ఎక్కడ పడుకున్నవని మిరాల భాస్కర్ యాదవ్ ను అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర నాయకులు వాసం మల్లేష్ యాదవ్ ప్రశ్నించాడు. ప్రతి గ్రామ గ్రామాన భాస్కర్ యాదవ్ బి ఆర్ ఎస్ కు మద్దతు గా ప్రచారానికి వస్తే



అడుగడుగునా అడ్డుకోవాలని మల్లేశం యాదవ్ పిలుపునిచ్చారు. అదే విధంగా దమ్ముంటే మంత్రి కెటిఆర్ మీదనే ఎం ఎల్ ఏ గా పోటీ చేయాలని అప్పుడు జిల్లాలో ఉన్న యాదవులు అందరూ నీకు మద్దతు ఇస్తారని యాదవుల ఆత్మాభిమానం తాకట్టు పెట్టడం సరైనది కాదని బేషరతుగా యాదవ జాతికి క్షమాపణ చెప్పాలని అఖిల భారత యాదవ మహా సభ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒగ్గు బాలరాజు యాదవ్ మిరాల భాస్కర్ యాదవ్ కు సవాలు విసిరారు. ఈ విలేఖరుల సమావేశంలో యాదవ సంఘం జిల్లా నాయకులు మిరాల శ్రీనివాస్ యాదవ్,వేల్పుల సాయి ప్రసాద్ యాదవ్, తంగళ్ళపల్లి యాదవ సంఘం మండల అధ్యక్షుడు గోగు మల్లేశం యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి మాందాటి తిరుపతి యాదవ్,అంబటి చందు యాదవ్, మారవేని చంద్రశేఖర్ యాదవ్, మిరాల సత్యం యాదవ్,సోల్ల కుమార్ యాదవ్,పొన్నవేని ప్రశాంత్ యాదవ్,అలువాల నరహరి యాదవ్,ఉడుత నరేందర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం, 20 అక్టోబరు, 2023



## ఎస్సీ,ఎస్సీ ఉప కులాలు కడియంను భారీ మెజార్టీతో గెలిపిస్తాం

జనగామ జిల్లా,రఘునాథపల్లి, అక్టోబర్ 19, (వాయిస్ టుడే): ఎస్సీ, ఎస్సీ ఉప కులాలు అంతా కలిసి స్టేషన్ఘన్పూర్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని భారీ మెజారిటీతో గెలిపించుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తామని స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ కనకం రమేష్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ మంద రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ... స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గంలో ఎస్సీ సామాజిక వర్గంతో పాటు, ఎస్సీ ఉప కులాల సైతం స్టేషన్ఘన్పూర్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత, ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి వెంటే ఉండి లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకుంటామని అయన అన్నారు. స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే రాజయ్య సైతం కడియం శ్రీహరి గెలుపులో భాగస్వాములు అవుతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో వివిధ మండలాలకు చెందిన ఎస్సి సెల్ కోఆర్డినేటర్లు గడ్డమీద వెంకటస్వామి, ఆర్ సైదులు, తాటికాయల బాబు, చింత జోసెఫ్, మండల ఎస్సీ సెల్ చైర్మన్ ముక్క పరశురాములు, మాజీ సర్పంచులు అల్లిబిల్లి నరసయ్య గంధ మల్ల నర్సింగ్, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజులు సంఘటితం కావాలి

### మండల అధ్యక్షులు నీలా ఆగయ్య



జనగామ జిల్లా, రఘునాథపల్లి, అక్టోబర్ 19, (వాయిస్ టుడే): ముదిరాజులు సంఘటితం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని మండల కమిటీ అధ్యక్షులు నీలా ఆగయ్య పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ముదిరాజ్ సమస్యలపై ఆయన మాట్లాడారు. అంతకు ముందుగా మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా నీల ఆగయ్య, (అశ్వరావు పల్లి) ఉపాధ్యక్షులుగా మొగిలి బిక్షపతి, పందుగ చందర్,ముప్పిడి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా గూడెల్లి సురేష్(గబ్బెట), ప్రధాన కార్యదర్శిగా మడికంటి మధు (ఎల్లారెడ్డిగూడెం) కార్యదర్శులుగా షాగరాజు,చెన్నబోయిన వెంకట్ రాజు, ప్రచార కార్యదర్శిగా కురాకుల మధు,ట్రెజరర్ గా చిన్న బోయిన రాంప్రసాద్, ఎలా బోయిన వెంకటేష్, అదేవిధంగా డైరెక్టర్లుగా నీల యాదగిరి, మారబోయిన రవి, కొమరయ్య, దాసరి కృష్ణమూర్తి,తిరుమల్ తదితరులను నూతన కమిటీలో సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా జిల్లా యూత్ అధ్యక్షులు ముప్పిడి మల్లేశం, మండల యూత్ అధ్యక్షులు దుస్స పరశురాములు, ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులు నీల గట్టయ్య,చీఫ్ ప్రమోటర్ నీల రాజు,జిల్లా డైరెక్టర్ బోళ్ళ శంకర్,పిట్టల రాజు, నిమ్మల స్వామి,మడి కంటి కుమారస్వామి, గంగార పోయిన ఉప్పలయ్య,ఆగయ్య, గోపాల్,తరాల చంద్రబాబు,ఎంపీటీసీ శ్రీను,మధు,లక్ష్మణ్, చందర్,వెంకన్న,కృష్ణ ప్రసాద్, గూడెల్లి మహేష్ యాదగిరి తదితరులు ఉన్నారు.



## పోలీసుల తనిఖీలు నగదు పట్టివేత

వాయిస్ టుడే: ఇబ్రహీంపట్నం ప్రతినిధి ( శ్రీనివాస్ గౌడ్) అక్టోబర్: 19 జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని వర్షకొండ గ్రామ శివారులో మెట్ పల్లి సిఐ లక్ష్మీనారాయణ, ఇబ్రహీంపట్నం ఎస్ఐ ఉమా సాగర్ తమ సిబ్బందితో తనిఖీ నిర్వహిస్తుండగా మోటార్ సైకిల్ లో 3 లక్షల రూపాయలు నగదును సరైన ధ్రువపత్రాలు లేనందువలన సీజ్ చేసి సంబంధిత జిల్లా అధికారులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

## కేటీఆర్‌ను కలిసిన భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు

### జిల్లాలో మెజార్టీ వచ్చేలా కృషి చేయాలి

### భారత జాగృతి జిల్లా అధ్యక్షుడికి సూచించిన కేటీఆర్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 19 (వాయిస్ టుడే): కామారెడ్డి నుండి కేసీఆర్ పోటీ చేస్తున్న సందర్భంగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలని చూడాలని జిల్లా జాగృతి అధ్యక్షుడు అనంతరాములకు కేటీఆర్ సూచించారు. గురువారం హైదరాబాద్లో కేటీఆర్ ప్రగతి భవనం లో జిల్లా భారత జాగృతి జిల్లా అధ్యక్షుడు అనంతరాములు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ కామారెడ్డి లో కెసిఆర్ గెలుపు ఖాయమని గెలుపు కోసం కాకుండా మెజారిటీ కోసం పనిచేయాలని కార్యకర్తలకు సూచించాలని రాములకు సూచించారు. భారత జాగృతి ఆధ్వర్యంలో కేసీఆర్ మెజార్టీ వచ్చేలా కృషి చేస్తామని ఈ సందర్భంగా ఆయన కేసీఆర్ కు మాట ఇచ్చారు.

## ఎల్లారెడ్డి లో పోటీ చేయనున్న మోహన్ నాయక్ గిరిజన శక్తి కామారెడ్డి జిల్లా అధ్యక్షులు



కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 19 ( వాయిస్ టుడే ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా : ఎల్లారెడ్డి నియోజకవర్గం నుంచి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీచేయనున్నట్లు మోహన్ నాయక్ గిరిజన శక్తి కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు బుధవారం ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ... నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలు పరిష్కారమే లక్ష్యంగా జజుల సురేందర్ పై పోటీ చేస్తున్నానని తెలిపారు. నిరుద్యోగులు, యువత తనకు సంపూర్ణ మద్దతునివ్వాలని కోరారు.

# తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు...

### రెండు గ్రామాల్లో తేనెటీగల పెంపకం పైఅవగాహన...

### నాబార్డ్ సేవలను అభినందిస్తున్న మండల ప్రజలు



చొప్పదండి అక్టోబర్ 19(వాయిస్ టుడే) తేనెటీగల పెంపకంతో అధిక లాభాలు సాధించవచ్చని,దీంతో ఆర్థిక అభివృద్ధి సాధించాలని బి ప్రెస్ రిసోర్స్ పర్సన్ యక్షిత్ అన్నారు. కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలంలోని కాట్నపల్లి,సాంబయ్యపెల్లి గ్రామాలలో తేనెటీగల పెంపకం పైన క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమాన్ని నాబార్డ్ వారి సౌజన్యంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బి ప్రెస్ రిసోర్స్ పర్సన్ యక్షిత్ మాట్లాడుతూ తేనెటీగల పెంపకం,వాటి జీవన విధానం తేనెటీగలలో మూడు రకాల ఈగలు ఉంటాయని,ఒకటి రాణి డ్రోన్ ఈగ,కూలీగా ఈ కూలీ ఈగలు వీటి యొక్క జీవితకాలం 45రోజులు ఉంటుందన్నారు.డ్రోని ఈగ జీవితకాలం 90రోజులు ఉంటుందని,రాణి ఈగ యొక్క జీవితకాలం 36నెలలు ఉంటుంది రాణిగా తేనె బాక్స్ లోనే ఉంటుంది రాణిగా డ్రోన్ రాణిగారోనీకతో ఒక సారి మీటింగ్ చేస్తే దాని జీవితకాలం సరిపోయే ఎగ్స్ ను ఉత్పత్తి చేస్తుందన్నారు.దీని ద్వారా కూలీగల్లు డ్రోనీగలుగా తయారవుతాయన్నారు.ఒక తేనెటీగ బాక్స్ ద్వారా 45రోజులకు మొదటిసారి తేనె ఉత్పత్తి అవుతుందని,ఈ తేనెలో రెండు నుంచి ఐదు కేజీల వరకు తేనెను ఉత్పత్తి చేయవచ్చున్నారు.అలాగే రెండోసారి 30రోజులకు ఒకసారి తేనే ఐదు రెండు నుంచి ఐదు కేజీల వరకు ఉత్పత్తి అవుతుందన్నారు.ఈ తేనె ధార విలువ ఆధారిత ఉత్పత్తులు మైనం తయారీ,సభ్యుల తయారీ షాంపూల తయారీ వీటితోపాటు కాస్మటిక్ రంగంలో ఉపయోగపడుతుందన్నారు.తేనెలో మంచికి పోషక విలువలు ఉంటాయన్నారు.వీటిని ఇమ్యూనిటీ బూస్టర్స్ అని కూడా పిలుస్తారని,ఈ తేనెను సమతుల్య ఆహారంగా కూడా వాడుకోవచ్చును దీని ద్వారా రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు.అలాగే గుమ్లాపూర్ ఎపిఓ ద్వారా కాట్నపల్లి,సాంబయ్యపల్లి,మల్లన్న పల్లి,గుమలాపూర్ ఈ నాలుగు గ్రామాల్లోని స్వశక్తి సంఘ సభ్యుల ద్వారా తేనె బాక్సులను ఖాదీ బోర్డు ద్వారా 35శాతం సబ్సిడీకి పీఎం ఫ్ఎం ఈ ప్రైమ్ మినిస్టర్ ఫార్ములేషన్ ఆఫ్ మైక్రో ఎంటర్ ప్రూ నర్ ద్వారా సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు.అలాగే స్వశక్తి మహిళలకు బ్యాంకు ద్వారా క్రెడిట్ లింకేజీ తో పాటు హైదరాబాదులో ఉన్న బి ఫ్రెష్ హెూనీ కి క్షేత్ర పర్యటనకు తీసుకెళ్లడం జరుగుతుందని వివరించారు.ఈ కార్యక్రమంలో జనవికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి పెండ్లి సంపత్ కుమార్,జనవికాస ప్రతినిధులు రాజు,సోమేశ్,సుజాత వీరితోపాటు అగ్రికల్చర్ రిసోర్స్ పర్సన్ శ్రావ్యా, సాంబయ్య పల్లి ఉపసర్పంచ్ కాల్వ రమ్య,కాటన్ పల్లి సాంబయ్య,సిఏలు కవిత,శారద,స్వశక్తి సభ్యులు పాల్గొన్నారు.



### మాజీ ఎమ్మెల్యే బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణ తార ఆధ్వర్యంలో

## బీజేపీలో చేరిన కడావత్ సతీష్ కుమార్ రాథోడ్

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 19 (వాయిస్ టుడే ప్రతినిధి): జుక్కల్ నియోజకవర్గం బిచ్కుంద మండల కేంద్రం లోని జుక్కల్ మాజీ ఎమ్మెల్యే బీజేపీ కామారెడ్డి జిల్లా అధ్యక్షురాలు అరుణ తార నివాసంలో భారతీయ జనతా పార్టీ వసుధైక కుటుంబంలో చేరిన పిట్లం మండలం యువ నాయకుడు కడావత్ సతీష్ కుమార్ రాథోడ్ పిట్లం మండల భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ గా భాద్యత లు స్వీకరించి బీజేపీ పార్టీ లో చేరినందుకు హార్షం వ్యక్తం చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి రాము, జిల్లా ఓబీసి ఉపాధ్యక్షులు అశోక్ రాజ్, మండల అధ్యక్షులు అభినయ్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి సాయి రెడ్డి, బీజేవైయం అధ్యక్షులు రాజు, మండల కార్యదర్శి సత్యం కొండ, వెంకటేష్ , వంశీ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



## పాపమ్మ గుడి వద్ద నవరాత్రుల ఉత్సవాలలో అన్నదాన కార్యక్రమం

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 19 ( వాయిస్ టుడే ప్రతినిధి ): కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌక్ సమీపంలో గల పాపమ్మ ఆలయం వద్ద నవరాత్రుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గురువారం నాడు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాపమ్మ ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.... గత 15 సంవత్సరాల కాలంగా గల్లీ వాసులమంతా పాపమ్మ ఆలయాన్ని అభివృద్ధి పరుస్తూ ప్రతి సంవత్సరం దుర్గామాత నవరాత్రులలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తూ వస్తున్నామని పేర్కొన్నారు. పాపమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమాన్నికి సహకరించిన భక్తులకు ఉత్సవ కమిటీ సభ్యులు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. పాపమ్మ గల్లీ ప్రజల ఐక్యత ప్రతి సంవత్సరం నవరాత్రి ఉత్సవాలలో పాపమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం చేపట్టడం భక్తుల్లో పాపమ్మ ఆలయంలో ఒక ప్రత్యేకత నెలకొంటుంది.

## ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ చర్యలు

### జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్...



కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 19 ( వాయిస్ టుడే ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం మద్నూర్ మండల కేంద్రం లోని అంతరాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద మద్యం, డబ్బు కట్టడికి పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.

గురువారం ఉదయం జుక్కల్ నియోజకవర్గ అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లు పరిశీలించడానికి వచ్చినటువంటి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మద్నూర్ మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాలలో ఈవీఎంలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్ లను మొదట పరిశీలించారు. ఈవీఎంలు భద్రపరిచే గదులను పరిశీలించి తగు సూచనలు చేశారు. వాటికి సెక్యూరిటీ, చుట్టూ మార్కింగ్ చేయడం, గట్టి నిఘా ఏర్పాటు చేయాలని, అదేవిధంగా చుట్టుపక్కల రోడ్లు శుభ్రంగా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఆదేశించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర సరిహద్దు మహారాష్ట్ర సరిహద్దు అయిన సలబత్పూర్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేశారు. అక్కడ తీసుకుంటున్నటువంటి చర్యలను పరిశీలించి, మద్యం, డబ్బు కట్టడికి తగు చర్యలు తీసుకోవాలని ముమ్మరంగా తనిఖీలు చేయాలని ఎన్నికల బృందాలను ఆదేశించారు. తాసిల్దార్ కార్యాలయంలో నామినేషన్ కు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. జిల్లా పాలనాధికారి వెంట జుక్కల్ అసెంబ్లీ నియోజక వర్గఎన్నికల అధికారి యం. మను చౌదరి ఐఏఎస్, డి ఎస్ పి జగన్నాథ రెడ్డి, మద్నూర్ తాసిల్దార్ ముజిబ్, వివిధ శాఖల ఎన్నికల అధికారులు భరత్, సి ఐ, స్థానిక ఎస్ ఐ కృష్ణారెడ్డి, గిర్ధావర్ శంకర్ , సీనియర్ అసిస్టెంట్ విజయ్, అధికారులు పాల్గొన్నారు.

## అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి: ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి



ముధోల్ , వాయిస్ టుడే. అక్టోబర్ 19 :అన్ని వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని ముధోల్ ఎమ్మెల్యే జి. విఠల్ రెడ్డి అన్నారు. గురువారం ముధోల్ మండలంలోని బ్రహ్మన్గామ్, రువ్వి గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలను కలుస్తూ ప్రభుత్వము ప్రవేశపెట్టి అమలు చేసిన సంక్షేమ పథకాలను వివరించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంలో విశేషంగా కృషి చేస్తుందని వెల్లడించారు. ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అఫ్రోజ్ ఖాన్, రైతుబంధు అధ్యక్షులు రామ్ రెడ్డి, వైస్ ఎంపీపీ లావణ్య రవిందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి మంత్రివార్ గంగాధర్, సర్పంచ్ లాలాబాయి రాజన్న, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, నాయకులు గౌతమ్, తదితరులు, పాల్గొన్నారు.

# ఎఫ్ఎస్ టి, ఎస్ఎస్‌టి బృందాలు పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలి





### ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో ఫ్లయింగ్ స్క్వాడ్,స్టాటికల్ సర్వలేన్స్ బృందాల పాత్ర కీలకం.

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల: జిల్లా అక్టోబర్ 19 :అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో, పారదర్శకంగా నిర్వహించడంలో ఫ్లయింగ్ స్క్వాడ్,స్టాటికల్ సర్వలేన్స్ బృందాల పాత్ర కీలకమని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు.గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటికల్ సర్వలేన్స్ బృందాలకు, జిల్లా పోలీస్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్య నాయక్ తో కలసి బృందాలకు ఎస్పీ దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడంలో ఫ్లయింగ్ స్క్వాడ్,స్టాటికల్ సర్వలేన్స్ బృందాలు కీలక పాత్ర పోషించాలన్నారు. సాధారణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా తనిఖీలు చేపట్టాలన్నారు. ప్రతి ఒక్క వాహనాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని అధికారులకు, సిబ్బందికి సూచించారు. చెక్ పోస్ట్ ల వద్ద పకడ్బందీగా తనిఖీలు నిర్వహించాలని, రికార్డులు నిర్వహించాలని, ప్రతి వాహనం యెక్క నెంబర్ రాయలన్నారు.వాహనాల తనిఖీ, జప్తు చేసినటువంటి నగదు,ఇతర సమాచారానికి సంబంధించిన రికార్డు సమాచారాన్ని, నిర్దిష్ట ఫార్మాట్ లలో సంబంధిత అధికారుల ద్వారా రోజువారీగా పంపించాలని, జప్తు చేసిన వాటికి రశీదు ఇవ్వాలని అన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలు యాభై వేల రూపాయల నగదు కంటే పెద్ద మొత్తంలో డబ్బు దొరికినప్పుడు జిల్లా కమిటీకి వెంటనే సమాచారం అందించాలని, ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలకు జీపీఎస్ ట్రాకింగ్ చేయడం జరిగిందని అన్నారు. పట్టుపడిన నగదుకు సరైన విధమైన ఆధారాలు సమర్పిస్తే రెండు రోజుల్లో జిల్లా లెవల్ కమిటీ ఆధ్వర్యంలో రిలీస్ చేయడం జరుగుతుందని.రాత్రి సమయాలల్లో పలు జాగ్రత్తలతో తనిఖీలు నిర్వహించాల్సిందిగా బృంద సభ్యులకు సూచించారు. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తూ, డబ్బు, మద్యం, రవాణాను అరికట్టాలని బృంద సభ్యులకు సూచించారు.ఈ సమావేశంలో డిఎస్పీ నాగేంద్రచారి,సి.ఐ లు ఎస్.ఐ లు ఎఫ్ ఎస్ టి ,ఎఫ్ ఎస్ టి బృందాలు పాల్గొన్నాయి.

# ఇంటి బిడ్డగా వస్తున్న ఒక్కసారి అవకాశం ఇవ్వండి

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు

వేములవాడ, అక్టోబర్ 19 (వాయిస్ టుడే) అడుగడుగునా జన నీరాజనాలు చూస్తుంటే నా మనసు పులకించి పోతుంది అంటూ మీ అభిమానం ఆప్యాయతలు చూస్తుంటే గెలుపు పక్క అని బిఆర్ఎస్ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు స్పష్టం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కోనరావుపేట మండలంలోని సుద్దాల, పల్లిమక్త,కనగర్తి, ధర్మారం, మర్థన్నపేట నాగారం, రాజన్న గొల్లపల్లి తదితర గ్రామాల్లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ అరుణ, పార్టీ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్యలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను చూసి మరొక్కసారి పార్టీని ఆదరించాలని, సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రిని చేయాలని, బి.ఆర్.ఎస్ ప్రభుత్వంతోనే ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉంటారంటూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహా రావు మాట్లాడుతూ గత ప్రభుత్వాల హయాంలో అడుగున అవమానాలు ఎదుర్కొన్న తెలంగాణ ప్రజలు నేడు ప్రత్యేక రాష్ట్రంలో గర్వంగా బ్రతుకుతున్నారని అన్నారు. తన చిన్నతనంలో నెర్రెలు వారిన భూములు చూస్తుంటే బాధ కలిగేదని, నేడు సీఎం కేసీఆర్



నాయకత్వంలో కాళేశ్వరం జలాలతో కడుపు నిండా నీళ్లు ఉండి, రాష్ట్రం సుభిక్షంగా ఉందని, మల్కపేట రిజర్వాయర్ తో 3 టి.ఎం.సి ల నీళ్లతో త్వరలోనే కోనరావుపేట మండలం కానుందని అన్నారు. ప్రజల సంక్షేమం కొరకు సీఎం కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతుందని, నాడు పెన్షన్ 200 ఉంటే సీఎం కేసీఆర్ నాయకత్వం లో 2వేలు ఇస్తున్నారని, కేసీఆర్ భీమా 5లక్షలతో కుటుంబాల్లో ధీమా కల్పించనున్నారని, మళ్ళీ ఒకసారి సీఎం కేసీఆర్ ను మూడోసారి ముఖ్యమంత్రి ని చేసుకుంటే, మీ ఇంటి బిడ్డగా ముందుకు వస్తున్న తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే అన్ని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వినోద్ కుమార్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో చేపట్టనన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలు సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్నాయని, ఆనాటి సమైక్యాంధ్ర పాలనలో తెలంగాణలో బ్రతుకుపై ఆశలు లేకుండా నిరంతర అలజడులు, ఆకలి కేకలు, అర్ధరాత్రి పొలాలకు వెళ్లి మరణించిన రైతులు, తెల్లవారుజామున పేపర్లలో చూస్తే రక్తపాతం, నక్సల్స్, పోలీసుల ఎన్ కౌంటర్లు, పెడతోవ పట్టిన యువకులు అంటూ నిరంతర ఘర్షణ వాతావరణం అలాంటి పరిస్థితుల్లో ప్రొఫెసర్ జయశంకర్, సీఎం కేసీఆర్ ఎత్తుకున్న ప్రత్యేక తెలంగాణ నినాదంతో పదమూడేళ్ళు కొట్లాడితే తెలంగాణ రాష్ట్రం సాదించుకున్నాము. అలాంటి ప్రభుత్వం మళ్ళీ రావాలన్నా,సీఎం కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రి కావాలన్నా కారు గుర్తుపై ఓటేసి వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీ నరసింహా రావును భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయా గ్రామాలకు వెళ్లిన లక్ష్మీనరసింహారావుకు స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు నీరాజనం పలికారు. డప్పు చప్పుళ్లు, టపాసుల మోతలు, యువకుల కోలాహలం మధ్య ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా సుద్దాలకు వెళ్లిన చల్మెడ ముందుగా కాన్షీరాం, అంబేద్కర్, మహాత్మా గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పల్లిమక్తలో అంబేద్కర్ విగ్రహానికి, కనగర్తిలో అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా గ్రామాల్లో దుర్గమాతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



### ధ్యాన మందిరం ప్రారంభం

వరంగల్ (వాయిస్ టుడే) మహానగర పాలక సంస్థ 16వ డివిజన్ పరిధిలోని కీర్తి నగర్ లోని బ్రహ్మకుమారిస్ మెడిటేషన్ హాల్ ధ్యాన మందిరం గురువారం స్థానిక కార్పొరేటర్ సుంకరి మనిషా శివకుమార్ ప్రారంభించారు ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కీర్తి నగర్ లో బ్రహ్మకుమారిస్ ఆధ్వర్యంలో నూతన ధ్యాన మందిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన వార్త అన్నారు.

### దుర్గామాతకు పడిమెట్ల పూజ



వాయిస్ టుడే: మెట్ పల్లి/ ఇబ్రహీంపట్నం ప్రతినిధి అక్టోబర్ :19 జగిత్యాల్ జిల్లా మెట్ పల్లి కేంద్రంలోని దుర్గామాత నవరాత్రుల మహోత్సవంలో భాగంగా సిద్ధి వినాయక నగర్ కీర్తి ఫంక్షన్ హాల్ దగ్గర రామ్ సేన కమిటీ ఆధ్వర్యంలో దుర్గామాత మండపంలో నిర్వహించిన పడిమెట్ల పూజలో కాలనీ మహిళలు భక్తులు అత్యధికంగా పాల్గొని వేద పండితుని మంత్రఉత్సవాలతో ఘనంగా నిర్వహించినారు.

# 103 వ రోజు గడపగడపకు

# బిజెపి రవన్న ప్రజా యాత్ర





- పాపిరెడ్డి కాలనీ వాసులకు పట్టాలు, పేదవారికి ఇండ్లు ఇప్పిచ్చిన ఘనత మాజీ శాసనసభ్యులు బిక్షపతి యాదవ్ కే దక్కుతుంది..
- గోపి చెరువు, ప్రభుత్వ స్థలాలను అధికార పార్టీ నాయకులు కబ్జాలు చేస్తూ వసుళ్ళకు పాల్పడుతున్నారు
- రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్..

రంగారెడ్డి అక్టోబర్ 19 వాయిస్ టుడే ప్రతినిధి: గడపగడపకు బిజెపి రవన్న ప్రజా యాత్రలో భాగంగా గురువారం లింగంపల్లి డివిజన్ పాపిరెడ్డి కాలనీలో పర్యటించడం జరిగిందని బిజెపి సీనియర్ నాయకులు మారే బోయిన రవికుమార్ యాదవ్ తెలిపారు. అభివృద్ధి ఆగమై అన్యాయం విలయతాండం చేస్తూ ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చక ప్రజలను ఇక్కట్ల పాలు చేస్తున్నారన్నారు. ఇక్కడ ప్రజలకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు, పెన్షన్స్, రేషన్ కార్డ్స్ , నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో హామీలు ఇచ్చి ఓట్లు దండుకున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ముఖం పెట్టుకుని ఓట్లు అడుగుతారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

పాదయాత్రలో కాలనీవాసులు అనేక సమస్యలను తమ దృష్టికి తీసుకువచ్చారని రానున్న కొద్ది రోజుల్లోనే భారతీయ జనతా పార్టీ ఎమ్మెల్యేగా మీరు గెలిపిస్తే యుద్ధ ప్రాతిపదికన సమస్యలన్నీ పరిష్కరిస్తానని కాలనీవాసులకు మాట ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, రమేష్, అనిల్ కుమార్ యాదవ్, నరసింహ, శ్రీనివాస్, బీరప్ప, భాస్కర్, నర్సింగ్ యాదవ్, రాజేష్ , ఇమ్రాన్, అఖిల్ శ్యామ్ ,విజయలక్ష్మి, అరుణ, సుశీల, లక్ష్మి,జ్యోతి శ్యామ్ పాల్గొన్నారు.

# చంద్రబాబు అరెస్టు కు వినూత్న రీతిలో నిరసన

## సామాజిక ఉద్యమ కారులు వేమూరి సత్యనారాయణ

మునగాల అక్టోబర్ 19 (వాయిస్ టుడే) మునగాల మండలం నరసింహ పురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గ్రామంలో కోదండ రామస్వామి కళ్యాణ మండపం పై ఏర్పాటుచేసిన దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా దుర్గామాత విగ్రహం వద్ద పౌరాణిక పాత్రలో ఉన్న మహిషాసురుడిని దుర్గామాత అవతారంలో ఉన్న మహిళ నేడు మహా చండీ అవతారంలో ఉన్న మహిళ తో నరకాసురుని వధించిన విధంగా. సన్నివేశాన్ని ఏర్పాటు చేసి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేసిన గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు వేమూరి సత్యనారాయణ ముందుగా దుర్గామాత విగ్రహంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మహా చండీయాగాన్ని నిర్వహించి చంద్రబాబు నిండు నూరేళ్లు ఆయురారో గ్యాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని అక్రమ కేసుల నుంచి కడిగిన ముత్యంలా బయటకు వచ్చి రాబోయే ఎన్నికల్లో అఖండ మెజార్టీతో విజయం సాధించాలని ప్రత్యేక పూజలు చేశారు. తదుపరి సత్యనారాయణ మాట్లాడుతూ మహిషాసురుడు రాక్షసుడు వల్ల అనేక ఇబ్బందులు పడుతున్న సందర్భంలో పార్వతి దేవి దుర్గామాత అవతారం ఎత్తి తొమ్మిది రోజులు తొమ్మిది రకాల అవతారాలు ఎత్తి రోజుకొక రాక్షసుడిని సంహరించుకుంటూ తొమ్మిదో రోజున




మహిషాసురుడిని సంహరించి వారి వల్ల కష్టాలు పడుతున్న వారి ఇబ్బందులను తొలగించిన విధంగా నేడు మహా చండీ అవతారంలో ఉన్న మహిళ రాక్షసుడు వేశంలో ఉన్న. రాక్షసుడిని సంహరించిన విధంగా రాబోయే ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చంద్రబాబు నాయుడు పై పెట్టిన అక్రమ కేసులు బేశరతుగా వెనక్కి తీసుకొని విడుదల చేయాలని. అదేవిధంగా తను ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన రోజునే ప్రజావేదిక కూల్చడంతో మొదలుపెట్టి ఎన్నో అరాచకాలు అక్రమ కేసులు పెట్టుకుంటూ ప్రతిపక్ష నాయకులను నానా ఇబ్బందుల గురి చేస్తూ అనైతిక పరిపాలన చేస్తూ రాజధాని కోసం స్వచ్ఛందంగా ముందుకు వచ్చి భూములు ఇచ్చిన మహిళా రైతులు నాలుగు సంవత్సరాలుగా ఎన్నో విధాలుగా నిరసనలు దీక్షలు చేస్తూ నానా ఇబ్బందులు పడుతున్న మహిళ రైతుల కన్నీరు చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యుల కన్నీరుకు కారణమై ఎందరో దళితుల ప్రాణాలను పొట్టన పట్టుకున్న. సైకో పరిపాలన పోయే విధంగా ఆంధ్రప్రదేశ్లో ఉన్న ప్రతి ఒక్క మహిళ సోదరి నరకాసురుని వధించినట్టు రాబోయే ఎన్నికల్లో ఓటు అనే వజ్రాయుధంతో జగన్మోహన్ రెడ్డిని చిత్తుచిత్తుగా ఓడించి బుద్ధి చెప్పాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు రాష్ట్ర స్వాతంత్ర సమర యోధుల పెన్షనర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వున్నంవెంకయ్య ,పాల్గొని సంఘీభావం తెలిపి తదుపరి మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు తొమ్మిదేళ్లు ముఖ్యమంత్రిగా పనిచేసి నవ్యాంధ్రకు మరో ఐదేళ్లు సీఎంగా పనిచేసి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి హైదరాబాద్ అభివృద్ధిలో సైబరాబాద్ నిర్మాణంలో ఐటీరంగం అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించి ఎందరికో రాజకీయ ఉపాధి అవకాశాలు కల్పించిన ఒక విజనరీ గల నాయకుడిని రాజకీయంగా ఎదుర్కొనే దమ్ము లేక ఇలాంటి తప్పుడు కేసులు పెట్టి అక్రమంగా అరెస్టు చేయడం దుర్మార్గమని అన్నారు.

ఇంకా ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి ఓరుగంటి ప్రభాకర్, చిలుకూరు మండల అధ్యక్షులు సాతులూరి గురవయ్య, ప్రముఖ రంగస్థలం కళాకారులు డాక్టర్ గుంటి పిచ్చయ్య, లక్ష్మయ్య, తోకల లక్ష్మయ్య, చెరుపల్లి శ్రీనివాస్, పంగా వెంకన్న, కొండ్రు గోపీనాథ్, రమేష్, నరేష్, గోపి, రమాదే,వి వెంకట కుమారి, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.



### నూతన ఉప తపాలా కార్యాలయం ప్రారంభోత్సవం

మేడ్చల్ జిల్లా, కీసర, అక్టోబర్ 19 (వాయిస్ టుడే) : మేడ్చెల్ జిల్లా కిసర మండలంలో ఉన్న బ్రాంచ్ తపాలా కార్యాలయమును ఉపతపాల కార్యాలయముగా అదునీకరించడం జరిగింది. దీనితో అన్ని తపాల సేవలు కీసర మండల ప్రజలకు అందుబాటులోకి రానున్నాయని ఈ నూతన ఉపతపాల కార్యాలయానికి 501303 పిన్ కోడ్ ను కేటాయించడం జరిగింది. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా సికింద్రాబాద్ డివిజన్ డిప్యూటీ సూపరిడెంట్ శ్రీనివాస్ హాజరై ఈ పోస్ట్ ఆఫీస్ లో ఉన్న అన్ని రకాల సేవలను వివరిస్తూ ప్రతి ఒక్కరు సద్వినియోగం పరుచుకోవాలని మండల పరిసర ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ సౌత్ సబ్ డివిజన్ అసిస్టెంట్ సూపరిడెంట్ సాగర దండప్ప, అసిస్టెంట్ సూపరిడెంట్ విష్ణు జ్యోతి, వసంత్, మెయిల్ దోవర్సీర్ విజయ్ మరియు తపల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### బిఆర్ఎస్ కార్యకర్తల స్థాయి సమావేశం



మెదక్ తూప్రాన్ వాయిస్ టుడే ప్రతినిధి : మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా షామీర్పేట శివారులోని ఎస్ ఎన్ ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం జరిగే గజ్వేల్ అసెంబ్లీ నియోజకవర్గం స్థాయి బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి తూప్రాన్ మండలం నుంచి పార్టీ కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి సమావేశాన్ని విజయవంతం చేయాలని తూప్రాన్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బొల్లంపల్లి బాబుల్ రెడ్డి కోరారు . గజ్వేల్ అసెంబ్లీ పార్టీ అభ్యర్థి అయిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ సమావేశానికి హాజరు కానున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికల సందర్భంగా నిర్వహిస్తున్న ఈ సమావేశానికి ఎక్కువ ప్రాధాన్యత ఉన్నందున తప్పనిసరిగా కార్యకర్తలు అందరూ సమావేశానికి హాజరు కావాలని బొల్లంపల్లి బబుల్ రెడ్డి సూచించారు.

### ఎడపల్లిలో సద్దుల బతుకమ్మ సంబరాలు



వాయిస్ టుడే, బోధన్, ఎడపల్లి మండలంలో తెలంగాణ సంస్కృతికి బతుకమ్మ పండగ.సంబరాల ఆడపడుచులు మహిళలు పెద్దలు చిన్నలు రంగురంగుల పూలతో బతుకమ్మను పేర్చి తెలంగాణలో పెద్ద పండుగ బతుకమ్మ ఆడపడుచులకు ఎడపల్లి మండలంలో గురువారం సద్దుల బతుకమ్మ ఆయా గ్రామాలలో తానాకాలన్, మంగల్పాడ్, కర్నాపల్లి, జాన్కంపేట్, సద్దుల బతుకమ్మను ప్రధాన కూడలిపై ఉంచి ఆడపడుచులంతా ఒకచోట చేరి పాటలు పాడుతూ బతుకమ్మలు ఆడుతూ చిన్న పెద్ద మహిళలు ఆడపడుచు కోలలు వేస్తూ గ్రామ సమీపంలో చెరువు కట్ట దగ్గర బతుకమ్మల ఆడి నిమర్జనం చేస్తారు అనంతరం నిమర్జనం చేసిన తాంబూలం నీళ్ల తీసుకొచ్చి చల్లుకుంటూ ఒకరికొకరు వాయినాలు పిచ్చి పుచ్చుకుంటారు డప్పు చప్పులతో డీజే పాటలతో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు కుర్నపల్లి సర్పంచ్, సావిత్రి రవీంద్ర గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

### వాణి స్రవంతి ఎడ్యుకేషనల్ ఆధ్వర్యంలో ముగిసిన బతుకమ్మల పోటీలు

ముస్తాబాద్ అక్టోబర్ 19.(వాయిస్ టుడే ప్రతినిధి) తెలంగాణ ఆడపడుచుల ముఖ్యమైన బతుకమ్మ పండుగ ఉత్సవాల్లో భాగంగా వాణి స్రవంతి ఎడ్యుకేషన్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామం బస్టాండ్ ఆవరణలో గురువారం రోజున సాయంత్రం బతుకమ్మ ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహిళలు తీరొక్క పూలతో ఆకర్షణీయమైన బతుకమ్మలను తయారు చేశారు.గెలుపొందిన మొదటి ముగ్గురు మహిళలకు బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా అందించడం జరిగింది.మొదటి విజేత గోద ఎల్లవ్వ,ద్వితీయ రాముల పల్లవి,తృతీయ తోట మల్లవ్వ అలాగే మల్లవ్వ ఉత్తమ బతుకమ్మ గాయకురాలుగా బహుమతులను గెలుపొందారు. గెలుపొందిన మహిళలకు పట్టుచీరలు అందించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ తన్నీరు గౌతంరావు, సహకార సంఘం చైర్మన్ బాపూరావు, ఎంపీటీసీ బాలకిషన్, మాజీ సర్పంచ్ ద్యావత్ పండరి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

### బతుకమ్మ నిమజ్జనంలో అపశృతి



బతుకమ్మ పండగలో అపశృతి చోటుచేసుకుంది. బతుకమ్మ లను నిమజ్జనం చేయడానికి చెరువులో కి దిగి న వ్యక్తి మృత్యువు పాలయ్యాడు. ఈ సంఘటన వాయిస్ టుడే, నిజామాబాద్ జిల్లా ఎడ పల్లి మండలంలోని మంగళ్పాడ్ గ్రామంలో గురువారం చోటు చేసుకుంది.ఇందుకు సంబంధించిన వివరాలు ఇలావున్నాయి. ఎడ పల్లి మండలంలోని మంగళ్ పాడ్ గ్రామంలో గురువారం సద్దుల బతుకమ్మ పండుగ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ చెరువు లో బతుకమ్మ లను నిమజ్జనం చేయడానికి గ్రామస్థులతో పాటు ఇదే గ్రామానికి చెందిన తక్కెల సతీష్ (40) అనే వ్యక్తి తన బతుకమ్మ ను నిమజ్జనం చేయడానికి చెరువులో దిగి బతుకమ్మ నీ చెరువు మధ్యలో నిమజ్జనం చేసి ఒడ్డుకు తిరిగి వచ్చే క్రమంలో నీట మునిగి పోయాడు. ఇది గమనించిన స్థానికులు సతీష్ కోసం గాలించగా సతీష్ మృత దేహం లభించింది. పండగ పూట అపశృతి చోటు చేసుకోవడంతో సతీష్ కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
శుక్రవారం, 20 అక్టోబరు, 2023

# సంక్షేమానికి కేరాఫ్ సీఎం కేసీఆర్...!

## రాష్ట్ర మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్...

పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 19 (వాయిస్ టుడే) గోదావరిఖని: పట్టణంలోని ప్రవేట్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మంత్రి తో కొప్పుల ఈశ్వర్ పాటుగా రామగుండం శాసనసభ్యులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ పెద్దపల్లి ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత రామగుండం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ నారదాసు లక్ష్మణ్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ ప్రభుత్వం ద్వారానే ప్రజలకు మేలు జరుగుతుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేస్తుంది సిఎం కెసిఆర్ అన్నారు. సింగరేణి సంస్థలో గత ప్రభుత్వాలు పోగొట్టిన వారసత్వ ఉద్యోగాలను కారుణ్య నియామకాల ద్వారా 18 వేల మంది సింగరేణి వారసులకు అందించింది తెలంగాణ ప్రభుత్వం అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం తోనే భవిష్యత్తు ఉంటుందన్నారు. ఎన్నికల్లో రామగుండం నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ గెలుపు కోసం పని చేయాలని పిలుపునిచ్చారు.



రామగుండం నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగర వేయడమే మన అందరి లక్ష్యం కావాలీ. రామగుండం లో కోరుకంటి చందర్ ను భారీ మెజార్టీతో గెలిపించండి

పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు బోర్లకుంట వెంకటేష్ నేత బీ.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ నారాదాసు లక్ష్మన్ రావు , టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యే కోరుకంటి చందర్ భారీ మెజార్టీతో గెలిపించాలని బీ.ఆర్.ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జ్ నారాదాసు లక్ష్మన్ రావు మాట్లాడుతూ...

బి.ఆర్.ఎస్ పార్టీని గెలిపిస్తే తెలంగాణలో రానున్నది స్వర్ యుగమన్నారు.సిఎం కెసిఆర్ గారి 14 సంవత్సరాల పోరాటం, నిరంతర మేధోమథనం, నిత్య పరిశీలనతో రూపొం దించిన సంక్షేమ పథకాలు అమలుతో వ్యవసాయ, పారిశ్రామిక రంగాలు దేశానికే దిక్సూచిగా మారాయన్నారు. మూడోసారి ఎన్నికలకు వెళ్తున్న వేళ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాల మేనిఫెస్టోను ప్రకటించారన్నారు. తాము అధికారంలోకి వస్తే ఆరు పథకాలను అమలు చేస్తామని హామీ ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, కర్ణాటక ఎమ్మెల్యే సెడాక్షరి, హామీలు నెరవేర్చడం తమతో కాదని బాటంగానే చెప్పారన్నారు. సబ్బండవర్గాలు బాగుండాలంటే బిఆర్ఎస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించి కెసిఆర్ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలన్నారు.

ఈ కార్యక్రమం లో రామగుండం నగర మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు నాయకులు మూల విజయ రెడ్డి కౌశిక హరి పి.టి స్వామి నడిపెల్లి మురళిధర్ రావు తోడేటీ శంకర్ గౌడ్ మాదాసు రామమూర్తి పర్లపల్లి రవి జే.వి రాజు రాకం వేణు బొడ్డు రవీందర్ జహిద్ పాషా దివాకర్ తానిపర్తి గోపాల్ రావు కార్పోరేటర్లు ఇంజపురి పులిందర్ పాముకుంట్ల భాస్కర్ పట్టణ బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు సంఘం గుర్తింపు కార్డు, ప్రమాద బీమా కార్డులు అందజేత

పెద్దపల్లి జిల్లాసుల్తానాబాద్, అక్టోబర్19 (వాయిస్ టుడే) : సుల్తానాబాద్ పట్టణంలోని రాజీవ్ కూరగాయల మార్కెట్ లో కూరగాయలు అమ్ముకుంటూ చిరు వ్యాపారం చేసుకుంటున్న వారికి ప్రత్యేక గుర్తింపు ఉండాలన్న ఉద్దేశం కొద్దిగా ఊరు పుట్టినప్పటి నుంచి ఇప్పటివరకు కూరల మార్కెట్ కు రిజిస్ట్రేషన్ లేకపోవడంతో గత మూడు నెలల కిందట కూరగాయల మార్కెట్ కు రిజిస్ట్రేషన్ చేయించి మార్కెట్లో కూరగాయలు విక్రయిస్తున్న వారికి గురువారం ఐడి కార్డ్స్ ప్రమాద బీమా కార్డ్స్ తుమ్మ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది,ఈ సందర్భంగా మాట్లాడుతూ కూరగాయల వ్యాపారం అనేది కూడా ఒక గౌరవప్రదమైన వ్యాపారమైననని ఉదయం మూడు గంటలకు వచ్చి సాయంత్రం ఏడు గంటల వరకు అహర్నిశలు కూర్చొని అమ్ముకొని జీవనం కొనసాగిస్తున్న వారు రానున్న రోజుల్లో వీరికి అన్ని విధాల అసోసియేషన్ అండగా ఉంటుందని అలాగే వీరికి ప్రమాదవశాత్తు ఏదైనా జరగరాని జరుగుతే ఐదు లక్షల బీమా సదుపాయం కలిగే విధంగా ఆరోగ్యపరంగా ఎలాంటి ఇబ్బంది ఉన్న ఆరవై శాతం రాయితీతో ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేపించే విధంగా కార్డ్స్ అందించడం జరుగుతుందని తెలిపారు,ఈ కార్యక్రమంలో కూరగాయల మార్కెట్ అధ్యక్షులు దేశెట్టి రవీందర్ ప్రధాన కార్యదర్శి కామ సంపత్.ముఖ్య సలహాదారులు గరిగే విశ్వనాధ్. కోశాధికారి వైద్య లక్ష్మణ్,ఉపాధ్యక్షురాలు అమ్ముల మంగమ్మ .సభ్యులు తోట సరూప.తోట జ్యోతి .దేవుల నవలోక .సదయ్య.తదితరులు పాల్గొన్నారు.





# తెలంగాణ భవన్ లో బతుకమ్మ వేడుకలు

## వేడుకల్లో పాల్గొన్న నగర మేయర్ గుండు సుధారాణి

వరంగల్ ( వాయిస్ టుడే) అక్టోబర్19 : గ్రేటర్ వరంగల్ నగర మేయర్ భారత రాష్ట్ర సమితి మహిళా విభాగం అధ్యక్షురాలు శ్రీమతి గుండు సుధారాణి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు హైదరాబాదులోని తెలంగాణ భవన్లో గురువారం ఘనంగా జరిగాయి. నలుమూలల నుండి మహిళా సోదరీమణులు తెలంగాణ భవన్కు చేరుకొని బతుకమ్మలను పేర్చి బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. రాష్ట్రంలోని బిఆర్ఎస్ మహిళా సోదరీమణులు తెలంగాణ భవన్ కు చేరుకొని మొదటగా ఒకరినొకరు బతుకమ్మ పండుగ శు భాకాంక్షలు తెలియజేసుకోని అట పాటలు ఆనందోత్సవల మధ్య బతుకమ్మ వేడుక జరుపు కొన్నారు. కార్యక్రమం లో జిహెచ్ఎంసి డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత రెడ్డి, జిహెచ్ఎంసి కార్పొరేటర్లు సామల హేమ, సునీత, వనం సంగీత, మంజులా రెడ్డి, శాంతి శేఖర్, మాజీ రీజినల్ ఆర్గనైజర్లు సుశీల రెడ్డి, విజయ రెడ్డి, టి యు పి ఎస్ మహిళా ప్రెసిడెంట్ ప్రభారెడ్డి, జి డబ్ల్యూ ఎం సి కార్పొరేటర్లు, జన్ను షీభారాణి అనిల్ కుమార్, ఈదురు అరుణ విక్టర్, మహిళా నాయకురాలు పద్మావతి, బి. రాజేశ్వరి, నిర్మలారెడ్డి, శోభాగౌడ్ తదితర బిఆర్ఎస్ మహిళ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా అద్వర్యంలో సాఫ్ట్ బాల్ క్రీడలు

మెదక్ అక్టోబర్ 19 తూప్రాన్ వాయిస్ టుడే ప్రతినిధి : ఒక మనిషి జీవితం లో చదువుతో పాటు క్రీడలు కూడా ఒక ముఖ్య భాగం అని తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు. మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా అద్వర్యంలో స్థానిక తెలంగాణ గురుకుల పాఠశాల క్రీడా మైదానం లో నిర్వహిస్తున్న 10వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సీనియర్ అంతర్ జిల్లాల సాఫ్ట్ బాల్ ఛాంపియన్షిప్ కు ముఖ్య అతిథి గా విచ్చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఉప్పల శ్రీనివాస్ గుప్తా, ప్రజా ప్రతినిధులు, వక్తాలు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే క్రీడలలో పాల్గొని శారీరక మానసిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి తెలిపారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ నుండి 18 జిల్లా పురుషుల జట్లు పాల్గొంటాయి. మూడు రోజుల లో లీగ్ కం నాక్ ఔట్ పద్ధతిలో ఈ క్రీడలు నిర్వహిస్తున్నట్టు అసోసియేషన్ అధ్యక్షులు కోడిప్యాక నారాయణ గుప్త తెలిపారు. క్రీడాకారులకు ప్రాధాన్యత ఇస్తున్న ప్రముఖ వ్యాపారవేత్త , తూప్రాన్ మున్సిపాలిటీ 16 వార్డు కౌన్సిలర్ కొడిప్యాక నారాయణ గుప్తా ను ప్రాజ ప్రతినిధులు, సామాజిక విశ్లేషకులు, ప్రముఖులు అభినందించారు.

మొదటి రోజు జరిగిన పోటీల్లో మెదక్ జట్టు బూపాలపల్లి జట్టుపై 8-0 తేడాతో విజయం సాధించింది,అలాగే మహబూబ్ నగర్ జట్టు మంచిర్యాల జట్టుపై 7-0 తో విజయం సాధించింది. కరీంనగర్ జట్టు ఆదిలాబాద్ జట్టుపై 9-2 తేడాతో విజయం సాధించాయి. ఈ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర సాఫ్ట్ బాల్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు శ్రీ శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.






# బతుకమ్మ ఆడి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం ప్రచారం చేసిన మనాలి రాజ్ ఠాగూర్

పెద్దపల్లి జిల్లా, అక్టోబర్ 19 (వాయిస్ టుడే) గోదావరిఖని : కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ పటేల్ అద్వర్యంలో అంతర్గాం మండలం ఈరోజు పెద్దపెల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండంనియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గౌరవ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి రాజ్ ఠాగూర్ తో పాటుగా మానస రెడ్డి అనుత్తం రెడ్డి పాల్గొన్న ఈ కార్యక్రమం లో కో-ఆర్డినేటర్ గాదె సుధాకర్ పటేల్ అధ్వర్యంలో మనాలి రాజ్ ఠాకూర్ ఆకెనపల్లి గ్రామంలో పర్యటించి సుమారుగా 600మంది మహిళలతో మమేకమై వారితో బతుకమ్మ ఆట పాట కార్యక్రమం లో పాల్గొని వారిని ఆప్యాయంగా పలకరించి,వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు నిరంతరం ప్రజా శ్రేయస్సుకై పని చేస్తున్న మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ ప్రజా సేవకై పరితపిస్తున్నారని ప్రజల కోసమే ఆయన ప్రజా క్షేత్రంలో తిరుగాడు తున్నారని రామగుండం నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో వెలుగులు నిండాలంటే నవంబర్ 30న జరిగే ఎన్నికలలో మక్కన్ సింగ్ రాజ్ ఠాగూర్ భారీ మెజారిటీ తో చేతి గుర్తు పై ఓటు వేసి గెలిపించుకోవాలని చేతులు జోడించి కోరారు.గాదె సుధాకర్ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం లో ఆకేనపల్లి గ్రామస్తులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఉప-సర్పంచ్ మంథని భూలక్ష్మి-మహేందర్,గ్రామ అధ్యక్షులు మర్రి రాజ్ కుమార్, వార్డు సభ్యులు వాసల రవీందర్, ఈర్ల రాజ్ కుమార్, గెల్లు కొమురయ్య, పూదరి స్వామి, మెరుగు రవి, సామల శ్రీనివాస్,ఉత్తం సంపత్, ఉప్పులేటి రాజేందర్, గుర్రాల రాజయ్య, నంది రామయ్య, గెల్లు కుమార్, రాయిల్ల శ్రీనివాస్, యూత్ ఐలవేణి నరేష్, జిట్టావేని వేణు, రాయిల్ల పవన్, పిట్టల శ్రీకాంత్, ఐలవేణి అశోక్,గుర్రాల సంతోష్, గెల్లు స్వామి,గెల్లు శంకర్, గెల్లు సంజీవ్,గుడికందుల సాయి, ఉప్పులేటి సాయి, ఉప్పులేటి శశాంక్, నంది శేఖర్, చిలుముల మధుకర్, పిలకని సతీష్, తదితరులు పాల్గొన్నారు.



# ఐదవ వార్డు గులాబీమయం

పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్, అక్టోబర్19(వాయిస్ టుడే): సుల్తానాబాద్ మున్సిపాలిటీలోని ఐద వ వార్డు గులాబీమయంగా మారింది. ఎమ్మెల్యేగా దాసరి మనోహర్ రెడ్డిని గెలిపించేందుకు గురువారం ఐదవ వార్డ్ కౌన్సిలర్ జ్ఞానేశ్వరి గుణపతి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రచారం నిర్వహించారు. వారు ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ మేనిఫెస్టోను, అమలుపరిచిన సంక్షేమ పథకాలను వివరించారు. ఈ ప్రచారానికి ప్రజల్లో మంచి ఆదరణ లభించింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, టిఆర్ఎస్ నాయకులు ముత్యం రమేష్, ఐల రమేష్, సూర్య శ్యామ్, నల్లవెల్లి ఎల్లయ్య, విజ్జగిరి సంజీవ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

# వార్డుల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం



జమ్మికుంట, అక్టోబర్19 (వాయిస్ టుడే): మున్సిపల్ పరిధిలోని 5,17,18,20వ వార్డుల్లో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్ రావు, వైస్ చైర్మన్ దేషిని స్వప్న కోటి ,పిట్టల శ్వేత రమేష్, బొద్దుల అరుణ రవీందర్, ఎలాగందుల స్వరూప శ్రీహరి ,కుతాడి రాజయ్య , జుగురు సదానందం, ధేశిని రాధ సదానందం మరియు బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజ్ కుమార్, వార్డు అధ్యక్షులు,వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బట్టలు ఉతకడానికి వెళ్లి శవమై తేలిన మహిళ



దుబ్బాక (వాయిస్ టుడే ప్రతినిధి) అక్టోబర్ 19, సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూ%శీ%పల్లి మండలం చిన్న నిజాంపేట గ్రామానికి చెందిన షేర్ల కనకవ్వ అనే మహిళ హైదరాబాదులోని రిమ్మన గూడాకు ఇచ్చి వివాహం చేశారు అయితే గత కొద్ది రోజులుగా తల్లి గారి ఇంటి కాడనే ఒక్కరే ఉంటున్నారు భర్తను వదిలేసి పిల్లలను వదిలేసి తల్లిగారి ఇంటికాడ బీడీలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు ఈ క్రమంలో ఈరోజు చెరువులో బట్టలు ఉతకడానికి వెళ్లి శైవమై తేలింది స్థానికులు స్పందించి కుటుంబీకులకు సమాచారం అందించగా కుటుంబ సభ్యులు బోరుణ వినిపించారు భర్త రాజు ఫిర్యాదు మేరకు భూ%శీ%పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# మొరం టిప్పర్ ఢీ కొని వ్యక్తి మృతి



ఎడ పల్లి మండలం లోని జనకం పెట్ గ్రామంలో గురువారం మొరం టిప్పర్ ఢీ కొట్టడంతో వ్యక్తి మృతి చెందాడు. అబ్బాపూర్ గ్రామానికి చెందిన నీరాడి సాయిలు అనేవ్యక్తి జాన్కంపేట్ గ్రామంలో బైక్ పై వెళు తుండగా వెనక నుండి వచ్చిన మరం టిప్పర్ సాయిలు ప్రయాణిస్తున్న బైక్ ను వెనకనుండి డి కొట్టింది. దీంతో సాయిలు తీవ్రంగా గాయపడ్డాడు.వెంటనే సాయిలు ను స్థానికులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మరణించారు. జరిగిన సంఘటన పై ఎడ పల్లి పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నారు.

**మితి మీరు తున్న మూరం తిప్పర్ల వేగం..**

ఎడ పల్లి మండలం లో మారం టిప్పర్ల వేగం మితి మీరుతుంది. అడ్డు అదుపు లేకుండా టిప్పర్ లను నడుపుతున్నారు. ఈ క్రమంలో లో నిత్యం మారం టిప్పెర్ల తో అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నారు.ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా నిత్యం మొరం తరలిస్తున్నారు. అక్రమంగా మోరం తరలిస్తున్న తమ వాహనాలను స్థానిక అధికారులు కాకుండా ప్రత్యేక అధికారులు పట్టుకుంటారని భావిస్తూ, మితి మీరిన వేగంతో టిప్పర్ లను నడుపుతూ, గమ్యస్థానం చేర్చుకున్నారు. రాత్రి వేళ, సెలవు దినాలలో మారం అక్రమ రవాణా కు అడ్డు లేకుండా పోతుంది. సెలవు దినాలలో అధి కారులు స్థానికంగా ఉండరని, రాత్రి వేళల్లో కూడా అధికారులు స్థానికంగా ఉండరని తెలిసి యదేచ్ఛగా మారం అక్రమ రవాణా కు పాల్పడుతున్నారు. స్థానికులు అక్రమ రవాణా గురించి అధికారులకు సమాచారం ఇచ్చినా అధికారులు స్పందించక పోవడంతో అక్రమ మారం రావానాకు అడ్డు అదుపు లేకుండా పోయింది.

# దుబ్బాక గడ్డమీద ఎగిరేది బిఆర్ఎస్ జెండా

## ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి

దుబ్బాక (వాయిస్ టుడే) ప్రతినిధి అక్టోబర్ 19, సిద్దిపేట జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బైకు ర్యాలీ నిర్వహించారు ఇంటింటికి తిరిగి ఎన్నికల ప్రచారం చేశారు ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో దుబ్బాక గడ్డమీద తనను ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని అన్నారు ముచ్చటగా మూడవసారి బి.ఆర్ ఎస్ ప్రభుత్వం వస్తుందని బి ఆర్ ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు నియోజకవర్గ బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలింగ్ విధులపై సెక్టార్ అధికారులకు పూర్తి అవగాహన ఉండాలి

## రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 19 :పోలింగ్ రోజు ప్రారంభం నుంచి పూర్తి అయ్యేవరకు చేపట్టాల్సిన పనులపై సెక్టార్ అధికారులకు సంపూర్ణ అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. అప్పుడే సెక్టర్ అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల ప్రిసైడింగ్ అధికారులకు ఇతర ఎన్నికల సిబ్బందికి సరిగ్గా గైడ్ చేయగలుగుతారని చెప్పారు.

గురువారం కలెక్టరేట్లోని మీటింగ్ హాల్లో పోలింగ్ డే రోజు పోలింగ్ కేంద్రాలలో పోలింగ్ పార్టీ నిర్వహించాల్సిన విధులపై సెక్టార్ అధికారులకు తాసిల్దారులకు ,నోడల్ అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.డెమో ఓటింగ్ మిషన్ ల ద్వారా పోలింగ్ రోజు చేయాల్సిన విధులు, డాక్యుమెంటేషన్ పై జిల్లా కలెక్టర్ , మాస్టర్ ట్రైనర్ లు ప్రత్యక్ష అవగాహన కల్పించారు.పోలింగ్ రోజు మాకు పోలింగ్ అయిందో లేదో పరిశీలించడం, మాక్ పోలింగ్ లో నమోదైన ఓట్లను క్లియర్ చేయడం, పోలింగ్ ను ప్రారంభించడం, ప్రతి రెండు గంటలకు ఒకసారి ఓటింగ్ శాతాన్ని తెలపడం , పోలింగ్ ప్రారంభానికి ,ముందు పోలింగ్ జరుగుతున్న సందర్భంలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ లో ఏమైనా సాంకేతిక సమస్యలు ఉత్పన్నమైతే తీసుకోవాల్సిన చర్యలు, పోలింగ్ పూర్తి అయిన ఈ వి ఎం లకు సీల్ వేయడం, సంబంధిత పత్రాలు పూరించడం తదితర అంశాలను జిల్లా కలెక్టర్ అధికారులకు కూలంకషంగా వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మాట్లాడుతూ....

ఎన్నికల మార్గదర్శకాలు, పోలింగ్ విధుల పై ప్రతి అధికారికి స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అప్పుడే ఎన్నికల పోలింగ్ సజావుగా పూర్తయ్యేలా మానిటరింగ్ చేయగలుగుతారన్నారు. ఏమైనా సమస్యలు ఉత్పన్నమైతే సరైన రీతిలో పోలింగ్ అధికారులను గైడ్ చేస్తూ పరిష్కారం చూపుతారని అన్నారు.ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ ఎన్ ఖీమ్యా నాయక్ , వేములవాడ ఆర్డీవోలు మధుసూదన్, శిక్షణ పర్యవేక్షకులు పిబీ శ్రీనివాస చారి, డి ఆర్ డి ఓ నక్క శ్రీనివాస్ , మాస్టర్ ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.



## మానవత్వం చాటుకున్న పోలీసులు

### రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ వ్యక్తి

### తమ వాహనంలో ఆసుపత్రికి తరలించిన ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి.

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 19:రాజాన్న సిరిసిల్ల జిల్లా తంగళ్లపల్లి మండలం ఓగులపురం గ్రామానికి చెందిన వ్యక్తి సిరిసిల్ల నుండి తన గ్రామానికి వెళ్తున్న సమయంలో జెడ్పీ కార్యాలయం ముందు ప్రమాదవశాత్తు ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ కు ఢీ కొని కింద పడిపోవడంతో అక్కడే ఉన్న ఆర్.ఐ లు మాధుకర్, యాదగిరి లు తన సిబ్బంది సహాయంతో తమ వాహనంలో ఆసుపత్రికి తరలించడం జరిగింది.

## రోడ్డు మరమ్మతులు చేయించిన కార్పొరేటర్



కరీంనగర్ అక్టోబర్ 19(వాయిస్ టుడే)నగరంలోని 31వ డివిజన్ పరిధిలో గల గాయత్రీ నగర్ రోడ్డు నెంబర్ 4 లో 50 ఫీట్ల ప్రధాన రహదారిపై గుంతలు ఉండడంతో కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు స్పందించిన కార్పోరేటర్ లెక్కల స్వప్న వేణుగోపాల్ స్వయంగా పర్యవేక్షించి, గురువారం రోడ్డు మరమ్మతు పనులను చేయించారు. రోడ్డు గుంతలు ఉన్న రోడ్డుపై మొరం పోయించి దానిపై డస్ట్ వేయించి, బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ లెక్కల స్వప్న వేణుగోపాలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మైనర్ బాలికను ట్రాప్ సతీష్ పై ఫోక్సో కేసు నమోదు చేయాలి: కాంగ్రెస్ నేత బుడగం



భద్రాచలం, అక్టోబర్ 19 ( వాయిస్ టు డే ). భద్రాచలం లో మైనర్ బాలికను ట్రాప్ చేసిన బిఆర్ఎస్ పార్టీ చెందిన సతీష్ పై ఫోక్సో కేసు నమోదు చేయాలని పిసిసి సభ్యులు బుడగం శ్రీనివాసరావు డిమాండ్ చేసేరు. గురువారం ఒక ప్రకటనలో వారు ఈ ఘటనను తీవ్రం గా ఖండించారు. సతీష్ అనే వ్యక్తి మంత్రులు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, ఎంపీలతో దగ్గరగా ఉండే వ్యక్తి అని ఆయన ఆరోపించారు. సతీష్ కి పార్టీల్లో పదవులు లేవు, పార్టీకి సంబంధం లేదు అని బిఆర్ఎస్ నాయకులు చెప్పడం విడ్డూరమే అని బూడగం అన్నారు. సతీష్ నీ వెంటనే బిఆర్ఎస్ పార్టీ నుండి సస్పెండ్ చేయాలి అని బుడగం శ్రీనివాసరావు, మండల అధ్యక్షులు సరేళ్ల నరేష్ డిమాండ్ చేశారు. గురువారం నాడు భద్రాచల పట్టణంలో అధికార బీఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు సతీష్ అలియాస్ సెటిల్మెంట్ సత్తి ఒక మైనర్ బాలికపై అత్యాచార ఘటనను వారు తీవ్రం గా ఖండిచారు. అధికార మదంతో కళ్ళు నెత్తికెక్కిన బిఆర్ఎస్ యువనాయకుడు సెటిల్మెంట్ సత్తి తన ఇంటి ముందు ఉన్న ఒక మైనర్ బాలికను మాయమాటలు చెప్పి, పట్టణంలోని ఒక ప్రైవేటు లాడ్జికి తీసుకువెళ్లడం జరిగిందని వారు పేర్కొన్నారు.

ఆ అమ్మాయిని సతీష్ తీసుకెళ్లడం చూసిన కొందరు వ్యక్తులు వారి తల్లికి సమాచారం ఇవ్వగా,ఆమె ఆ లాడ్జి వద్దకు చేరుకొని డయల్ 100 ద్వారా పోలీస్ వారికి సమాచారం ఇచ్చి తలుపులు తెరిపించి బిఆర్ఎస్ యువ నాయకుడు సెటిల్మెంట్ సత్తికి చెప్పుతో దేహశుద్ధి చేసినట్లు తెలిపారు. మహిళలపై అఘాయిత్యాలు బిఆర్ఎస్ నాయకులకు పరిపాటిగా మారిపోయాయని అన్నారు.

ఈ సెటిల్మెంట్ సత్తి అనే వ్యక్తి గతంలో ఒక ఆటో కార్మికుడి కూతురుని ప్రేమించి వివాహం చేసుకున్నాడని, ఆరు నెలలు తిరగక ముందే అమ్మాయికి ఉరివేసి చంపి ఆత్మహత్యగా చిత్రీకరిస్తే, తల్లిదండ్రులు ఫిర్యాదు మేరకు అతని పై పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపినట్లు కాంగ్రెస్ నాయకులు చెప్పారు. మరలా ఇటీవల మరో వివాహం చేసుకున్న ప్రబుద్ధుడికి ఒక కొడుకు కూడా పుట్టినట్లు వారు తెలిపారు. ఆక్రమంలోనే ఇంటిముందు ఉన్న మైనర్ బాలిక తన కొడుకుని ఆడించటానికి వస్తూ,పోతూ ఉండేదని, ఆ అమ్మాయి పై కన్నేసిన బీఆర్ఎస్ యువ నాయకుడు సతీష్ మైనర్ బాలికకు మాయమాటలు చెప్పి లాడ్జికి తీసుకువెళ్లి అత్యాచారం చేయబోయాడని,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగంలో యాక్టివ్ గా ఉంటూ,రాష్ట్ర విద్యాశాఖ మంత్రి,రాష్ట్రరవాణా శాఖ మంత్రి, ప్రభుత్వ విప్,ఎంపీ,భద్రాచల బిఆర్ఎస్ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకటరావుతో అత్యంత సానిహిత్యంగా పార్టీలో మేసలే వ్యక్తి అయిన సెటిల్మెంట్ సత్తికి బిఆర్ఎస్ పార్టీలో పదవి లేదని, ఈరోజు నుంచి పార్టీకి అతనికి సంబంధం లేదని బిఆర్ఎస్ పార్టీ చేతులు దులుపుకోవడం చాలా దారుణమైన విషయమని అన్నారు.

సతీష్ అలియాస్ సెటిల్మెంట్ సత్తి తన సన్నిహితులతో భద్రాచలం బిఆర్ఎస్ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు నని చెప్పుకుంటుంటే మీరేమో అతనికి పదవి లేదు.పార్టీకి సంబంధం లేదు అని తప్పించుకోవాలని చూస్తున్నారు.తక్షణమే అతనిపై ఫోక్సో కేసు పోలీసులు నమోదు చేయాలని, గతంలో అతనిపై ఉన్న కేసులను పరిశీలించి రౌడీ షీటర్ కూడా ఓపెన్ చేయాలని ఆయన పోలీసు వారిని కోరుతున్నట్లు తెలిపారు. ఈ ప్రకటన ద్వారా కోరారు. మైనరు బాలికపై జరిగిన అఘాయిత్యాన్ని ఖండించిన వారిలోఎన్.ఎస్.యు.ఐ నియోజకవర్గ అధ్యక్షులు సరెళ్ళ వెంకటేష్,యూత్ కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షుడు చింతిరేల సుధీర్,యూత్ కాంగ్రెస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడారి ప్రదీప్ తదితరులు ఉన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సోమారపు సత్యనారాయణ ప్రజా అంకిత యాత్ర



పెద్దపల్లి జిల్లా: అక్టోబర్. 19 (వాయిస్ టుడే) గోదావరిఖని. ప్రజా అంకిత యాత్ర, బస్తి బాట మాజీ ఆర్టీసీ చైర్మన్ సోమవారం సత్యనారాయణ మన 5. ఇంక్లైన్ విట్టల్ నగర్ 7.LP. ఏరియాలో మురికి కాలువలు అధ్వానంగా పందులు దోమలతో ప్రజలు రోగాల బారిన పడేవారు. గుంతల రోడ్లు తాగేదుంకు మంచి నీరు కు ఉండేది కాదు వారానికి రెండుసార్లు నిరు వచ్చేది. మీరు అందరూ బాధలు తెలుసుకొని నేను మున్సిపల్ చైర్మన్ గా ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే మరుగుదొడ్లు మంచినీటి పైప్లైన్లు. నాళాలు డ్రైనేజీలో బస్తి మొత్తం చీకటిమయం ఉండకుండా కరెంటు స్తంభాలు వేయించి వీది దీపాలు వెలిగించిన చీకటిని పారద్రోలి వెలిగించిన ఘనత నాదే అన్నారు సత్యనారాయణ. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఆఫీస్ నుంచి. 5. ఇంక్లైన్ వరకు 100 ఫీట్ల రోడ్డు డివైడర్లు ఫుట్ పాత్ సాంక్షన్ చేయించి 100 కోట్లు రూపాల బడ్జెట్ పెట్టించి రోడ్లు అందంగా మార్చిన ఘనత నాదే. అంతేకాదు మన సింగరేణి కార్మికుల పిల్లలకు ఉద్యోగాలు ఎక్కాలంటే నా దగ్గరికి వస్తే ఒక రూపాయి తీసుకోకుండా సంతకం చేసినాను ఇప్పుడు ఉన్న ఎమ్మెల్యే ఏ పని చేసిన డబ్బులు అతని అనుచరులను పెట్టి ప్రజల రక్తాన్ని పీడిస్తూ భార్య పిల్లల తాళి బొట్లు అమ్మి ఇండ్లు భూములు బర్రెలు గొర్లు మైకలు అమ్మి 700 కుటుంబాలను రోడ్డుపాలు చేసి, చాలామంది ఆత్మహత్య మరణాలకు ఎమ్మెల్యే కోరుకొంటి చందరు మరియు టిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు ఎమ్మెల్యే బంధువులు చందర్ ముఖ్య అనుచరుల ఆర్ఎస్ఎల్ కార్మికుల రోడ్డు పడేసి వారి చావులకు కారణమైనడు మెడికల్ కాలేజీ గవర్నమెంట్ ఆస్పటల్ ఓసిపి లలో మన కార్మికుల నిరుద్యోగ పిల్లల దగ్గర అడ్డగోలుగా పైసలు దోచి ఉద్యోగాల అమ్ముకోలేదా అన్నాడు బొగ్గు బూడిద ఇసిక ఎన్ని అడ్డదారులు ఉన్నాయో అన్ని అడ్డదారులలో రామగుండం నియోజకవర్గం ప్రజలను ప్రజల యొక్క వనరులను దోచుకొని వేయిల కోట్ల రూపాయలు అడ్డదారిన సంపాదించినాడు మన నియోజకవర్గ ప్రజల పాపం తగులు తాయి. చందర్. ను ఈ ఎలక్షన్లో చిత్తుగా ఓడ గొట్టి రామగుండం నియోజకవర్గం ప్రజలు కోరుకటి చందర్ కు డిపాజిట్ రాకుండా ఓడగొటలి అంతేకాదు రామగుండం నియోజకవర్గం ప్రశాంతంగా ఉండాలంటే కాలేజీలకు బాంబులు పెట్టే వారిని రౌడీలను దాదాలను గుండాలను గెలిపిస్తే రామగుండం నియోజకవర్గం ప్రశాంతత లేకుండా రౌడీయిజం గుండెయిజాం మొదలయితాయి మన నియోజకవర్గ ప్రశాంతత చెడిపోతుంది సోమరపు సత్యనారాయణ అయినా నేను మంచోడిన వారిద్దరు మంచి వల్ల చూసి డిసెంబర్ 30 తారీఖున జరిగే ఎలక్షన్లు నేను అభివృద్ధి చేసింది నిజమైతే నేను కరప్షన్ చేయని వ్యక్తిని అయితే రామగుండం నియోజకవర్గం ను అభివృద్ధి పదంలో తీసుకుపోయిన వారిని అయితే నేను మంచివాడిని అయితే నాకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపిస్తారని 12.13.వ డివిజన్ ప్రజలను కోరడం జరిగింది.

ఈ కార్యక్రమంలో మాజీ మేయర్ జాలి రాజమణి. రాపోలు కుసుమ కుమారి మాజీ కార్పొరేటర్లు పిడుగు కృష్ణ ముదిరాజ్ వడ్డూరి రవి. కోదాటి ప్రవీణ్ మంచికట్ల బిక్షపతి. సోమరుపు లావణ్య అరుణ కుమార్ డివిజన్ ప్రజలు ఈకార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని సోమరపు సత్యనారాయణ బారి మెజార్టీతో గెలిపించాలని ఇంటింటికి ప్రచారం చేయడం జరిగింది.



## బిచ్కుంద మండలంలో శిలాఫలకంగా మిగిలిపోయిన చెక్ డ్యామ్ ను పరిశీలించిన

## జుక్కల్ మాజీ శాసన సభ్యురాలు అరుణతార

కామారెడ్డి / జుక్కల్, అక్టోబర్ 19 ( వాయిస్ టుడే ప్రతినిధి ) కామారెడ్డి జిల్లా : జుక్కల్ నియోజకవర్గం కుర్లా షెట్లూర్ కథగావ్ పరిసర ప్రాంతాలలో చెక్ డాం ను నిర్మిస్తామని 2021 జనవరిలో శిలాఫలకాన్ని ఏర్పాటు చేసిన ప్రాంతాన్ని సందర్శించి చెక్ డాం నిర్మాణం జరిగిందా లేదా అనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా అరుణ తార గారు మాట్లాడుతూ 28 1 2021 లో శిలాఫలకం ఏర్పడగా 23 నవంబర్ వరకు చెక్ డాం ఎక్కడ అని వెతుక్కోవలసిన పరిస్థితి ఏర్పడింది ఇక్కడ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలలో వ్యవసాయ ఆధారిత ప్రాంతం కావడంతో వ్యవసాయ బోర్లకు నీరు అందక పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని ఈ పరిస్థితికి కారణం ప్రస్తుత ఎమ్మెల్యే హనుమంత్ షిండే మరియు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రైతులకు జరిగిన నష్టానికి కారణం ఈ ఇద్దరు ఎమ్మెల్యేలు అని అరుణ తార మండిపడ్డారు.... ఈ ఇద్దరు ఎమ్మెల్యేలకు ఇసుక మీద ఉన్న శ్రద్ధ రైతుల మీద లేకపోవడం మరియు ఎన్ని లక్షల మెట్రిక్ టన్నులకు ఎన్ని లక్షల మెట్రిక్ టన్నుల ఇసుకను అక్రమంగా తీసుకెళ్తున్నారు అనే విషయాన్ని ప్రజలు గమనిస్తూనే ఉన్నారు దానివల్ల ప్రజలకు ఎంతవరకు నష్టం జరిగింది అనే విషయాన్ని కూడా చాలా వరకు ప్రజల్లోకి తీసుకెళ్లడం జరిగింది కాబట్టి ఇప్పటికైనా గానీ అధికారులు స్పందించి విడుదలైన నిధులతో పనులను ప్రారంభిస్తే బాగుంటుంది అదే విధంగా రానున్న రోజుల్లో కచ్చితంగా టిఆర్ఎస్ పార్టీకి హనుమంత్ షిండే కు ఎదురుదెబ్బ తగలడం ఖాయం ఈ ప్రాంత ప్రజలకు రైతులకు ఏం చెప్పి ఓట్లు అడగడానికి వస్తారో సమాధానం చెప్పాలని అరుణతార డిమాండ్ చేశారు.



## ప్రచారంలో దూసుకెళుతున్న కాంగ్రెస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీ పట్ల మహిళల ఆదరణ పెరుగుతుంది

### -బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య

వాయిస్ టుడే ప్రతినిధి రాజన్న సిరిసిల్ల జిల్లా అక్టోబర్ 19: రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొమ్మాటి నరసయ్య విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పట్ల మహిళల ఆదరణ పెరుగుతుందన్నారు. ఎల్లారెడ్డిపేట,గంభీరావుపేట, వీర్నపల్లి మండలాలలో ఇంటింటి ప్రచారంలో భాగంగా ఆరు పథకాల గ్యారెంటీ కార్డుల పంపిణీలో మహిళలు అత్యధికంగా కాంగ్రెస్ పార్టీ పట్ల ఆదరణ చూపించడం జరుగుతుందన్నారు. గృహలక్ష్మి కింద 2500 వందల రూపాయలు మహిళలకు నెలనెలా ఇవ్వడం జరుగుతుందన్నారు .బస్సులో ఉచిత ప్రయాణంతో పాటు, 500 రూపాయలకే సిలిండర్ పంపిణీ చేస్తామన్నారు. 4000 రూపాయల పెన్షన్ పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేయడం జరుగుతుందన్నారు. రైతులకు రుణమాఫీ తో పాటు క్వింటాల్ వడ్లకు 500 రూపాయల బోనస్,ఏడాదికి 15000 రూపాయలు కౌలు రైతుకు 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పడం పట్ల రైతులు హర్షిస్తున్నారని తెలిపారు.విద్యార్థుల చదువుల కోసం ఐదు లక్షల రూపాయల గ్యారెంటీ కార్డును విడుదల చేయడం పట్ల విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రతి ఇంటికి 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పడం పట్ల సామాన్య కుటుంబాలు సంతోషపడుతున్నాయని అన్నారు.ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజు నాయక్, పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు, బీపేట రాజు పాల్గొన్నారు



## బిఆర్ఎస్ పార్టీలో జోరుగా చేరుకలు

వాయిస్ టుడే/ మహబూబ్ నగర్ : జిల్లా కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో రజక సంఘం అధ్యక్షుడు చిట్లపల్లి దుర్గేష్, ఉపాధ్యక్షుడు ఎల్బీ నరసింహులు, చిట్లపల్లి పార్వతి, ఎల్బీ లక్ష్మి,సంజయ్, వెంకటయ్య, సువర్ణ, పాండు, యాదమ్మ, ప్రభాకర్ సుమారు 250 మంది రజక సంఘం నాయకులు, సభ్యులు బిఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ , రజక సంఘం నాయకులను పార్టీలోకి ఆహ్వానించారు సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు టిఆర్ఎస్ ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ యువజన విభాగం పట్టణ అధ్యక్షుడు నవకాంత్, పురుషోత్తం, దుర్గేశ్, మల్లేష్, పాండు అధికారులు పాల్గొన్నారు.

## అమ్మవారి ఆశీస్సులు ఉంటే మేడపాటి ప్రకాష్ రెడ్డి




వాయిస్ టుడే, బోధన్ : దేవి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా బోధన్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు దోబీ గల్లీ, తట్టికోట్ బోధన్ మండలం లోని కల్దుర్కి గ్రామాల్లో ఖాజాపూర్ గ్రామంలో అమ్మవారి మండపం వద్ద అమ్మ ఆశీస్సులు తీసుకొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడపాటి ప్రకాష్ రెడ్డి (ఎం,పీ,ఆర్ ) శాలువా తో సన్మానించాను వారి వెంట సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.